NEELAGIRI VARTHA TELUGU DAILY
నీలగిరి వార్త
మన కోసం మన వార్త
APTEL/2009/31957 తెలుగు దినపత్రిక

3 లో..

భారత్ ఇష్టం లేకుంటే ఇక్కడ పనిచేయకండి..

3 లో..

హైదరాబాద్ నుంచి 7 కొత్త విమాన సర్వీసులు..

తెలంగాణ ఎడిటర్ : గుంటోజి విష్ణుమూర్తి, మంగళవారం 10-09-2024 సంపుటి : 15 సంచిక : 79, పేజీలు 12 వెల : 4/-

ఇక ఉప ఎన్నికలు ఖాయం

- అనర్హత ఎమ్మెల్యేల తీర్పుపై హరీశ్ రావు
- ఈ తీర్పు కాంగ్రెస్‌కు చెంపపెట్టే
- ఉప ఎన్నికలలో అన్ని స్థానాలు గెలుస్తాం..

హైదరాబాద్ :నీలగిరి వార్త ప్రతినిధి

ఎమ్మెల్యేల అనర్హత పిటిషన్‌పై తెలంగాణ హైకోర్టు ఇచ్చిన తీర్పును స్వాగతిస్తున్నామని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు తెలిపారు. ఎమ్మెల్యేల అనర్హత పిటిషన్లపై హైకోర్టు ఇచ్చిన తీర్పు కాంగ్రెస్ పార్టీ అప్రజాస్వామిక విధానాలకు చెంపపెట్టు అని పేర్కొన్నారు. తెలంగాణ హైకోర్టు తీర్పుతో పార్టీ మారిన ఎమ్మెల్యేలు అనర్హతకు గురికావడం తథ్యమన్నారు. ఈ మేరకు ఆయన ఎక్‌లో ట్విట్ చేశారు. తెలంగాణ హైకోర్టు తీర్పు ప్రజాస్వామ్యాన్ని, రాజ్యాంగ స్ఫూర్తిని నిలబెట్టే విధంగా ఉందని హరీశ్‌రావు పేర్కొన్నారు. పార్టీ ఫిరాయించిన ఎమ్మెల్యేలు అనర్హతకు గురై ఆయా నియోజకవర్గాల్లో ఉప ఎన్నికలు రావడం ఖాయమన్నారు. అనర్హత కారణంగా ఉప ఎన్నికలు జరిగే నియోజకవర్గాల్లో బీఆర్ఎస్ తప్పకుండా గెలుస్తుందన్నారు. హైకోర్టు తీర్పుకు అనుగుణంగా రాష్ట్ర శాసన సభాపతి నాలుగు వారాల్లో నిర్ణయం తీసుకుని ప్రజాస్వామ్యాన్ని కాపాడతారని ఆశిస్తున్నామని హరీశ్‌రావు తెలిపారు

నేతన్నలకు గుడ్ న్యూస్

- త్వరలో రుణాలు మాఫీ
- ఐఐహెచ్ టీ వర్చువల్‌గా ప్రారంభం
- చేనేత అభయహస్తం లోగో ఆవిష్కరణ
- ఐఐహెచ్‌టీ విద్యార్థులకు నెలకు రూ. 2,500 ప్రోత్సాహకం
- ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి



హైదరాబాద్ : నీలగిరి వార్త ప్రతినిధి

నేతన్నల రూ. 30 కోట్ల రుణాలు మాఫీ చేస్తామని సీఎం రేవంత్ రెడ్డి ప్రకటించారు. సోమవారం నాంపల్లి లలిత కళాతోరణంలో ఐఐహెచ్ టీ(ఇండియన్ ఇన్ స్టిట్యూట్ ఆఫ్ హ్యాండ్లూమ్ టెక్నాలజీ)ని వర్చువల్‌గా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వేలాది మంది నేతన్నలను కలుసుకోవడం సంతోషంగా ఉందన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం బతుకమ్మ చీరలకు ఆర్డర్లు ఇచ్చిందని, కానీ బకాయిలు చెల్లించలేదని గుర్తు చేశారు. తాము అధికారంలోకి వచ్చాక పెండింగ్ బకాయిలు చెల్లించి సిరిసిల్ల నేతన్నలను ఆదుకున్నామని చెప్పారు. గత ప్రభుత్వం నేతన్నలను ఆదుకోలేదని విమర్శించారు. నేతన్నలకు కాంగ్రెస్ ప్రభుత్వం ఎప్పుడు అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు.

అంతర్జాతీయ స్థాయిలో ఐఐహెచ్‌టీకి పేరు

అంతర్జాతీయ స్థాయిలో ఐఐహెచ్‌టీకి పేరు వచ్చేలా కృషి చేస్తామని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. ప్రధాని మోదీని కలిసి ఐఐహెచ్‌టీ అవసరంపై వివరించామని, రాజకీయాలకతీతంగా కేంద్రం నిధులు మంజూరు చేసిందన్నారు. ఐఐహెచ్ టీ విద్యార్థులకు నెలకు రూ.2500 ప్రోత్సాహకం అందజేస్తామని చెప్పారు. విద్యార్థులకు నైపుణ్యాన్ని పెంపొందించేందుకు స్కిల్ వర్శిటీ ఏర్పాటు చేస్తున్నామన్నారు. ఏటా 60 మందికి టెక్స్‌టైల్ టెక్నాలజీలో డిప్లొమా కోర్సులకు ఇస్తామన్నారు.

చేనేత అభయహస్తం ప్రారంభం

ఈ సందర్భంగా 'చేనేత అభయహస్తం' పథకాన్ని సీఎం ప్రారంభించారు. ఈ నేపథ్యంలో 'నేతన్నకు చేయూత' పథకం కింద 36,133 మంది లబ్ధిదారులకు రూ.290 కోట్ల నిధులు విడుదల చేశామన్నారు. మహిళా సంఘాల సభ్యులకు చీరుల పంపిణీ ఏడాదిలో మహిళా సంఘాల సభ్యులకు రెండు క్వాలిటీ చీరలు పంపిణీ చేస్తామని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్‌రెడ్డి చేనేత అభయహస్తం లోగోను ఆవిష్కరించారు. కార్యక్రమంలో మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, సీఎస్ శాంతికుమారి పాల్గొన్నారు.

అప్రమత్తంగా ఉండండి

రెడ్ అలెర్ట్ జిల్లాల కలెక్టర్లతో సీఎం టెలీకాన్ఫరెన్స్

పేజీ 2లో

కాళోజీకి రేవంత్ నివాళి

హైదరాబాద్ నీలగిరి వార్త ప్రతినిధి

ప్రజా కవి, పద్మ విభూషణ్ స్వర్గీయ కాళోజీ నారాయణ రావు జయంతి సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నివాళులు అర్పించారు. జూబ్లీహిల్స్‌లోని తన నివాసంలో కాళోజీ చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి, తెలంగాణ భాష, సాహిత్యానికి వారు చేసిన సేవలను స్మరించుకున్నారు. నిన్న ప్రశ్నించే గొంతుకగా%ొ% నేడు ప్రజా పాలకుడిగా.. తనకు స్ఫూర్తి కాళోజీ అని ఈ సందర్భంగా రేవంత్ రెడ్డి అన్నారు.

హైడ్రాతో డైవర్ట్ పాలిటిక్స్

- కాంగ్రెస్ సర్కార్‌పై బండి సంజయ్
- హైడ్రాకు తొలి మద్దతు ఇచ్చింది నేనే
- తాజా చర్యలతో నమ్మకం పోయింది
- పెద్దలను వదిలేసి పేదలను కొడుతున్నారు
- ఇది ముమ్మాటికి డైవర్షన్ పాలిటిక్స్..

హైదరాబాద్ నీలగిరి వార్త ప్రతినిధి

హైడ్రా పేరుతో కాంగ్రెస్ సర్కార్ డైవర్షన్ పాలిటిక్స్ చేస్తున్నదని ఆరోపించారు కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి మంత్రి బండి సంజయ్.. కాంగ్రెస్ ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా హైడ్రాతో డైవర్ట్ చేస్తుందని కీలక వ్యాఖ్యలు చేశారు. హైదరాబాద్ లో ఆయన నేడు మీడియాతో మాట్లాడుతూ, ఈ చర్యలతో హైడ్రా పై విశ్వాసం పోతుందన్నారు.. తాను మొదట హైడ్రాకి సపోర్ట్ చేశానని వ్యాఖ్యలు చేశారు. హైడ్రాతో సామాన్యులను ఇబ్బంది పెడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. పెద్దలను కొట్టాలని అంటూ పేదలను ఇబ్బంది పెట్టొద్దన్నారు. పేదల ఇళ్లను కూలుస్తున్నారని అన్న ఆయన సామాన్యులను ఇబ్బందులు పెడితే ఊరుకోమన్నారు.

బిజెపి ఓట్ల శాతం పెరగాలి ..

తెలంగాణలో ఎంపీ ఎన్నికల్లో 77 లక్షల ఓట్లు వచ్చాయన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలవాలంటే ఎక్కువగా సభ్యత్వం చేయాలన్నారు. పార్టీ కోసం పని చేసే వారికే టికెట్ పైరవీలు తన దగ్గర నడవదని తెలిపారు.



అనర్హత ఎమ్మెల్యే సంగతి నాలుగు వారాలలో తేల్చండి

- నాలుగు వారాలే గడువు
- ఈ లోగా అనర్హతపై నిర్ణయం తీసుకోండి
- అనర్హత ఎమ్మెల్యేల పిటిషన్ పై హైకోర్టు తీర్పు
- విచారణ షెడ్యూల్‌ను సమర్పించాలని ఆదేశం
- ఆదేశాలు ధిక్కరిస్తే సుమోటాగా కేసు విచారిస్తాం

పేజీ 2లో

ప్రతీ హామీ అమలు చేసి తీరతాం

హైదరాబాద్,నీలగిరి వార్త ప్రతినిధి

ప్రతిపక్షాలు ఏదో ఒకటి మాట్లాడాలి కాబట్టి విమర్శలు చేస్తున్నాయని టీపీసీసీ చీఫ్ బి.మహేష్ కుమార్ ఆగ్రహం వ్యక్తం చేశారు. సోమవారం మీడియాతో మాట్లాడుతూ.. ఏడున్నర లక్షల కోట్ల అప్పు పెట్టి తమ చేతిలో రాష్ట్రాన్ని పెట్టి పోయాడు కేసీఆర్ అంటూ విమర్శించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆర్థిక వ్యవస్థను గాడిలో పెడుతూ హామీలను అమలు చేస్తున్నారని తెలిపారు.కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ప్రతి హామీ అమలు చేస్తుందని స్పష్టం చేశారు. తొమ్మిది నెలల కాంగ్రెస్ పాలనలో ప్రజలు సంతోషంగా ఉన్నారన్నారు. "నాయకులకు.. కార్యకర్తలకు విజ్ఞప్తి చేస్తున్నారు.. ప్రభుత్వం మనదే మరింతగా కష్టపడి పని చేయండి" అంటూ పిలుపునిచ్చారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో అత్యధిక స్థానాలు గెలుస్తామన్నారు. ప్రభుత్వాన్ని.. పార్టీని.. సమన్వయం చేసుకుంటూ ముందు వెళ్తామని టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ వెల్లడించారు.

అబుదాబి యువరాజుతో ప్రధాని మోడీ భేటీ..

వార్త 2లో



నేను పెట్రోల్, డీజిల్ వాహనాలకు వ్యతిరేకం కాదు..

: కేంద్రమంత్రి నితిన్ గడ్కరీ

పేజీ 2లో

పలు జిల్లాలకు వర్షసూచన

అప్రమత్తంగా ఉండండి

రెడ్ అలెర్ట్ జిల్లాల కలెక్టర్లతో సీఎం టెలీకాన్ఫరెన్స్

విజయవాడ (ప్రతినిధి) నీలగిరి వార్త ప్రతినిధి

ఏపీలో భారీ వర్షాలు, వరదలపై మరింత అప్రమత్తంగా ఉండాలని అధికారులకు సీఎం చంద్రబాబు సూచించారు. బుడమేరు వరద నీటి ప్రభావం తగ్గినందున కొంత ఉపశమనం లభించిందని పేర్కొన్నారు. సాయంత్రానికి అన్ని ప్రాంతాలు వరద నుంచి బయటపడొచ్చని అంచనా వేశారు. వరద ప్రభావిత ప్రాంతాల్లో సహాయచర్యలపై అధికా రులతో సీఎం టెలీకాన్ఫరెన్స్ నిర్వహించారు. ఉత్తరాంధ్ర, గోదావరి జిల్లాల్లో పరిస్థితులపైనా కలెక్టర్లు, ఉన్నతాధికారులతో సమీక్ష చేపట్టారు. శ్రీకాకుళం, విజయనగరం, విశాఖ, కాకినాడ, ఏలూరు, తూర్పు గోదావరి జిల్లాల కలెక్టర్లతో చంద్రబాబు మాట్లాడారు. వాహనాలు, వ్యక్తులు వెళ్లలేని ప్రాంతాల్లో డ్రోన్లు వినియోగించాలని ఆదేశించారు. కాల్వల్లో వరద ప్రవాహాలు, గట్ల పటిష్ఠతను డ్రోన్ల ద్వారా అంచానా వేయాలని సూచించారు. భారీ వర్షాల కారణంగా ఏలేరు రిజర్వాయర్‌లోకి వచ్చే నీరు.. పంపే నీటిని బ్యాలెన్స్ చేసుకోవాలని సీఎం అధికారులను ఆదేశించారు. ముందస్తు చర్యల వల్ల ఆస్తి, ప్రాణ నష్టాన్ని నివారించవచ్చని సూచించారు. విజయవాడ లో కొన్ని ఇళ్లు మినహా విద్యుత్ పునరుద్ధరణ పూర్తయిందని సీఎంకు అధికారులు వివరించారు. అంటువ్యాధులు ప్రబలకుండా పూర్తిస్థాయిలో పారిశుద్ధ్య పనులు చేపట్టాలని.. వైద్య శిబిరాలు కొనసాగించాలని సీఎం ఆదేశించారు.

అధికారులను అప్రమత్తం చేసిన చంద్రబాబు

విజయవాడ, నీలగిరి వార్త ప్రతినిధి

ఆంధ్రప్రదేశ్‌ను వర్షాలు ఇప్పట్లో వదిలేలా లేవు. ఒకటి రెండు గంటలు గ్యాప్ ఇచ్చి ఆ తర్వాత నాన్ స్టాప్‌గా వర్షాలు కురుస్తూనే ఉన్నాయి. భారీ వర్షాల ధాటికి విజయవాడ విల విల్లాడుతున్న సంగతి తెలిసిందే. వర్షాలు, వరద ధాటి నుంచి తేరుకోకమునుపే విశాఖపట్నం వాతావరణ శాఖ మరో షాకింగ్ న్యూస్ వెల్లడించింది. ఉమ్మడి కృష్ణా జిల్లాలో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని అధికారులు తెలిపారు. దీంతో బెజవాడ వాసుల్లో మళ్లీ ఆందోళన మొదలయ్యింది. తీవ్ర వాయుగుండం తీరం దాటిన తర్వాత మరికొన్ని గంటలు తీవ్ర వాయుగుండంగా కొనసాగే అవకాశం ఉంది. సోమవారం అర్ధరాత్రికి క్రమంగా బలహీనపడి వాయుగుండంగా మారే ఛాన్స్ ఉందని అధికారులు చెబుతున్నారు. దీని ప్రభావంతో ఉత్తరాంధ్రలో చాలా చోట్లా మోస్తరు వర్షాలు కురవనున్నాయి. ముఖ్యంగా.. శ్రీకాకుళం, పార్వతీపురం మన్యం, విజయనగరం, విశాఖపట్నం, అనకాపల్లి, అల్లూరి జిల్లాలో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని అధికారులు పేర్కొన్నారు. అయితే.. కాకినాడ, కోనసీమ, తూర్పుగోదావరి, పశ్చిమగోదావరి, ఎన్టీఆర్, కృష్ణా జిల్లాలోని కొన్ని ప్రాంతాల్లో మాత్రం భారీ వర్షాలు మాత్రమే కురుస్తాయని వాతావరణ శాఖ తెలిపింది. కాగా.. విశాఖపట్నం, తూర్పుగోదావరి జిలాల్లో ఫ్లాష్ ఎ÷-లాడ్స్ వచ్చే అవకాశం ఉంది. ఈ జిల్లాలో తక్కువ సమయంలో ఎక్కువ వర్షపాతం నమోదై అకస్మాత్తుగా వరదలు వచ్చే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయి. తీరం వెంబడి గంటకు 45 నుంచి 55 కిలోమీటర్ల వేగంతో సోమవారం సాయంత్రం వరకూ బలమైన గాలులు వీస్తాయి. రానున్న రెండు రోజులు మత్స్యకారులు ఎవ్వరూ వేటకు వెళ్లరాదని అధికారులు హెచ్చరించారు. ఉత్తరాంధ్రలో ఉన్న అన్ని పోర్టులలో మూడవ నెంబర్ ప్రమాద హెచ్చరిక కొనసాగుతున్నది. గడిచిన 24 గంటలలో అత్యధికంగా అల్లూరి జిల్లాలోని చింతపల్లిలో 13 సెంటీ మీటర్ల వర్షపాతం నమోదు అయ్యింది. విజయనగరం జిల్లాలోని పూసపాటి రేగలో 9 సెంటీమీటర్లు, విశాఖ ఎయిర్ పోర్టు వద్ద 9 సెంటీమీటర్ల వర్ష పాతం నమోదు అయ్యిందని వాతావరణ శాఖ తెలిపింది. కాగా.. అనకాపల్లి జిల్లా పాయకరావుపేట తాండవ నది వరద ఉధృతిని హోంమంత్రి వంగలపూడి అనిత పరిశీలించారు. నదిని ఆనుకొని ఉన్న కాలనీలోని ప్రజలను పరామర్శించి అంతా అప్రమత్తంగా ఉండాలని మంత్రి సూచించారు. ఇదిలా ఉంటే.. భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ హెచ్చరించిన నేపథ్యంలో ఆదివారం రోజునే ప్రభుత్వం అలర్ట్ అయ్యింది. ఆయా జిల్లాల్లో పరిస్థితులపై జిల్లా కలెక్టర్లను, అధికార యంత్రాంగాన్ని సీఎం చంద్రబాబు అప్రమత్తం చేశారు. జిల్లాల వారీగా నమోదైన వర్షపాతం వివరాలను టెలీకాన్ఫరెన్స్‌లో సీఎంకు వివరించారు కలెక్టర్లు. తమ తమ జిల్లాల్లో ప్రస్తుత పరిస్థితులు, తీసుకుంటున్న చర్యలు, సన్నద్ధతను సీఎంకు వివరించారు కలెక్టర్లు. ఈ సందర్భంగా సీఎం సైతం కలెక్టర్లకు పలు సూచనలు చేశారు. జిల్లాల్లో నమోదైన వర్షపాతాన్ని అంచనా వేసుకుని ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఉత్తరాంధ్ర జిల్లాల్లో వర్షాల ప్రభావం కనిపిస్తోందని.. ఏలేరు రిజర్వాయర్‌కు ఎక్కువ వరద వచ్చే అవకాశం ఉందన్నారు. ప్రాజెక్టు స్టోరేజ్ కెపాసిటీని ఎప్పటికప్పుడు సమీక్షించుకోవాలని కలెక్టర్లకు సీఎం సూచించారు. ప్రాజెక్టుల్లోకి వచ్చే ఇన్ ఎ÷-లో.. ఔట్ ఎ÷-లో బ్యాలెన్స్ చేసుకుని సమర్థవంతంగా ప్రాజెక్టుల నిర్వహణ చేపట్టాలన్నారు. కాలువలు, చెరువులు, డ్రెయిన్లకు గండ్లు పడకుండా చూసుకోవాలన్నారు.

అనర్హత ఎమ్మెల్యే సంగతి నాలుగు వారాలలో తేల్చండి

నాలుగు వారాలే గడువు

ఈ లోగా అనర్హతపై నిర్ణయం తీసుకోండి

అనర్హత ఎమ్మెల్యేల పిటిషన్ పై హైకోర్టు తీర్పు

విచారణ షెడ్యూల్ ను సమర్పించాలని ఆదేశం

ఆదేశాలు ధిక్కరిస్తే సుమోటాగా కేసు విచారిస్తాం

హైదరాబాద్: నీలగిరి వార్త ప్రతినిధి

బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్‌లో చేరిన ఎమ్మెల్యేలకు ఎదు రుదెబ్బ తగిలింది. అనర్హతపై నాలుగు వారాల్లో నిర్ణయం తీసుకో వాలని అసెంబ్లీ సెక్రెటరీకి హైకోర్టు ఆదేశాలు జారీచేసింది. అనర్హత పిటిషన్లను స్పీకర్ ముందుంచాలని స్పష్టం చేసింది. నాలుగు వారాల్లోగా స్టేటస్ రిపోర్ట్ సమర్పించాలని ఆదేశించింది. గడువులోపు ఎలాంటి నిర్ణయం తీసుకోనట్లయితే సుమోటోగా మరోసారి విచారణ చేస్తామని తెలిపింది. ఈ మేరకు హైకోర్టు కీలక తీర్పు వెలువరించింది. పార్టీ ఫిరాయింపులకు పాల్పడిన ఎమ్మెల్యేలపై స్పీకర్ అనర్హత వేటు వేసేలా అసెంబ్లీ కార్యదర్శికి ఉత్తర్వులు జారీ చేయాలని కోరుతూ బీఆర్ఎస్ పార్టీ, ఇతరులు హైకోర్టులో పిటిషన్లు దాఖలు చేసిన విషయం తెలిసిందే. దీనిపై ఇరుపక్షాల వాదనలు గత నెల 7న పూర్తయ్యాయి. నేడు తీర్పును వెలువరిస్తూ పిటిషన్ల విచారణపై షెడ్యూల్ రిలీజ్ చేయాలని స్పీకర్‌ను ఆదేశించింది. నోటీసులు ఎప్పుడు ఇస్తారు, విచారణ ఎప్పుడు జరుపుతారు, ఎప్పటివరకు వాదనలు వినాలి, ఎప్పటిలోగా ప్రొసీడింగ్స్ పూర్తి చేయాలనే విషయాలను ప్రకటించాలని తెలిపింది. నాలుగు వారాల్లోగా షెడ్యూల్ విడుదల చేయకపోతే సుమోటోగా విచారణ జరుపుతామని స్పష్టం చేసింది.ఇది ఇలా ఉంటే గత ఏప్రిల్ 24న బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు దాఖలు చేసిన పిటిషన్లపై హైకోర్టు లోతుగా విచారించింది. బీఆర్ఎస్ తరఫున గెలిచి, కాంగ్రెస్ పార్టీలో చేరిన కడియం శ్రీహరి (స్టేషన్‌ఘన్‌పూర్), దానం నాగేందర్ (ఖైరతాబాద్), తెల్లం వెంకట్రావు (భద్రాచలం)పై అనర్హత వేటు వేయాలంటూ బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు పాడి కౌశిక్‌రెడ్డి, కేపీ వివేకానంద పిటిషన దాఖలు చేయగా, దానం నాగేందర్‌పై అనర్హత వేటు వేయాలంటూ బీజేపీ శాసనసభాపక్ష నేత మహేశ్వర్‌రెడ్డి మరొకరు పిటిషన్ దాఖలు చేశారు. దీనిపై విచారణ జరిపిన హైకోర్టు నేడు తీర్పువెలువరించింది..

హైకోర్టు తీర్పు...పార్టీ మారిన వారికి చెంపపెట్టు

సూర్యాపేట ఎమ్మెల్యే జగదీష్ రెడ్డి వ్యాఖ్య

సూర్యాపేట, నీలగిరి వార్త ప్రతినిధి

బీఆర్ఎస్ బి ఫామ్ పై గెలిచి, పార్టీ మారిన ద్రోహులకు చెంప పెట్టులా హైకోర్టు తీర్పు వచ్చింది. ప్రజాస్వామ్యం పై నమ్మకం పెరిగేలా కోర్టు తీర్పు ఉంది. ఎమ్మెల్యేల అనర్హత పిటిషన్‌పై తెలంగాణ హైకోర్టు ఇచ్చిన తీర్పును స్వాగతిస్తున్నామని సూర్యాపేట ఎమ్మెల్యే జగదీష్ రెడ్డి అన్నారు. నల్లగొండ బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఆయన మీడియా సమావేశంలో మాట్లాడారు. ప్రజాకోర్టులో కూడా కాంగ్రెస్ పార్టీకి ప్రజలు బుద్ధి చెప్పేందుకు సిద్ధంగా ఉన్నారు. వారిపై అనర్హత వేటు పడటం ఖాయమన్నారు. తెలంగాణలో ఉప ఎన్నికలు రావడం ఖాయమని పేర్కొన్నారు. ఎన్నికలు ఎప్పుడు వచ్చినా గులాబీ జెండా ఎగరడం ఖాయమని స్పష్టం చేశారు. ఇక హైడ్రా పేరుతో రేవంత్ హైదరాబాద్ బ్రాండ్ ఇమేజ్‌ను దెబ్బతీస్తున్నడు. హైదరాబాద్ అంటేనే భయపడేలా చేసిండు. చట్టప్రకారం కాకుండా అడ్డగోలుగా బొల్డోజర్లతో రాజకీయాలు చేస్తున్నాడని విమర్శించారు. రాజకీయ కక్ష సాధింపు చేస్తూ హైడ్రామా అడుతున్నాడు. రేవంత్ చర్యలు రాజ్యాంగ వ్యతిరేకంగా ఉన్నయని మండిపడ్డారు. అసలు చెరువులు ఎన్ని? వాటి హద్దులు ఎన్ని? అని నిర్ణయం జరగాలి. పేదలకు ఎలాంటి ఇబ్బందులు రావొద్దు. బడా బడా బాబుల విషయంలో ఒకలా పేదల విషయంలో ఒకలా కాంగ్రెస్ వ్యవహరిస్తోందని ఆగ్రహం వ్యక్తం చేశారు.

పార్టీలు మారడం ప్రజాస్వామ్య విరుద్ధం

హైకోర్టు తీర్పును స్వాగతించిన బిజెపి ఎంపి లక్ష్మణ్

హైదరాబాద్, నీలగిరి వార్త ప్రతినిధి

తెలంగాణలో కాంగ్రెస్ అసమర్థ పాలన సాగిస్తోందని రాజ్యసభ ఎంపీ లక్ష్మణ్ విమర్శించారు. సీఎం, మంత్రులు దిల్లీ పర్యటనలు చేస్తున్నారు తప్పితే.. ప్రజలకు ఒరిగేదేమీ లేదన్నారు. భాజపా రాష్ట్ర కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడుతూ.. సీఎం, మంత్రులు దిల్లీకి గులాములుగా మారారని ఎద్దేవా చేశారు. ప్రజావైద్యం పూర్తిగా పడకేసింది, పేదలు చదువుకునే గురుకులాలను నిర్వీర్యం చేశారు. ప్రజల దృష్టిని మరల్చేందుకు హైడ్రాను తెరపైకి తెచ్చారు. చట్టం చేయకుండా జీవో ద్వారానే హైడ్రాను నడుపుతున్నారు. ఉచిత బస్సు ప్రయాణం పెట్టి బస్సుల సంఖ్యను తగ్గించారు. రైతుబంధు రాక, రుణమాఫీకాక రైతులు ఇబ్బందులు పడుతున్నారు. కాంగ్రెస్ 9 నెలల పాలనలో 400 మందికిపైగా రైతులు చనిపోయారు. రుణమాఫీ పేరుతో కాంగ్రెస్ చేసిన మోసానికి సురేందర్‌రెడ్డి ఆత్మహత్యే తార్కాణం. ఫసల్ బీమా అమలు చేస్తామని ప్రభుత్వం చెప్పింది.. కానీ ఇప్పటి వరకు దాని ఊసే ఎత్తట్లేదు. బాసర ట్రిపుల్ ఐటీ విద్యార్థులు ఆందోళన బాట పడితే ప్రభుత్వం పట్టించుకోలేదన్నారు. ఎమ్మెల్యేల పార్టీమార్పుపై హైకోర్టు ఇచ్చిన తీర్పును స్వాగతిస్తున్నాం. ఒక పార్టీలో గెలిచి మరో పార్టీలో చేరి మంత్రి అవుతున్నారు. భారాస తరహాలోనే కాంగ్రెస్ పార్టీ ఫిరాయింపులకు పాల్పడుతోంది. ఎమ్మెల్యేల పార్టీ మార్పుపై స్పీకర్ నిర్ణయం తీసుకోకుంటే కోర్టు నిర్ణయం తీసుకోవాలని ప్రజలు కోరుకుంటున్నారు. భాజపా విలువలతో కూడిన రాజకీయాలను కోరుకుంటోందని లక్ష్మణ్ అన్నారు.

నేను పెట్రోల్, డీజిల్ వాహనాలకు వ్యతిరేకం కాదు..

: కేంద్రమంత్రి నితిన్ గడ్కరీ

న్యూఢిల్లీ: నీలగిరి వార్త ప్రతినిధి

భారత్‌లో గత కొంతకాలంగా ఎలక్ట్రిక్ వాహనాలు, సీఎన్‌జీ వాహనాలపై వాహనదారులు మక్కువ చూపుతున్నారు. కేంద్ర రోడ్డు రవాణా, రహదారుల శాఖ మంత్రి నితిన్ గడ్కరీ సైతం ఈవీ, సీఎన్‌జీ ఆటోమోటివ్ పరిశ్రమలకు మద్దతుగా నిలుస్తూ వస్తున్నారు. తాజాగా ఆయన పెట్రోల్, డీజిల్ వాహనాలపై వైఖరిని స్పష్టం చేశారు. తాను పెట్రోల్, డీజిల్ వాహనాలకు వ్యతిరేకం కాదని స్పష్టం చేశారు. 64వ ఏసీఎంఏ వార్షిక సదస్సులో ఆయన మాట్లాడారు. గ్రీన్ ఎనర్జీ మార్చేందుకు తప్పనిసరి చేయనప్పటికీ.. మార్కెట్ శక్తులు మార్పును నడిపిస్తాయన్నారు.బజాజ్ ఫ్రీడమ్ 125 ఉదహరిస్తూ.. బైక్ సీఎన్‌జీతో నడుస్తుందని.. పెట్రోల్‌తో నడిచే మోడల్స్‌తో పోలిస్తే 40శాతం పొదుపు చేయవచ్చన్నారు. ఎలక్ట్రిక్ వాహనాలు 60శాతం వరకు ఎక్కువ ఖర్చు కూడుకున్నవని.. ఈ ఖర్చు ప్రయోజనాలు చివరికి వాహన తయారీదారులు తమ స్వచ్ఛమైన ఇంధన వాహనాలను అందించేలా చేస్తాయన్నారు. భారతదేశ వాయు కాలుష్యంలో 40శాతం రవాణారంగం ద్వారానే ఉత్పత్తమవుతోందని.. అయితే, ఆ శాఖకు తాను మంత్రిగా బాధ్యత వహిస్తున్నానని.. అది మంచిదేనా? అంటూ ప్రశ్నించారు. నైతికత, ఆర్థిక వ్యవస్థ, జీవావరణ శాస్త్రం, పర్యావరణం సమాజానికి పునాది అన్నారు.మన జీవావరణాన్ని కాపాడేందుకు.. గాలి, నీటి కాలుష్యం నుంచి రక్షించాలన్నారు. క్లీన్ ఎనర్జీ వాహనాలు వినియోగదారుకలు, పర్యావరణానికి మేలు చేయడంతో పాటు దేశ విస్తృత ప్రయోజనాలకు కూడా ఉపయోగప డుతాయని వివరించారు. ఇతర దేశాలు క్లీన్ ఎనర్జీ సొల్యూషన్స్ కోసం వెతుకుతున్నాయని.. తద్వారా లాజిస్టిక్స్ ఖర్చులను తగ్గించుకోవడమే కాకుండా ఎగుమతులను పెంచుకోవడానికి కూడా సాంకేతికత, ఆవిష్కరణలు, బయో-ఇంధనాలు వంటి ప్రత్యామ్నాయ ఇంధనాలను అనుసరించడం ముఖ్యమన్నారు.

అబుదాబి యువరాజుతో ప్రధాని మోడీ భేటీ..

హైదరాబాద్ : అబుదాబి క్రౌన్ ప్రిన్స్ షేక్ ఖలిద్ బిన్ మహ్మద్ బిన్ జాయెద్ అల్ నహ్యాల్ రెండు రోజుల పర్యన కోసం ఆదివారం భారత్‌కు వచ్చిన విషయం తెలిసిందే. ఈ పర్యటనలో భాగంగా ఆయన సోమవారం ప్రధాని నరేంద్ర మోడీతో హైదరాబాద్ హౌస్‌లో భేటీ అయ్యారు. ఈ సమావేశంలో ఇరువురు నేతలు రెండు దేశాల మధ్య ద్వైపాక్షిక సంబంధాలపై చర్చలు జరిపినట్టు సమాచారం. ఇరు దేశాల మధ్య వ్యూహాత్మక సంబంధాలను బలోపేతంపై దృష్టిసారించారు.

ఒడిషా తీరం దాటిన వాయుగుండం

రాష్ట్రంలో మరో 24 గంటల పాటు ప్రభావం

విశాఖపట్టణం, నీలగిరి వార్త ప్రతినిధి

బంగాళాఖాతంలో ఏర్పడిన తీవ్ర వాయుగుండం భారత వాతావరణ శాఖ అంచనాలకు తగ్గట్టుగానే ఒడిశాలోని పూరీ దగ్గర ఉదయం 11:30 గంటలకు తీరం దాటింది. దీని ప్రభావం రాష్ట్రంలో మరో 24 గంటల పాటు ఉంటుందని వాతావరణ అధికారులు వెల్లడించారు. వాయుగుండం అదే తీవ్రతతో సోమవారం అర్ధరాత్రి వరకూ కొనసాగుతూ బలహీనపడుతుందని విశాఖ తుపాన్ హెచ్చరికల కేంద్రం అంచనా వేస్తోంది. శ్రీకాకుళం, విజయనగరం, అల్లూరి సీతారామరాజు, పార్వతీపురం మన్యం, విశాఖ, అనకాపల్లి జిల్లాలకు ఆరెంజ్ అలర్ట్ జారీ చేశారు. అటు, తూ.గో, పశ్చిమగోదావరితో పాటు ఉమ్మడి కృష్ణా జిల్లాలకు ఎల్లో అలర్ట్ జారీ చేశారు. అలాగే, విశాఖ, తూ.గో జిల్లాలకు ఎ÷-లాష్ ఫ్లడ్స్ వచ్చే ప్రమాదం ఉన్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు హెచ్చరించారు. గంటకు 30 - 40 కిలోమీటర్ల వేగంతో గాలులు వీచే అవకాశం ఉందని పేర్కొన్నారు. మరోవైపు, వాయుగుండం ప్రభావంతో దక్షిణ ఒడిశా జిల్లాల్లో భారీ వర్షాలు కురుస్తాయని తెలిపారు. మల్కాన్‌గిరిలో లోతట్టు ప్రాంతాలు జలమయమయ్యాయి.

తెలంగాణ హైకోర్టు అద్భుతమైన తీర్పు

హైదరాబాద్, నీలగిరి వార్త ప్రతినిధి

ఎమ్మెల్యేల అనర్హత పిటిషన్‌పై తెలంగాణ హైకోర్టు అద్భుతమైన తీర్పు ఇవ్వటాన్ని స్వాగతిస్తున్నామని బీఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి తెలిపారు. తెలంగాణలో ఇన్సెంటివ్స్ ఇచ్చి కాంగ్రెస్ పార్టీలో చేర్చుకున్నారని ఆరోపణలు చేశారు. సోమవారం నాడు తెలంగాణ భవన్‌లో పాడి కౌశిక్‌రెడ్డి మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ... కాంగ్రెస్ డబుల్ స్టాండ్ ఏంటి అని ప్రశ్నించారు. హిమాచల్ ప్రదేశ్‌లో ఒకలా... తెలంగాణలో మరోలా కాంగ్రెస్ నేతలు వ్యవహరిస్తున్నారని ఆరోపణలు చేశారు. తెలంగాణలో ఇన్సెంటివ్స్ ఇచ్చి పార్టీలో చేర్చుకున్నారని ఆరోపణలు చేశారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి క్యారెక్టర్ లేదని సంచలన వ్యాఖ్యలు చేశారు. కాంగ్రెస్ సబ్ రీజనల్ పార్టీగా వ్యవహరిస్తోందని ఆరోపించారు. సీఎం రేవంత్ రెడ్డి అవినీతి సొమ్ముతో పది మంది ఎమ్మెల్యేలను రూ.1000 కోట్లు పెట్టి కొన్నారని సంచలన ఆరోపణలు చేశారు.

వేమూరు వరద ప్రాంతాల్లో నక్కా పర్యటన

సహాయక చర్యలపై బాధితులతో ఆరా

బాపట్ల, నీలగిరి వార్త ప్రతినిధి

వైసీపీ ప్రభుత్వంలో దోపిడీకి పాల్పడ్డారని.. ఏపీని ఏమాత్రం అభివృద్ధి చేయలేదని ఎమ్మెల్యే నక్కా ఆనంద్ బాబు ఆరోపణలు చేశారు. కాల్వలు, డ్రెయిన్లపై కనీసం దృష్టి పెట్టలేదని విమర్శలు చేశారు. వేమూరు నియోజకవర్గంలోని వరద ప్రభావిత ప్రాంతాల్లో సోమవారం ఎమ్మెల్యే నక్కా ఆనంద్ బాబు పర్యటించారు. చుండూరు మండలం ఆలపాడు, మండూరు వేమూరు మండలం కోడిపర్రు, పెనుమర్రు, అబ్బన గొడవల్లి, కొల్లూరు మండలం రావికంపాడు, గ్రామాల్లో బాధితులను పరామర్శించి వారికి అందుతున్న సహాయక చర్యలపై వివరాలను ఎమ్మెల్యే నక్కా ఆనంద్ బాబు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా అకాల వర్షాలకు ముంపునకు గురైన పంట పొలాలను పరిశీలించారు. అనంతరం మీడియాతో ఎమ్మెల్యే నక్కా ఆనంద్ బాబు మాట్లాడుతూ... ఏపీలో భారీ వర్షాలతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని చెప్పారు. వరదల వల్ల ఉద్యాన పంటలు, వరి పొలాలు బాగా దెబ్బతిన్నాయని అన్నారు. రైతులు పూర్తిగా నష్టపోయారని ఎమ్మెల్యే నక్కా ఆనంద్ బాబు ఆవేదన వ్యక్తం చేశారు.ఇంతటి వరదలు, వర్షాలు ఎప్పుడూ చూడలేదని చెప్పారు, ఇంకా వేమూరు నియోజకవర్గంలో పంట పొలాలన్నీ నీటిలోనే మనిగి ఉన్నాయని తెలిపారు. ఇంతటి ఘోర నష్టానికి ఒకవైపు పకృతి వైపరీత్యాలు అయితే.. ఇంకోవైపు గత వైసీపీ ప్రభుత్వ నిర్లక్యమే ఈ వరదలకు కారణమని ఎమ్మెల్యే నక్కా ఆనంద్ బాబు ఆరోఫణలు చేశారు.

NEELAGIRI VARTHA TELUGU DAILY
నీలగిరి వార్త
తెలుగు దినపత్రిక మన కోసం మన వార్త

సంపాదకీయం...

'హైడ్రా'తో లక్ష్యం నెరవేరేనా?

రెండు నెలలు తిరగకుండానే 18 చోట్ల అక్రమ నిర్మాణాలను తొలగించి 'హైదరాబాద్ డిజాస్టర్ రెస్పాన్స్ అండ్ అసెట్ ప్రొటెక్షన్ ఏజెన్సీ' (హైడ్రా) సంచలనం సృష్టించింది. అయితే, ఈ హడావుడిలో ప్రజలు వేస్తున్న కొన్ని ప్రశ్నలకు 'హైడ్రా'కు సమాధానాలు దొరకడం లేదు. ఇప్పుడు కూల్చుతున్న ఆక్రమణలకు గతంలో అనుమతులు జారీ చేసింది అధికారులే కదా? కబ్జాకు గురవుతున్నప్పుడు ఈ రెవెన్యూ అధికారులు ఏం చేసినట్టు?గత జూలైలో హెచ్ఎండీఏ పరిధిలోని చెరువుల ఎఫ్‌టీఎల్, బఫర్‌జోన్ వివరాలు నోటిపై చేయనందుకు హెచ్ఎండీఏను హైకోర్టు మందలించింది. అయినా, హైడ్రా ఫుల్ ట్యాంక్ లెవెల్ (ఎఫ్‌టీఎల్), బఫర్‌జోన్ పరిధిలో ఉన్న భవనాలను, బస్తీలను కూలగొట్టడం మొదలుపెట్టింది. హైకోర్టు పేర్కొన్నట్టు ఎఫ్‌టీఎల్, బఫర్‌జోన్ వివరాల్లేకుండా 'హైడ్రా' కూలగొట్టడం ఎలా మొదలుపెట్టిందన్నది అంతుచిక్కని ఒక ప్రశ్న. 'ఎవరైనా ప్రభుత్వ భూములు, చెరువులను కబ్జా చేస్తే ఫోన్ చేసి చెప్పండి' అని జూలై నెలాఖరులో హైడ్రా పకటన ఇవ్వడం ఆశ్చర్యం. అసలు ప్రభుత్వ భూము లు ఏమేం ఉన్నాయో, ఎక్కడెక్కడ ఉన్నాయో అన్న వివరాలు రెవెన్యూ విభాగం నుంచి హైడ్రా అధికారులు తీసుకున్నారా? ఆ ప్రభుత్వ భూములను రెవెన్యూ అధికారులు మార్కింగ్ చేశారా? హెచ్ఎండీఏ ఏర్పాటుచేసిన లేక్ ప్రొటెక్షన్ కమిటీ సంగతి ఏమిటి? ఇలా చాలా ప్రశ్నలున్నాయి.

'హైడ్రా' అధికారులు కూల్చబోతున్న భవనం లేదా బస్తీ, ఎఫ్‌టీఎల్ పరిధిలో ఉందా లేదా అని సర్వే చేయనక్కర్లేదా, చెరువు దగ్గరకి వెళ్లి, దాని చుట్టుపక్కన ఉన్న ఇండ్లలో ఏది కూల్చాలని నాణెంతో చిత్తు బొత్తు వేసుకుని నిర్మాణాలను తొలగిస్తారా? 1968 ప్రకారం.. ఆక్రమణదారులకు ముం దు షోకాజ్ నోటీసు ఇవ్వాలి. దానికి వారు సమాధానం ఇస్తారు. వారు చూపించిన పత్రాలన్నీ పరిశీలించి, వారి వాదనలు విని, వారు చట్టానికి వ్యతిరేకంగా అక్కడున్నారం టే, అప్పుడు ఎవిక్షన్ ఆర్డర్ జారీచేయాలి. ఈ ఆర్డర్ ఇచ్చిన 30 రోజుల్లోగా కబ్జాదారులు అక్కడినుంచి కదలకపోతే అప్పుడు బలవంతంగా తొలగించేయవచ్చు.హీరో అక్కినేని నాగార్జునకు చెందిన 'ఎన్' కన్వెన్షన్ హాల్, గండిపేటలోని భవంతులు హైడ్రా కూల్చుతున్నప్పు డు సంపన్నులకు గుణపాఠం జరుగుతున్నదని కొందరు చంకలు గుద్దుకోవచ్చు. కానీ, మరి పేద ప్రజల సంగతేమిటి. ఉపాధి కోసం పల్లెల నుంచి పట్టణానికి వచ్చే పేద ప్రజలకు ప్రభుత్వ భూములే కాస్త ఆసరా. అక్కడ ఓ గుడిసె వేసుకొని, దగ్గరలో ఏదో పని చేసుకుంటుంటారు. వారి ఆదాయానికి అద్దె కట్టడం కూడా కష్టమే. అలా గుడిసె వేసుకోవాలనుకునే వాళ్లకు హైదరాబాద్‌లోని పలు చెరువుల పక్కన ఉన్న భూమి మాత్రమే అనుకూలంగా ఉంటుంది. సరే, వారిని అక్కడినుంచి వెళ్లండని నోటీసులిచ్చి, వారికి ప్రత్యామ్నాయాలు చూపించి అక్కడికి పంపించడం ఒక పద్ధతి. బుల్డోజర్లతో మీద పడిపోవడం మరో పద్ధతి. 'హైడ్రా' విధానాలను కొందరు విమర్శిస్తున్నారంటే , వారంతా చెరువుల పరిరక్షణకు వ్యతిరేకం అని కాదు.గూడు చెదిరిన పక్షుల వలె తలోదిక్కు అవుతున్న పేద బతుకుల సానుభూతిగానే చూడాలి. చెరువులు కబ్జా అవుతుంటే అది చెరువులకే కాదు, నగరానికి, ప్రజలకే నష్టం జరుగుతుందనేది నిజం. అయితే, చెరువుల పరిరక్షణలో భాగంగా ఒకవేళ పేదల గుడిసెలను తొలగించాల్సి వస్తే వారికి ముందస్తు నోటీసులిచ్చి, ఆ సమీపంలోనే వారికి ప్రత్యామ్నాయాలని చూపడం ప్రభుత్వ యంత్రాంగం కనీస చర్యలు అని నొక్కి చెప్పక తప్పదు.చెరువులు, నదుల బఫర్‌జోన్‌లను కాపాడటం చాలా ముఖ్య విషయం. అవి ప్రకృతిలో భాగం. అయితే, ప్రస్తుతం ఉన్న భవంతులను కూలగొడితేనే చెరువులను కాపాడినట్టు కాదు. వాటిని కాపాడాలంటే, వాటి బఫర్‌జోన్ మార్కింగ్ సజావుగా జరగాలి. దాని చుట్టూరా ప్రహరీనో, సరిహద్దు రాళ్లో పెట్టాలి. ఇప్పటికే అక్కడ నివసిస్తున్న ప్రజలకు పర్యవసానాలను వివరించాలి. చెరువు భూములు కబ్జాకు గురికాకుండా రెవెన్యూ చట్టంలోని లోటుపాట్లను సవరించాలి.

భారత్ ఇష్టం లేకుంటే ఇక్కడ పనిచేయకండి..

ప్రముఖ ఆన్‌లైన్ ఎన్‌సైక్లోపీడియా సంస్థ వికీ పీడియాకు ఢిల్లీ

హైకోర్టు గురువారం ధిక్కార నోటీసులు జారీచేసింది. ఆంగ్ల వార్తా సంస్థ నమోదు చేసిన సవరణలకు సంబంధించిన సమాచారాన్ని నిలిపివేయడంపై న్యాయస్థానం ఆక్షేపించింది. భారతీయ చట్టాలను పాటించక పోవడం పట్ల ఆగ్రహం వ్యక్తంచేసింది. మీకు ఇండియా నచ్చకుంటే, ఇక్కడ పనిచేయకండి.. మీ సైట్‌ను బ్లాక్ చేయమని ప్రభుత్వానికి సూచిస్తాం అంటూ హెచ్చరించింది.ఏఎన్ఐ సమాచారంతో కూడిన పేజీలో సవరణలు చేసిన మూడు ఖాతాల గురించి వివరాలు వెల్లడించాలని వికీపీడియాను కోర్టు ఆదేశించింది. అయితే ఇందుకు సంబంధించిన డాక్యుమెంట్లు మావైపు అందాల్సి ఉందని, మా సంస్థ ఇండియాది కాదు కాబట్టి జాప్యం జరుగుతోందని వికీపీడియా కోర్టుకు నివేదించింది. ప్రకటనపై జస్టిస్ నవీన్ చావ్లా అసంతృప్తి వ్యక్తంచేశారు. ప్రతివాది భా రతదేశంలోని సంస్థ ఔనా? కాదా? అన్నది ఇక్కడ ప్రశ్నకాదు. మీరు ఇలాగే వ్యవహరిస్తామంటే మీ బిజినెస్‌ను మూసివేయమని ప్రభుత్వానికి ఆదేశాలి స్తాం. ఇంతకు ముందు కూడా మీరు ఇలాగే వ్యవహరించారు .మీకు భారతదేశం నచ్చకుంటే, దయజేసి ఇక్కడ పనిచేయకండి అని కోర్టు తేల్చి చెప్పింది. అనంతరం తదుపరి విచారణను అక్టోబర్‌కు వాయిదా వేసిం ది. తదుపరి విచారణకు కంపెనీ ప్రతినిధి కూడా హాజరు కావాలని న్యాయస్థానం ఆదేశించింది. కంటెంట్ ఎడిట్‌కు సంబంధించిన ఈ కేసులో వికీపీడియా నుంచి ఏఎన్ఐ రూ.2 కోట్లు నష్టపరిహారం కోరుతోంది.

ఐఎండీబీ ఐకాన్స్ ఓన్లీ సెగ్మెంట్ లో కనిపించిన నేచురల్ స్టార్ నాని

హైదరాబాద్ :

నేచురల్ స్టార్ గా పేరుపొందిన తెలుగు నటుడు నాని ఇటీవల ఐఎండీబీ ఐకాన్స్ ఓన్లీ సెగ్మెంట్ లో కనిపించారు. ఈ ప్రత్యేకమైన ఇంటర్వ్యూలో నాని అనే తన ముద్దుపేరు గురించి, మరచిపోలేని ఫ్యాన్ ఇంటరాక్షన్ గురించి, భవిష్యత్తులో తను కలిసి పనిచేయాలని కలలు కనే నటులు, దర్శకుల గురించి ఇలా మరెన్నో విషయాల గురించి ఓపెన్ అయ్యారు. నేచురల్ స్టార్ అనే ట్యాగ్ రావడం గురించి అడిగినప్పుడు ఇది కేవలం ఒక ప్రత్యేకమైన పాత్ర కాదు, ఒక ప్రక్రియ అన్నారు.మొదట్లో తాను ఎంచుకున్న సినిమాలు, తాను అనుసరించిన నటనా శైలి వల్ల తనను అందరూ సహజ నటుడు అంటే నేచురల్ యాక్టర్ అని పిలవడం మొదలుపెట్టారన్నారు. జండా పై కపిరాజు దర్శకుడు మొదట నేచురల్ స్టార్ నాని అనే టైటిల్ కట్ పెట్టాడని, ఆ తర్వాత భలే భలే మగాడివోయ్ అనే బ్లాక్ బస్టర్ కామెడీకి కూడా నేచురల్ స్టార్ అనే టైటిల్ కూడా పెట్టాలనుకుంటున్నానని దర్శకుడు చెప్పాడు.

సీఎస్ఐఆర్ - సిఎఫ్ టిఆర్ఐతో మెక్‌డొనాల్డ్స్ ఇండియా భాగస్వామ్యం

హైదరాబాద్:

వెస్ట్‌లైఫ్ ఫుడ్‌వరల్డ్ ద్వారా నిర్వహించబడుతున్న మెక్‌డొనాల్డ్స్ ఇండియా (వెస్ట్ అండ్ సౌత్), అద్భుతమైన మల్టీ-మిల్లెట్ బన్‌ను విడుదల చేసేందుకు కేంద్ర శాస్త్ర అండ్ సాంకేతిక మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలోని ప్రతిష్టాత్మకమైన ఫుడ్ టెక్నాలజీ రీసెర్చ్ ఇన్‌స్టిట్యూట్, సీఎస్ఐఆర్ -సెంట్రల్ ఫుడ్ టెక్నలాజికల్ రీసెర్చ్ ఇన్‌స్టిట్యూట్ (సిఎఫ్ టిఆర్ఐ)తో భాగస్వామ్యం చేసుకుంది. ఈ ప్రత్యేకమైన మొట్టమొదటి భాగస్వామ్యం, సీఎస్ఐఆర్ -సిఎఫ్ టిఆర్ఐ నైపుణ్యం అండ్ పోషక ఆహార ఎంపికలను అభివృద్ధి చేయడంలో మెక్‌డొనాల్డ్ నిబద్ధతతో కలిపి ఆహార ఆవిష్కరణలో కొత్త శకాన్ని సూచిస్తుంది. ఈసందర్భంగా సీఎస్ఐఆర్ -సిఎఫ్ టిఆర్ఐ డైరెక్టర్ డాక్టర్ శ్రీదేవి అన్నపూర్ణ సింగ్ మాట్లాడుతూ మెక్‌డొనాల్డ్స్ ఇండియా (డబ్ల్యు అండ్ ఎస్)తో తమ భాగస్వామ్యం అధునాతన ఆహార సాంకేతికత, పరిశ్రమలో అగ్రగామిగా ఉన్న ఉత్తమ విధానాల వ్యూహాత్మక ఏకీకరణను సూచిస్తుందన్నారు. ఈ ఉమ్మడి ప్రయత్నం అదనపు పోషక విలువలను అందించే మెనూ ఐటెమ్‌లను అభివృద్ధి చేయడంలో కీలకమైన ముందడుగుగా నిలుస్తుందన్నారు. మెక్‌డొనాల్డ్స్ ఇండియా (డబ్ల్యు అండ్ ఎస్) ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్, అక్షయ్ జటియా మాట్లాడుతూ%%%

మెక్‌డొనాల్డ్స్ ఇండియా (డబ్ల్యు అండ్ ఎస్)లో తాము రియల్ ఫుడ్ దట్ ఈజ్ రియల్ గుడ్ అనిపించే ఆహారం అందించటానికి దీర్ఘకాల ప్రయాణంలో ఉన్నామన్నారు. మల్టీ-మిల్లెట్ బన్‌ను పరిచయం చేయడమనేది తమ కస్టమర్‌లు ఇష్టపడే రుచికి అనుగుణంగా తమ ఆఫర్‌ల పోషక విలువలను పెంపొందించడానికి కొనసాగుతున్న తమ ప్రయత్నాలకు ప్రతిబింబమన్నారు.

కొచ్చిలో మెరిల్ శాటిలైట్ అకాడమీ ప్రారంభం

హైదరాబాద్ :

గ్లోబల్ మెడికల్ టెక్నాలజీ అండ్ ఎడ్యుకేషన్ లీడర్ మెరిల్ కేరళలోని ఓడరేవు నగరమైన కొచ్చిలో మెరిల్ శాటిలైట్ అకాడమీని ప్రారంభించడం ద్వారా తన హెల్త్ కేర్ ఎడ్యుకేషన్ నెట్ వర్క్ ను విస్తరించింది. ఈ చర్య శస్త్ర చికిత్సా ప్రమాణాలను అభివృద్ధి చేయడానికి, భారతదేశం, ప్రపంచవ్యాప్తంగా ఆరోగ్య సంరక్షణ నిపుణులను సాధికారం చేయడానికి కంపెనీ అంకితభావాన్ని బలపరుస్తుంది.ఈసందర్భంగా మెరిల్ చీఫ్ మార్కెటింగ్ ఆఫీసర్ మనీష్ దేశ్‌ముఖ్ మాట్లాడుతూ రోగుల సంరక్షణను ముందుకు తీసుకెళ్లడానికి అందుబాటులోఉన్న, అధిక-నాణ్యత కలిగిన వైద్య విద్య కీలకమని తాము నమ్ముతున్నామన్నారు. కొచ్చిలోని కొత్త మెరిల్ శాటిలైట్ అకాడమీ ఆ మిషన్‌లో కీలకమైన భాగమన్నారు. దక్షిణ భారతదేశంలోని నిపుణులకు అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానం, ఇమ్మర్సివ్ శిక్షణను అందించడం ద్వారా, వారు వైద్య పురోగతిలో అత్యాధునిక అంచులో ఉన్నారని తాము నిర్ధారిస్తామన్నారు. హెల్త్ కేర్ ప్రొఫెషనల్స్ విజయం సాధించడానికి అవసరమైన వనరులను అందించడమే తమ నిబద్ధత, ఆ ప్రయాణంలో ఈ అకాడమీ ఒక ముందడుగు అన్నారు.

NEELAGIRI VARTHA TELUGU DAILY
నీలగిరి వార్త
తెలుగు దినపత్రిక మన కోసం మన వార్త

బిజినెస్..

హైదరాబాద్ నుంచి 7 కొత్త విమాన సర్వీసులు..

హైదరాబాద్ నుంచి కొత్తగా మరో 7 విమాన సర్వీసులను ప్రారంభించనున్నట్లు ఇండిగో ఎయిర్‌లైన్స్ ప్రకటించింది. హైదరాబాద్‌తో పాటు విశాఖపట్నం నుంచి నాలుగు కొత్త విమాన సర్వీసులను ప్రారంభించనున్నట్లు తెలిపింది. ఈ మేరకు రెండు నగరాల నుంచి మొత్తం 11 కొత్త విమాన సర్వీసులను ప్రారంభించనున్నట్లు కంపెనీ అధికారికంగా ప్రకటించింది.హైదరాబాద్ నుంచి ప్రారంభమయ్యే ఏడు సర్వీసుల్లో అయోధ్యతో పాటు రాజ్‌కోట్, అగర్తల, జమ్మూ, ఆగ్రా, కాన్పూర్, ప్రయాగ్‌రాజ్ నగరాలకు ఈ నెల (సెప్టెంబర్) కొత్త విమానాలను ప్రారంభించనున్నట్లు కంపెనీ ప్రకటించింది. దీంతో హైదరాబాద్‌కు దేశీయ విమాన కనెక్టివిటీ మెరుగుపడుతుందని కంపెనీ అభిప్రాయపడింది.

కాగా, విశాఖపట్నం నుంచి సెప్టెంబర్‌లో ఒక సర్వీసు, అక్టోబర్‌లో మరో 3 సర్వీసులను ప్రారంభించనున్నారు. సెప్టెంబరు 21న విశాఖపట్నం నుంచి హైదరాబాద్‌కు కొత్త సర్వీసును ప్రారంభించనున్నట్లు తెలిపారు. అలాగే విశాఖ నుంచి విజయవాడకు, విశాఖ నుంచి అహ్మదాబాద్‌కు కొత్త సర్వీసు కూడా అక్టోబర్‌లో ప్రారంభం కానుంది.

సమస్యల పరిష్కారానికి సింగరేణి కృషి చెయ్యాలి..సీతారామయ్య..

నీలగిరి వార్త ప్రతినిధి ఆదిలాబాద్ అనిల్ భగత్ :

మందమర్రి కార్మికుల సమస్యల పరిష్కారానికి సింగరేణి యాజమాన్యం కృషి చేయాలని గుర్తింపు కార్మిక సంఘం ఏ ఐ యు టీ సి నాయకుడు సీతారామయ్య అన్నారు. ఎనిమిది నెలల తదుపరి హైదారాబాద్ లో గుర్తింపు పత్రం అందుకున్న సందర్భంగా సీతారామయ్య విలేకర్లతో మాట్లాడారు. కార్మికుల పెండింగ్ సమస్యలను పరిష్కరించేందుకు యాజమాన్యం గుర్తింపు సంఘంతో సమావేశాలు నిర్వహించాలనీ అన్నారు. సింగరేణి భవన్ వేదికగా గుర్తింపు పత్రాన్ని సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఏఐటియుసి గౌరవ అధ్యక్షులు మరియు కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావుతో పాటు యూనియన్ అధ్యక్షులు వాసిరెడ్డి సీతారామయ్య, ప్రధాన కార్యదర్శి కొరిమి రాజ్ కుమార్ లకు సింగరేణి సి అండ్ ఎండి బలరాం నాయక్ అందజేయడం జరిగింది వివరించారు. ఈ సందర్భంగా యూనియన్ గౌరవ అధ్యక్షులు కూనంనేని సాంబశివరావు మాట్లాడుతూ సింగరేణి యాజమాన్యం ఏఐటియుసికి గుర్తింపు పత్రం ఇవ్వడంతో భాధ్యత తీరినట్లు కాకుండా కార్మికుల పెండింగ్ సమస్యలను పరిష్కరించేందుకు యాజమాన్యం గుర్తింపు సంఘంతో సమావేశాలు ఏర్పాటు చేయాలని ఆయన సూచించారు. అదేవిధంగా గతంలో ఉన్న విధంగా గుర్తింపు కాలపరిమితి నాలుగు సంవత్సరాలు ఉండాలని ఏఐటియుసి కోరినా యాజమాన్యం రెండు సంవత్సరాల కాలపరిమితితో గుర్తింపు పత్రం ఇవ్వడం వల్ల కార్మికుల సమస్యల పరిష్కారం పై ప్రభావం చూపుతుందని ఆయన అన్నారు. గుర్తింపు కాలపరిమితి నాలుగు సంవత్సరాల కోసం ఏఐటియుసి న్యాయ పోరాటం చేస్తుందని ఆయన పేర్కొన్నారు. కేంద్ర నాయకులు అన్ని ఏరియాల సెంట్రల్ ఆఫీస్ బేరర్సుతో పాటు బ్రాంచి కార్యదర్శులు పాల్గొన్నారు.

ఏఐటీయూసీకి ధ్రువీకరణ పత్రాల అందజేత..

నీలగిరి వార్త ప్రతినిధి ఆదిలాబాద్ అనిల్ భగత్

: కార్మిక సంఘ ఎన్నికల్లో గుర్తింపు, ప్రాతినిధ్య సంఘాలుగా ఎన్నికైన సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్, సింగరేణి కోల్ మైన్స్ లేబర్ యూనియన్ లకు సోమవారం సింగరేణి భవన్ వేదికగా గుర్తింపు పత్రాలను అధికారికంగా అందజేశారు. ఈ కార్యక్రమంలో గుర్తింపు కార్మిక సంఘం ఏఐటీయూసీ గౌరవ అధ్యక్షుడు, కొత్తగూడెం శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు, సింగరేణి సీఎండీ ఎన్.బలరామ్, డిప్యూటీ చీఫ్ లేబర్ కమిషనర్ డి.శ్రీనివాసులు, ప్రాతినిధ్య సంఘం ఐఎన్టీయూసీ సెక్రటరీ జనరల్ మరియు రాష్ట్ర మినిమమ్ వేజెస్ అడ్వైజరీ బోర్డు ఛైర్మన్ బి.జనక్ ప్రసాద్, ఏఐటీయూసీ ప్రెసిడెంట్ వాసిరెడ్డి సీతారామయ్యలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా డిప్యూటీ చీఫ్ లేబర్ కమిషనర్ డి.శ్రీనివాసులు మాట్లాడుతూ సింగరేణి బహుముఖంగా విస్తరిస్తోందని, ఈ నేపథ్యంలో అన్ని సమస్యలను చర్చల ద్వారానే పరిష్కరించుకుంటూ పని సంస్కృతికి గొప్ప ఆదర్శవంత కంపెనీగా నిలవాలని ఆకాంక్షించారు. ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు మాట్లాడుతూ సింగరేణి ఎదుగుదలలో ఏఐటీయూసీ కీలక పాత్ర పోషించిందని, ఇకపై కూడా సంస్థ అభివృద్ధికి, కార్మిక సంక్షేమానికి పునరంకితమవుతామన్నారు.ప్రాతినిధ్య సంఘం సెక్రటరీ జనరల్ జనక్ ప్రసాద్ మాట్లాడుతూ కంపెనీ విస్తరణకు, అభివృద్ధికి, కార్మికుల సంక్షేమం కోసం తమ వంతు పూర్తి సహకారం అందిస్తామని పేర్కొన్నారు..సింగరేణి సీఎండీ ఎన్.బలరామ్ మాట్లాడుతూ కంపెనీ అభివృద్ధిలో కార్మిక సంఘాల పాత్ర ఎంతో ఉందని , ఇదే సహకారాన్ని ముమ్ముందు కొనసాగించాలని కోరారు. కార్యక్రమంలో జనరల్ మేనేజర్ (కో ఆర్డినేషన్) ఎస్ డి.ఎం.సుభానీ, జీఎం (ఐఆర్, పీఎం) కవితానాయుడు, ఏఐటీయూసీ జనరల్ సెక్రటరీ రాజ్ కుమార్, ఐఎన్టీయూసీ జనరల్ సెక్రటరీ త్యాగరాజన్, అన్ని ఏరియాల గుర్తింపు, ప్రాతినిధ్య సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

చంద్రబాబు అరెస్ట్ రోజు బ్లాక్‌డే

టెర్రరిస్ట్‌లా ఐదేళ్లు ఏపీని పరిపాలించిన జగన్

రవాణాశాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి

అమరావతి,

వైసీపీ ప్రభుత్వ అరాచక పాలనలో చంద్రబాబు అక్రమ అరెస్ట్‌ను ఖండిస్తూ.. ఈ రోజును బ్లాక్ డేగా ప్రకటిస్తున్నామని రవాణాశాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి తెలిపారు. మాజీ సీఎం జగన్ రెడ్డి ఒక టెర్రరిస్ట్‌లా గత ఐదేళ్లు ఏపీని పరిపాలించారని విమర్శలు చేశారు. జగన్ రెడ్డి పాలనలో ఎవరికీ నిద్రలేదని ఆరోపించారు. సీఎం చంద్రబాబుపై అక్రమ కేసులు పెట్టి కొండను తవ్వి ఎలుకను పట్టుకున్నట్లుగా వ్యవహరించారని మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి విమర్శలు చేశారు.అక్రమంగా చంద్రబాబును 53 రోజులు జైల్లో పెట్టారని అన్నారు. రూ.3000 వేల కోట్ల మోసం అంటూ.. 30 పైసలు కూడా బయట పెట్టలేకపోయారని ఎద్దేవా చేశారు. జగన్ రెడ్డి తన తప్పులను కప్పిపుచ్చుకోవడానికి ఎవరి మాన ప్రాణాలనైనా తీస్తారని ఆరోపించారు. నాడు పోలీసు వ్యవస్థను అడ్డం పెట్టుకుని చట్టాన్ని చుట్టంలా వాడుకున్నారని మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి విమర్శలు చేశారు. నేడు పచ్చకామెర్లోడికి లోకమంతా పచ్చగా కనిపించినట్లు బెంగళూరులో కూర్చుని జగన్ పచ్చి అబద్దాలు మాట్లాడుతున్నారని ఆరోపించారు. వరదబాధితులకు సాయం చేయకపోగా.. పిచ్చి ప్రేళాపనలు పేలుతున్నారని విమర్శించారు. చంద్రబాబు చొరవతోనే విరాళాలు ఇవ్వడానికి పలువురు ముందుకు వస్తున్నారని వివరించారు. భారీ వర్షాల సమయంలో యంత్రాంగం చురుగ్గా పనిచేస్తోందని మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి ప్రశంసించారు.కేంద్రమంత్రులు సైతం వచ్చి వరద ప్రభావిత ప్రాంతాలను పరిశీలించి, బాధితులను పరామర్శించి అండగా ఉంటామని ధైర్యం చెబుతున్నారని అన్నారు. అబద్దాలను నమ్ముకున్న వైసీపీకి భవిష్యత్ లేదని ఆక్షేపించారు. వైసీపీలో ఆ 11 సీట్లు కూడా పోయి జగన్ ఒక్కడే ఆ పార్టీలో మిగలడం ఖాయమని ఎద్దేవా చేశారు, చంద్రబాబు పాలనలో ప్రజలు సంతోషంగా ఉన్నారని.. తమ ప్రభుత్వం ఇచ్చిన ప్రతి హామీ అమలు చేస్తున్నామని మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు.

ఆత్మ రక్షణలో "మావో" దళాలు...

ఈ ఏడాది అన్ని ఎదురు దెబ్బలే..

150 వరకు కోల్పోయినా పార్టీ.!

వ్యూహం మారనున్నదా?





సాయిధ పోరాటం ద్వారానే నూతన ప్రజా స్వామిక, వ్యవసాయ విప్లవం సిద్ధిస్తుందనే సిద్ధాంతంతో ఏర్పడిన నక్సలైట్ వర్గాలన్ని ప్రస్తుతం దేశంలో ఎదురీదుతున్నాయని చెప్పవచ్చు. దేశంలో హిందుత్వ భావ జాల పార్టీ పాలన సాగడం, ఈ రెండు ఆలోచన విధానాలు వైరుధ్యంగా ఉండడడం ప్రధాన కారణం. దేశంలోనే అతి పెద్ద (ఎం ఎల్) పార్టీ అయినా మావోయిస్టు పార్టీ ముఖ్యంగా మేధో మదనం చెందుతున్నట్లు తెలుస్తుంది. కొత్తగా రిక్రూట్ లేక, మరో వైపు లోంగు భాట్లు, ఎంకౌంటర్లు, కోవర్ట్ ఆపరేషన్ లు ఇంఫార్మర్ల వలన ఇబ్బంది పడుతుంది. ఈ జనవరి నుంచి ఇప్పటివరకు 150 మంది నాయకులను, కార్యకర్తలను ఎన్కౌంటర్లలో కోల్పోయినట్లు హక్కుల సంఘాలు ఆరోపిస్తున్నాయి.ఈనెల 3 న ఛత్తీస్ ఘడ్ లోని దంతే వాడ జిల్లా ఆండ్రి గ్రామంలో జరిగిన ఎన్కౌంటర్ లో కేంద్ర కమిటీ సభ్యుడు మాచర్ల ఏసోబు (జగన్ ధాధ, రాణదేవ్)తో పాటు మరో 8 మంది నక్సలైట్లు చనిపోయారు. వీరి చితి మంటలు ఆరకముందే ఈ నెల 5న కొత్తగూడెం జిల్లా రఘునాథ్పాలం అటవీ ప్రాంతం కరుకుగూడెంలో జరిగిన మరో ఎన్కౌంటర్లో ఆరుగురిని పార్టీ కోల్పోయింది. వీరిలో కుసుమ జిల్లా (ఛత్తీస్ ఘడ్) చెందిన కుంజ లచ్చన్నతో పాటు అతని భార్య తలసి, రాము (ఆంధ్ర), కోసి, గంగాల్, దుర్గేశ్ లు (అందరూ ఛత్తీస్ ఘడ్ వారు) చనిపోయారు. జులై 25 గుండాల, ఏప్రిల్ 6 న ములుగు వెంకటాపూర్ లో జరిగిన ఎన్కౌంటర్ లలో విజయేందర్ (అశోక్) అన్నె సంతోష్ తో పాటు మరో ముగ్గురు నరణించినారు. ఈ ఎన్కౌంటర్ల మీద మొదటి నుంచి పౌర హక్కుల సంఘాలు అనుమానాలు వ్యక్తం చేస్తున్నాయి. కాగా ఈ మధ్యనే కోవర్ట్ పేరిట ఆగస్టు 21 న పల్లేపాటి రాధను మావోయిస్టు హత్య చేయడం చాలా చర్చ జరిగింది. దీనిపై చాల విమర్శలు వచ్చాయి. చివరికి తమ చిత్త శుద్ధి నిరూపించు కోవడానికి మావోయిస్టు పార్టీ ఆడియో రికార్డు విడుల చేయక తప్పలేదు.

1967లో నగ్జల్ భరీ గర్జన..

దేశంలో భారత కమ్యూనిస్టు పార్టీలో మొదటి సారి 1964లో చీలిక వచ్చి సీపీఐ ఎం ఏర్పడింది. మళ్ళీ చారు మజుందార్ నాయకత్వంలో 1967లో నగ్జల్ భరి ప్రాంత రైతాంగ పోరాటంలో ఉద్భవించింది నక్సలైట్ పార్టీ. పశ్చిమ బెంగాల్ రాష్ట్రంలోనీ డార్జిలింగ్ జిల్లా నగ్జల్ భరీ ప్రాంత రైతాంగ సమస్యల మీద సిపిఐ ఎం నుంచి చీలిక ఏర్పడి ఎమ్ఎల్ పార్టీగా అవతరించినది. సాయుధ పోరాటమే ఏకైక మార్గం అనే నినాదం అప్పుడే వచ్చింది. చారుమందార్ అప్పుడూ కేవలం డార్జిలింగ్ జిల్లా సిపిఐ ఎం కార్యదర్శి గానే ఉండేవారు ఆలాంటిది ఆయన దేశంలోనే సాయుధ పోరాటానికి శనా?రావం పూరించి ఉద్యమానికి కొత్త భాష్యం చెప్పారు. చైనాలో మావో నడిపిన ఉద్యమాన్ని ఆదర్శంగా తీసుకున్నారు. ఆ తదుపరి శ్రీకాకుళంకు విస్తరించి మహత్తర ఉద్యమంగా సాగింది. అక్కడ అణిచివేత, ఎన్కౌంటర్, లొంగుభాట్ల కారణంగా స్తబ్దత ఏర్పడింది. శ్రీకాకుళం ఉద్యమంలో ఎంతోమంది అమరులైనారు. ఈ ఉద్యమం మీద అనేక పుస్తకాలు వచ్చాయి. కొండపల్లి సీతరామయ్య, సత్యమూర్తి, చంద్ర పుల్లారెడ్డి, పైలా వాసుదేవరావు, కొల్ల వెంకయ్య, తరిమిల నాగిరెడ్డి, దేవుల పల్లి వేంకటేశ్వర రావూ తేజేశ్వర్ రావ్, తదితరుల నాయకత్వంలో ఉమ్మడి రాష్ట్రం మొత్తం ఉద్యమం విస్తరించింది.

తెలంగాణలో ప్రత్యేక పరిస్థితి...

తెలంగాణ ఉన్న భూస్వామ్య వ్యవస్థ ప్రత్యేక పరిస్థితుల దృష్ట్యా ఉద్యమం తొందరగా ఊపు అందుకున్నది. ముఖ్యంగా ఆర్ ఈ సి కేంద్రంగా రాడికల్ విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో సూరపనేని జనార్దన్, రాజ్ కుమార్, సంతోష్ రెడ్డి, ఆదిరెడ్డి, బండి యాదన్న, స్వర్ణక్క, గజ్జల గంగన్న, పున్నం చందర్, లింగమూర్తి, రామకృష్ణ, పులి అంజన్న, దామోదర్ రెడ్డి సుధాకర్ రెడ్డి, భాగ్యక్కా, గోపగాని ఐలయ్య అంకం బాబన్నల నాయకత్వంలో ఆర్.ఎస్.యు బలపడింది. (1974లో ఏర్పడిన రాడికల్ సంఘం ఈ ఏడాది 2024కు 50 ఏళ్లు నింపుకున్నది). గ్రామాలకు తరాలన్ది కార్యక్రమంలో ఉద్యమము ఉప్పెన లాగ ఎగిసిపడింది. జగిత్యాల జైత్రయత్రతో రైతాంగ ఉద్యమం తార స్థాయికి చేరున్నది. ఆ పరిస్థితుల్లో రాష్ట్రంలో పీపుల్స్ వార్ (మావోయిస్టు) జనశక్తి, ప్రజాపంత, ప్రతిఘటన, ప్రజా ప్రతిఘటన, వీరన్నకు చెందిన సాయిధ దళాలు పనిచేస్తుండేవి. వీటిలో ఒక మావోయిస్టు పార్టీ తప్పా అన్ని ఆత్మ రక్షణ దళాలు అంటే మావోయిస్టు పార్టీ మాత్రం విముక్తి దలాలుగా ప్రకటించింది. తదుపరి కాలంలో పీపుల్స్ వార్ మినహా అన్ని పార్టీలు దళాలను రద్దు చేసుకున్నట్లు తెలుస్తుంది. ఎందుకటే ఆ పార్టీ దళాల కదిలకలు ఎక్కడా కనిపించడం లేదు. లింగన్న ఎన్కౌంటర్ తదుపరి ప్రజాపంతా దళాల ఉనికి కనిపించడం లేదు. సి పి భాట పేరిట మరి ఒక దళం ఏర్పడ్డా ఎన్కౌంటర్ లో అది మొత్తం తుడ్చు కొట్టుక పోయింది అయితే దళాల నిర్మాణమే రహస్యం కాబట్టి అన్నా ఆశ్చర్యం లేదు. కాగా సిరిసిల్ల (కృష్ణయ్య – జనశక్తి),ఇల్లందు (చాపల ఎర్రయ్య, గుమ్మడి నర్సయ్య – ప్రజా పంథా) స్థానాలను ఎం ఎల్ ఏ గా గెలిపించుకునే స్థాయిలో అప్పుడు ఉద్యమం సాగింది. తదుపరి ప్రజాపంతలో కూడా మూడు చీలికలు వచ్చి బలహీన పడింది. అయితే మొదటి నుంచి ఎన్నికలను బహిష్కరించినా పీపుల్స్ వార్, సాయుధ పోరాటాన్ని మార్గంగా ఎంచుకున్నది. కాగా భవిషత్ నిర్ఘాందాన్ని ముందే ఊహించిన కొండపల్లి సీతారామయ్య తన దళాలను కొన్నింటిని దండకారణ్యం పైపు మళ్లించారు. ఈ దళాలు అబుజ్ మడ్ తో పాటు దేశంలో అన్ని ప్రాంతాలకు (కొన్ని రాష్ట్రాలు మినహా) విస్తరించింది. సమాంతరంగా జనతన సర్కార్ నడిపే స్థాయికి వెళ్ళింది.అయితే కేంద్ర బి జే పి ప్రభుత్వం మావోయిస్టు పార్టీ నిర్మూలన లక్ష్యంగా పనిచేస్తున్నట్లు కేంద్ర హెూం శాఖ మంత్రి అమిషత్ షా ప్రకటించారు. ఈ మేరకు కార్యాచరణ ప్రణాళికను చేపట్టింది. కేంద్ర బలగాలు అబుజ్ మడ్ ను జల్లాడ పడుతున్నాయి. ఆదివాసీ పల్లల మీద నిర్బంధం కొనసాగుతుంది. ఇందుకోసం 2 లక్షల మంది సాయుధ బలగాలు పనిచేస్తున్నట్లు హక్కుల సంఘాలు ఆరోపిస్తున్నాయి. అయితే 4 వేల మంది అదనపు బలగాలను ఛత్తీస్ ఘడ్ కు పంపిస్తున్నట్లు అమిత్ షా ప్రకటించడం గమనార్హం. అంతే కాకుండా వచ్చే మార్చి 2026 వరకు మావోయిస్ట్ సమస్యను అణిచి వేస్తామని అధికారికంగా ప్రకటించారు. అందుకే దండకారణ్యం నుంచి కొన్ని దళాలను తిరిగి తెలంగాణకు పంపినట్లు తెలుస్తుంది. కాగా ఇక్కడ పోలీస్ లు, ఇన్ఫార్మర్ల సహాయంతో దళాలను హత్య చేస్తున్నట్లు మావోయిస్టు రాష్ట్ర కమిటీ ఆరోపిస్తున్నది.

పార్టీలు, ప్రజా సంఘాల ఖండన..

కరకుగూడెం ఎన్కౌంటర్ ను ప్రజా సంఘాలతో పాటు సి పీ ఐ శాసనసభ్యుడు కుణంనేని సాంబశివ రావు ఘాటుగా ఖండించడం గమనార్హం. న్యూ డెమోక్రసీకి చెందిన నాయకులు సాదినేని వేంకటేశ్వర రావు, మాస్ లైన్ రంగా రావు ఖండించారు. సాంబశివరావు ఘాటుగానే స్పందించి అమిత్ షా మీదా విమర్శలు గుప్పించారు. అయితే తీవ్ర నిర్బంధం ఎన్కౌంటర్ లు, లోంగు బాట్లు, కోవర్ట్ లు, అనారోగ్యం లాంటి సమస్యలు పార్టీని వెన్నాడుతున్నాయి. ఈ సమస్యల నుంచి బయటపడి నిలదొక్కు కునేందుకు పార్టీ వ్యూహం ఏమిటో? వేచి చూడాలి. రహస్య పార్టీ కాబట్టి అన్నిగొప్పగానే ఉంటాయి.

పోతుల పరంధాం కుమార్
సీనియర్ జర్నలిస్టు
9705346713

వరద ముప్పు ప్రాంతాలలో పునరుద్ధరణ పనులు చేపట్టాలి

సూర్యాపేట జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్

నీలగిరి వార్త ప్రతినిధి సూర్యాపేట జిల్లా కలెక్టరేట్:

తుఫాన్ ప్రభావంతో సంభవించిన వరద ఉప్పు ప్రాంతాల్లో జిల్లా అధికారులు క్షేత్రస్థాయిలో సందర్శించి పునరుద్ధరణ పనులను యుద్ధ ప్రాతిపదికన చేపట్టాలని జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవర్ అన్నారు. సోమవారం కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్ బిఎస్ లతతో కలిసి కలెక్టర్ ప్రజవాణిలో ప్రజల నుండి అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో అతి భారీ వర్షం నమోదు కావటంతో అధికారులు అందరు అప్రమత్తత అవ్వటంతో పెద్ద ప్రమాదం నుండి బయటపడినామని వరదతో తెగిపోయిన కాలువ కట్టలు, చెరువులు, దెబ్బ తిన్న రోడ్లు, కరెంట్ స్తంబాలు, ట్రాన్సపార్మార్లకు మరమ్మతులు చేపట్టాలని అన్నారు. అధికారులు వరదతో మునిగిన పంట పొలాలు, మరణించిన పశువులపై, కూలిన ఇండ్ల పై నివేదికలు అందించాలని తదుపరి ప్రభుత్వం ప్రజలకు నష్ట పరిహారం అందిస్తుందని అన్నారు. సంక్షేమ హాస్టల్స్, రెసిడెన్సియల్ పాఠశాలలకు కేటాయించిన ప్రత్యేక అధికారులు సందర్శించి సీజనల్ వ్యాధులు వ్యాపించకుండా పరిసరాలు పరిశుభ్రంగా ఉంచేలా శానిటేషన్ చేపించాలని సూచించారు. హాస్టల్స్ కి, పాఠశాలలకి సంబంధించి నివేదికలు అందజేయాలనీ ఆదేశించారు. మహాత్మ జ్యోతి బాపూలే ప్రజా భవన్ నుండి వచ్చే రాష్ట్ర స్థాయి ప్రజావాణి దరఖాస్తులు, జిల్లా ప్రజావాణి లో వచ్చిన దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలని అధికారులకు సూచించారు. హైదరాబాద్ లోని మహాత్మా జ్యోతి బాపూలే ప్రజాభవన్ లో జరిగే ప్రజావాణి కార్యక్రమం మంగళవారం తేది 10-9-2024 ను బుధవారం తేది 11-9-2024 కి వాయిదా వేయటం జరిగిందని ప్రజలు ఈ విషయాన్ని గమనించి బుధవారం ప్రజావాణికి వెళ్లాలని సూచించారు. కలెక్టరేట్ సిబ్బంది అందరు తప్పకుండా బయోమెట్రిక్ ద్వారానే హాజరు నమోదు చేసుకోవాలని లేనిచో చర్యలు తీసుకోవటం జరుగుతుందని ప్రతి నెల పూర్తి అవ్వగానే సంబంధిత జిల్లా అధికారులకు కార్యాలయ సిబ్బంది హాజరు వివరాలు అందజేయాలనీ అన్నారు. జాతీయ స్థాయి లో అందించే 9 రకాల పంచాయతీ రాజ్ అవార్డులకు గ్రామ పంచాయతీ లు దరఖాస్తు చేయాలని పంచాయతీ అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో జడ్పీ సిఈఓ అప్పారావు, డిఎఫ్ఓ సతీష్ కుమార్, డిఈఓ అశోక్, జిల్లా వైద్యాధికారి డాక్టర్ కోటాచలం, పాల్గొన్నారు.

Printed, Published and Owned by GUNTOJU VISHNUMURTHY, Printed at V.M PRINTERS Plot.no.108, shivashakar colony, kuntloor (vill) Abdullapurmet(md) Dist. Rangareddy Telangana, Published at V.M PUBLCATIONS Plot.no.108, shivashakar colony, kuntloor (vill) Abdullapurmet(md), Dist.Rangareddy, Telangana state pin : 501505. Editor : GUNTOJU VISHNUMURTHY, RNI NO. APTEL/31957/2009, cell no.9676549223

NEELAGIRI VARTHA TELUGU DAILY neelagirivartha@gmail.com

నీలగిరి వార్త

తెలుగు దిన పత్రిక

మన కోసం మన వార్త

తెలంగాణ ఉమ్మడి జిల్లాలు

మంగళవారం 10-09-2024

05

రాష్ట్రస్థాయి రోప్ స్కిప్పింగ్ పోటీలకు ఏపీ మోడల్ స్కూల్ విద్యార్థిని ఎంపిక

నీలగిరి వార్త పెద్ద దోర్నాల

ప్రకాశం జిల్లా పెద్ద దోర్నాల మండలం వై.చెర్లోపల్లి గ్రామం, మోట్ల మల్లికార్జునపురం వద్దగల ఏపీ మోడల్ స్కూల్ విద్యార్థిని దూదేకుల. ఖాజాబీ రాష్ట్రస్థాయి రోప్ స్కిప్పింగ్ పోటీలకు ఎంపికైనట్లు ఏపీ మోడల్ స్కూల్ ప్రధానోపాధ్యాయుడు. నాదెండ్ల. ఆంజనేయులు తెలిపారు. రోప్ స్కిప్పింగ్ పోటీలో ఎన్నికైన దూదేకుల.ఖాజాబీకి ఫిజికల్ డైరెక్టర్ సిద్దయ్య,పాఠశాల సిబ్బంది అభినందనలు తెలిపారు. జరగబోవు రోప్ స్కిప్పింగ్ పోటీలలో పాల్గొని పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలని, విద్యార్థిని ఖాజాబీకి సూచనలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఏపీ మోడల్ స్కూల్ ప్రధానోపాధ్యాయుడు నాదెండ్ల. ఆంజనేయులు,ఫిజికల్ డైరెక్టర్ సిద్దయ్య, తెలుగు ఉపాధ్యాయిని డి.మంగమ్మ,ఏపీ మోడల్ స్కూల్ ఉపాధ్యాయులు,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

పెట్రోల్ పంప్ బాయ్ నిజాయితీని అభినందించిన సిఐ.సిహెచ్. ప్రభాకర్ రావు

పెద్ద దోర్నాల నీలగిరి వార్త.

పెద్ద దోర్నాల పెట్రోల్ పంప్ బాయ్ నిజాయితీకి ఎర్రగొండపాలెం సి ఐ. సిహెచ్. ప్రభాకర్ రావు అభినందించారు. మధ్యప్రదేశ్ కు చెందిన వికాస్ సాహు అతను శ్రీశైలం మల్లికార్జున స్వామి దర్శించుకోని, తిరుగుప్రయాణంలో తన బ్యాగ్ పెద్ద దోర్నాల పెట్రోల్ బంకు వద్ద తన కారుకు పెట్రోలు కొట్టించుకునే సమయంలో మర్చిపోయి వెళ్లి నట్లు, వికాస్ సాహూ బ్యాగ్ నందు మొబైల్ తన ఏటీఎం, ఐడెంటి కార్డులు, ఉన్నట్లు బ్యాగును గమనించిన పెట్రోల్ బంకు నందు పనిచేస్తున్న వెంకటేష్ గమనించి పెద్దోర్నాల పోలీస్ స్టేషన్ నందు ఉన్న ఎర్రగొండపాలెం సి.ఐ.సిహెచ్. ప్రభాకర్ రావుకు అందించ గా, సి ఐ.సిహెచ్. ప్రభాకర్రావు వెంకటేష్ నిజాయితీ కి మెచ్చుకొని అభినందించారు.మధ్యప్రదేశ్ కు చెందిన వికాస్ సాహు కు ఫోన్ చేసి మాట్లాడి, అడ్రస్ తెలుసుకుని వికాస్ సాహు కు కొరియా ద్వారా పంపుటకు చర్యలు తీసుకున్నారు.

ఘనంగా గణనాథుని నిమజ్జనం

ఎమ్మిగనూరు నీలగిరి వార్త (09 సెప్టెంబర్)

ఎమ్మిగనూరు పట్టణంలోని వివర్స్ కాలనీ గ్రౌండ్ నందు ఫ్రెండ్స్ వినాయక మిత్ర మండలి ఆధ్వర్యంలో పర్యావరణహితంగా 13 అడుగుల వినాయకుని విగ్రహాన్ని మూడు రోజుల క్రితం ప్రతిష్టించి గత మూడు రోజులుగా భక్తిశ్రద్ధలతో ప్రత్యేకంగా పూజలు నిర్వహించి మూడవరోజు పిల్లాపాపలతో పెద్దలందరూ కలసి సామూహికంగా భోజనాలు నిర్వహించి వినాయకుడు సేవలో భక్తి పారవశంతో ఆ దేవాదిదేవుని చల్లని దీవెనలు తమ కుటుంబాలపై మరియు ప్రజలందరిపై ఉండాలని మొక్కుకొని పట్టణం గుండా ఊరేగింపుగా బయలుదేరి ఫ్రెండ్స్ వినాయక మిత్రమండలి ఆధ్వర్యంలో ఘనంగా నిమజ్జనం నిర్వహించారు ఈ కార్యక్రమంలో అజయ్, మారుతి,చిన్న పులికొండ, మూర్తి, భాస్కర్,కోళ్ల వెంకటేష్, యువరాజ్,జతిన్, ఉమేష్, రాహుల్,ఆసిఫ్, మరియు మహిళలు, మండలి సభ్యులు పాల్గొన్నారు.

ఎయిడ్స్ పై విద్యార్థులకు అవగాహన సదస్సు.

పెద్ద దోర్నాల నీలగిరి వార్త

ఎయిడ్స్ పై అవగాహన కార్యక్రమం స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎయిడ్స్ కంట్రోల్ సొసైటీ మేరకు,(హెచ్ ఓ సి) ఎయిడ్స్ నియంత్రణ అవగాహన సదస్సును విద్యార్థులకు నిర్వహించడం సోమవారం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న డాక్టర్,కందుల.శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థిని విద్యార్థులకు ఎయిడ్స్ నివారణ గురించి వివరించారు.ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ సావిత్రి మాట్లాడుతూ విద్యార్థిని విద్యార్థులకు ఎయిడ్స్ నియంత్రణపై పలు సూచనలు ఇచ్చారు.ఈ కార్యక్రమంలో అధ్యాపకులు డాక్టర్, కె,విజయబాబు, ఎస్.కె.అక్రమ్, ఎన్.జయసింహ, జి.రమేష్,అధ్యాపకులు అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

ప్రపంచంలో అత్యధిక సభ్యత్వం ఉన్న పార్టీ బీజేపీ

- ప్రతి ఒక్కరినీ కలిసి బీజేపీ లో సభ్యత్వం చేయమని అడగాలి
- ఆదిలాబాద్ ఎంపీ గొడం నగేష్
- సభ్యత్వంలో రాష్ట్రంలో కామారెడ్డి మొదటి స్థానంలో ఉండాలి
- కామారెడ్డి శాసన సభ్యులు కాటిపల్లి వెంకట రమణ రెడ్డి

భరత్, నరేందర్, ప్రవీణ్, సురేష్, అనిత పాల్గొన్నారు.

కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:

కామారెడ్డి జిల్లాలో బీజేపీ సభ్యత్వ నమోదు ప్రారంభోత్సవం కార్యక్రమము బీజేపీ జిల్లా అధ్యక్షురాలు అరుణా తార అధ్యక్షతన జిల్లా కేంద్రంలోని సుభాష్ రోడ్డులో నిర్వహించడం జరిగింది.కార్యక్రమంలో బీజేపీ పార్టీ సభ్యత్వం పై ప్రతిజ్ఞ చేయటం జరిగింది. ఈ సందర్భంగా కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఆదిలాబాద్ ఎంపీ గోడం నగేష్ మాట్లాడుతూ ప్రపంచంలో అత్యధిక సభ్యత్వం ఉన్న పార్టీ బీజేపీ అని 2014 లో మొదటి స్థానానికి చేరిందని ఇప్పటికీ అదే రికార్డు కొనసాగిస్తుందని అన్నారు. బీజేపీ కార్యకర్త తన బూత్ పరిధిలో ప్రతి ఒక్కరినీ కలిసి బీజేపీలో సభ్యత్వం చేయమని అడగాలనీ అన్నారు. కామారెడ్డి శాసన సభ్యులు కాటిపల్లి వెంకట రమణ రెడ్డి మాట్లాడుతూ సభ్యత్వంలో రాష్ట్రంలో కామారెడ్డి మొదటి స్థానంలో ఉండాలనీ సూచించారు. కామారెడ్డి నియోజకవర్గం దేశంలోనే అన్ని నియోజకవర్గ లో మొదటి స్థానంలో ఉండాలనీ అన్నారు. ప్రతి బూత్ కి 200 చొప్పున ప్రతి కార్యకర్త లక్ష్యం పెట్టుకోవాలని అన్నారు.

ఈ కార్యక్రమంలో జహీరాబాద్ మాజీ ఎంపీ బీబీ పాటిల్, బీజేపీ సీనియర్ నాయకులు మురళీధర్ గౌడ్, రంజిత్ మోహన్, చిన్న రాజులు, రాంరెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శులు నరేందర్ రెడ్డి, రవీందర్ రావు, జిల్లా ఉపాధ్యక్షుడు విపుల్, అసెంబ్లీ కన్వీనర్ లక్ష్మ రెడ్డి, లింగారావ్ నాయకులు శ్రీకాంత్,

పెద్ద దోర్నాల నీలగిరి వార్త.:

ఘనంగా వినాయక చవితి

వినాయక చవితి పండుగలలో భారతీయు లకు పండుగలలో అతి ముఖ్యమైన పండుగ వినాయక చవితి.పార్వతీ పరమేశ్వరుల కుమారుడైన వినాయకుడుపుట్టినరోజు వినాయక చవితిగా జరుపుకుంటారు. భాద్రపద మాసం శుక్ల చతుర్దశి మధ్యాహ్నము శుభ సమయం హస్త నక్షత్రం రోజున చవితి ఉత్సవాలు ప్రారంభమవుతాయి. ఈ వినాయక చవితి పండుగ వేడుకలు పెద్ద దోర్నాల మండలం లో దోర్నాల గ్రామంలో శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి దేవస్థానం నందు, గణేష్ నగర్‌లో, అయిన ముక్కల గ్రామములో లక్ష్మీ గణపతి దేవాలయమునందు, రామాలయం నందు,బీసీ కాలనీలో,ఆంజనేయ స్వామి బజారులో,కటపరాజు పల్లె, య డవల్లి,చిన్న దోర్నాల, చిన్న గుడిపాడు,వై చెర్లోపల్లి,నల్లగుంట్ల,కొత్తూరు,చింతల అగ్రహారం,రామచంద్ర కోట,పెద్ద బొమ్మలాపురం, జమ్మి దోర్నాల, హసన్ బాధ, తిమ్మాపురం, తదితర గ్రామాలలో మండపాలు ఏర్పాటు చేసి మండపాలలోవినాయక స్వామి విగ్రహాలను ఏర్పాటు చేసి,ఘనంగాపూజలు నిర్వహించారు. అయిన ముక్కుల గ్రామంలో లక్ష్మీ గణపతి దేవాలయానికి రంగురంగుల విద్యుత్ దీపాలతోఅలంకరించి,అరటి, మామిడి తోరణాలతో,రకరకాలుగా అలంకరించారు.ఏర్పాటుచేసిన వినాయకుని విగ్రహాలకు ఆలయ పూజారి కాకర్ల. లక్ష్మీప్రసాద్ శర్మ వేద మంత్రాలతోప్రత్యేక పూజలు నిర్వహించారు.ప్రజలందరూ సుఖశాంతులతో, పైరు పంటలు బాగా పండాలని గణనాథుని ప్రజలు వేడుకున్నారు. భక్తులు భక్తిశ్రద్ధలతో వినాయకుని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు పిల్లలు తదితరులు పాల్గొన్నారు.అనంతరము తీర్థ ప్రసాదములు వితరణచేశారు.

వర్షానికి కొట్టుకుపోయిన గంటవునపల్లె బ్రిడ్జిని (సప్టా)ను పరిశీలించిన డి.ఈ.సుబ్బారెడ్డి

పెద్ద దోర్నాల నీలగిరి వార్త

పెద్ద దోర్నాల మండలం ఇటీవల కురిసిన వర్షానికి గంటవాని పల్లె బ్రిడ్జి సగం భాగము కొట్టుకపోయింది. గంటవాని పల్లె గ్రామానికి వెళ్లాలంటే ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారు,ఈ విషయాన్ని వెంటనే గంటవాని పల్లె గ్రామ సర్పంచి రమాదేవి/ వెంకటేశ్వర్ రెడ్డి అధికార దృష్టికి తీసుకువెళ్లగా,స్పందించిన అధికా రీ, డి ఈ.సుబ్బారెడ్డి వెంటనే సోమరము గంటవాని పల్లె బ్రిడ్జిని గంటవాని పల్లె గ్రామ సర్పంచ్ రమాదేవి, వెంకటేశ్వర్ రెడ్డి,గ్రామ ప్రజలుకలిసి పరిశీలించారు. బ్రిడ్జి లేకపోతే పిల్లలు,పెద్ద లు, వాహనాలు రాకపోకలు ఆగిపోతున్నాయని. మేము అనేక బాధలు పడుతున్నామని అధికారికి విన్నవించుకున్నారు. స్పందించిన డి ఈ.సుబ్బారెడ్డి మాట్లాడుతూ ఈ విషయాన్ని వెంటనే ఉన్నత అధికారుల దృష్టికి తీసుకువెళ్లి బ్రిడ్జిని మంజూర చేస్తామని గంటలపల్లె ప్రజలకు హామీ ఇచ్చారు .

ఘనంగా గణనాథుని నిమజ్జనం శ్రీశైలం

పెద్ద దోర్నాల నీలగిరి వార్త సెప్టెంబర్ 9.

పెద్ద దోర్నాలమండలం అయిన ముక్కల గ్రామం బీసీ కాలనీలో విద్యార్థుల విద్యార్థుల ఆధ్వర్యంలో పది అడుగుల వినాయక విగ్రహాన్ని మూడు రోజుల క్రితం ప్రతిష్టించి గత మూడు రోజులుగా భక్తిశ్రద్ధలతో ప్రత్యేకంగా ఆలయ పూజారి కాకర్ల.లక్ష్మీ ప్రసాద్ శర్మ వేదమంత్రాలతో ప్రత్యేక పూజలు నిర్వహిం చి, మూడవరోజు సోమవారము పిల్లాపాపలతో,పెద్దలందరూ కలిసి సామూహికముగా భోజనాలు నిర్వహించి,వినాయకుడు సేవలో భక్తి పరవశంతో ఆదిదేవుని చల్లని దీవెనలు తమ కుటుంబం పై, మరియు ప్రజలందరిపై ఉండాలని మొక్కుకున్నారు. అయిన ముక్కల గ్రామంలోని పురవీధులలో రంగురంగు ల విద్యుత్ బల్బులతో,అంగరంగ వైభవంగా తప్పెట్లు, తాళ మేళాలతో, బాన సంచాలు కాల్చుకుంటూ, అంగరంగ వైభవంగా బ్రహ్మోత్సవం నిర్వహించారు. అనంతరము ట్రాక్టర్ పై శ్రీశైలం తలరవెల్లి ఘనంగా గంగలో నిమజ్జనం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో విద్యార్థిని విద్యార్థులు,గ్రామ ప్రజలు గులాము సల్లుకుంటూ నిత్యం చేసుకుంటూ ఘనంగా ఉత్సవం నిర్వహించారు.

"ప్రజావాణి"ఫిర్యాదులపై అధికారులు ప్రత్యేక చొరవ చూపాలి అది మన కర్తవ్యం

- జిల్లా కలెక్టర్ ఎం.మను చౌదరి

నీలగిరి -సిద్దిపేట జిల్లా ప్రతినిధి:
సిద్దిపేట జిల్లా సమీకృత కార్యాలయ సముదాయంలోని సమావేశ మందిరంలో సోమవారంనాడు ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా జిల్లా అదనపు కలెక్టర్లు గరిమా అగ్రవాల్, శ్రీనివాస్ రెడ్డి తో కలిసి అర్జిదారుల నుండి జిల్లా కలెక్టర్ ఎం.మను చౌదరి ఫిర్యాదులను స్వీకరించారు.ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ...జిల్లా నలుమూలల నుండి తమ సమస్యలు నేరుగా విన్నవించి పరిష్కరిం చుకోవడానికి అర్జిదారులు ఎంతో ఆశతో కార్యలయంకి వస్తారని వారందరికీ న్యాయం చేయడం అధికారులుగా మన కర్తవ్యం అని జిల్లా అధికారులకు తెలిపారు. అర్జిదారుల నుండి తీసుకున్న ఫిర్యా దులు త్వరగా పరిష్కరించి నివేదిక అందించాలి.అర్జిదారులకు ప్రజా వాణి కార్యక్రమం పైన నమ్మకం పెరిగిందని క్రమక్రమంగా అర్జిదా రుల సంఖ్య పెరుగుతుండడంతో అధికారులు ఎంతో ఉత్సాహం తో పనిచేయ్యాలన్నారు. భూ సంబంధిత, రెండు పడక గదుల ఇండ్లు, ఆసరా పింఛన్లు మరియు ఇతరత్రా మొత్తం కలపి 33 దరఖాస్తులు అందాయని తెలిపారు.ఇట్టి కార్యక్రమంలో డిఆర్ఓ నాగ రాజమ్మ జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

సభ్యత్వ నమోదుకు సకల జనుల స్పందన

జహీరాబాద్ నీలగిరి వార్త 09:
జహీరాబాద్ పట్టణంలోని శాంతినగర్లో బీజేపీ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని జహీరాబాద్ పార్టీ పట్టణ ఉపాధ్యక్షుడు అప్పం శ్రావణ్ కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించారు. సోమవారం నిర్వహించిన బీజేపీ సభ్యత్వ నమోదుకు సకల జనుల నుంచి అనూహ్య స్పందన లభించిందని శ్రావణ్ కుమార్ తెలిపారు. కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం జహీరాబాద్ లో చేస్తున్న అభివృద్ధి ప్రతి ఒక్కరూ గుర్తిస్తు న్నారు అని తెలిపారు. అందుకే అందరు సభ్యత్వం నమోదు చేసుకుం టున్నారు అని వెల్లడించారు. భారతీయ జనతా పార్టీ కుటుంబ సభ్యులుగా అవుతున్న అందరికీ ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వంశీ సూర్య, జగదీష్ సాగర్, ఫణేంద్ర చారి, అన్వేష్, సంజీవ్ కుమార్, మహేష్, వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

మంత్రి పొన్నం ప్రభాకర్ తండ్రి వర్ధంతి కార్యక్రమం పాల్గొన్న ఎంపీ సురేష్ కుమార్ షేట్కార్

జహీరాబాద్ నీలగిరి వార్త 09:
కరీంనగర్ జిల్లా మున్సిపల్లో జరిగినమంత్రి పొన్నం ప్రభాకర్ తండ్రి సత్యగౌడ్ వర్ధంతి కార్యక్రమంలో జహీరాబాద్ ఎంపీ సురేష్ కుమార్ షేట్కార్ పాల్గొని వారి ఫోటోసమాధికిపులువేసినివాళులు అర్పించారు.

రగ్గులు పంపిణీ

తిరుమలాయపాలెం/సెప్టెంబర్ 09/నీలగిరి వార్త:
ఇటీవల కురిసిన భారీ వర్షాలకు రాకాసి తండా గ్రామం పూర్తిగా వరద ఉధృతిలో సర్వం కోల్పోయిన గ్రామస్తులకు ఎదులాపురం రితిక్ ప్యారడై అపార్ట్మెంట్స్ ఆధ్వర్యంలో ఎన్నారై మాకన బోయిన హరినాథ్ సందీప్ ముత రాశి మురళీధర్ వాగ్దేవి సౌమ్య దంపతులు వడ్డీ మోహన్ ప్రసాద్ ఆధ్వర్యంలో రితిక్ పారడైజ్ అపార్ట్మెంట్స్ వారి సమైక్యంగా రాకాసి తండా వరద బాధితులకు రగ్గులు నిత్యం వాడుకునే వస్తువులు సోమవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వడ్డీ మోహన్ ప్రసాద్ మాట్లాడుతూ ఇటీవల కురిసిన భారీ వర్షాలకు రాకాసి తండా గ్రామ ప్రజలు తీవ్రంగా నష్టపోయారని తెలుసుకొని 72 కుటుంబాలకు రగ్గులు నిత్యం వాడే వస్తువులు పంపిణీ చేయడం అదృష్టంగా భావిస్తున్నామని అన్నారు. రాకాసి తండా ప్రజలు ధైర్యంగా ఉండాలని వారి ఆదుకోవడానికి వ్యాపారస్తులు ప్రభుత్వ ఉద్యోగులు స్వచ్ఛంద సంస్థలు ఎన్నారైలు ముందుకు రావాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో షేక్ సిలార్ సాహెబ్ ఎంపీఓ సూర్యనారాయణ పంచాయతీ కార్యదర్శి అనూష బానోత్ బాలాజీ నాయక్ రమేష్ జూనియర్ అసిస్టెంట్ షేక్ అజిజ్ మాజీ ఎంపీటీసీ పులుగుజ్జు వెంకటేశ్వర్లు పులుగుజ్జు మహేష్ మకనబోయిన వెంకటరమణ సుహాసిని తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా కాళోజి నారాయణ రావు జయంతి వేడుకలు

జహీరాబాద్ నీలగిరి వార్త 09:
జహీరాబాద్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఘనంగా తెలంగాణ భాషా దినోత్సవం ప్రిన్సిపాల్ డాక్టర్ అస్లాం ఫారోఖీ ఆధ్వర్యంలో కాళోజి నారాయణ రావు జయంతి వేడుకలు, తెలంగాణ భాషా దినోత్సవం ను ఘనంగా నిర్వహించారు. ఈ సమావేశనికి ముఖ్య అతిథిగా విశ్రాంత అధ్యాపకులు మర్పల్లి అశోక్ హాజరై మాట్లాడుతూ తెలంగాణ ప్రాంతానికి కాళోజి చేసిన సేవలు వివరిస్తూ భాషభివృద్ధి జరిగినప్పుడే సమాజభివృద్ధి జరుగుతుంది అని, అక్కడక్కడా కాళోజి కవిత ఖండికలు " అన్నపురాశులు ఒకచోట, ఆకలి మంటలు ఇంకోకచోట " అంటూ కాళోజి అంటరాంగాన్ని ఆవిష్కరిం చారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ అస్లాం ఫారోఖీ మాట్లాడు తూ 1968-69 ప్రత్యేక తెలంగాణ ఉద్యమానికి కాళోజి రాజకీయంగా చేసిన ఉద్యమాలను కొనియాడారు. "నా గొడవ" అనే కవిత సంపుటి ద్వారా ప్రజలలో చైతన్యం కల్పిం చారాని కొనియాడారు.ఈ సమావేశంలో తెలుగు శాఖ

విభాగదిపతి డాక్టర్ లచ్చయ్య, డాక్టర్ నరహరి మూర్తి, డాక్టర్ సురేందర్, ఎస్.రాములు, ముజఫర్ అలీ, జగన్ మోహన్ బాలాజీ, ప్రీతీ, పోలీస్ ప్రవీణ్, తన్వీర్, మస్రత్, దేవి, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

విశ్వకర్మ మండల సంఘం అధ్యక్షులుగా రవీందర్ ఏకగ్రీవ ఎన్నిక

నీలగిరి - సిద్దిపేట జిల్లా ప్రతినిధి:
సిద్దిపేట జిల్లా కోహెడ మండల కేంద్రంలో విశ్వకర్మ మండల సంఘం ఆధ్వర్యంలో సోమవారంనాడు అన్ని గ్రామాల నుండి విశ్వకర్మ సంఘాలు హాజరై నూతనంగా అధ్యక్షులు మరియు కార్యవర్గ సభ్యులను ఏకగ్రీవంగా ఎన్ను కున్నారు. ఎన్నికల పర్యవేక్షకులు సిద్దిపేట జిల్లా అధ్యక్షులు నరసింహ చారి రాష్ట్ర సహాయ కార్యదర్శి కొత్తపల్లి సత్య నారాయణ.గౌరవ అధ్యక్షులుగా రేవోజు సదానందం చారి, అధ్యక్షులుగా గూడూరి రవీందర్ చారి, ప్రధాన కార్యదర్శిగా

రేవోజు శంకర్ ఉపాధ్యక్షులుగా పుల్లూరి నవీన్ కుమార్, మిట్టపల్లి జనార్ధన్ చారి, కోశాధికారి తిప్పారపు నాగరాజు, సహాయక కార్యదర్శి ఎర్రోజు విష్ణు చారి, అధికార ప్రతినిధి పెందోట ప్రభాకర చారి, ముఖ్య సలహాదారులు మీర్జాపురం సంపత్ చారి,పెందోట విష్ణుమూర్తి,మండల నాయకులు రేవోజు రాజమౌళి, మిట్టపల్లి మహేందర్ వనపర్తి మల్లేశం, సత్యం, శ్రీనివాస్, ఉల్లెంగల లింగాచారి, లక్ష్మీనారాయణ, నరేష్, తిప్పారపు రాములు, నరసింహ స్వామి, రేవోజు లక్ష్మీ నారాయణ రాజలింగం, శ్రీనివాస్, శ్రీనివాస్, రవీంద్ర చారి, గోపాల్ చారి, మహేంద్ర చారి, నరసింహ చారి, వెంకటే శ్వర్లు, తాటోజు యాదగిరి, బైరోజు రాజు, శ్రీమంతుల సత్యనారాయణ, బండోజు శంకర్, పుల్లూరి వైకుంఠం, అలువోజు మహేందర్, సిహెచ్ రాజయ్య ఎన్నికయ్యారు.

ఫార్మా కంపెనీలతో రైతులకు అన్యాయం చెయ్యొద్దు

- కలెక్టరేట్ కార్యాలయం ముందు రైతులతో కలిసి ధర్నా..

- ఎమ్మెల్యే మాణిక్ రావు, డీసీఎంఎస్ చైర్మన్ శివ కుమార్

జహీరాబాద్ నీలగిరి వార్త 09:
సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ నియోజకవర్గం పరిధిలోని న్యాల్కల్ మండలంలో ఏర్పాటు చేస్తున్న ఫార్మా కంపెనీ వల్ల మూడు గ్రామాలకు కలుషితం అవుతాయని ఫార్మా కంపెనీ ఏర్పాటుని నిరసిస్తూ జహీరాబాద్ శాసనసభ్యులు కొణింటి మాణిక్ రావు, డిసిఎంఎస్ చైర్మన్ శివ కుమార్ మరియు గ్రామాలకు చెందిన రైతులతో కలిసి సంగారెడ్డి జిల్లా కేంద్రం లో గల కలెక్టరేట్ కార్యాలయం ముందు పెద్ద ఎత్తున ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మరియు డిసిఎం ఎస్ చైర్మన్ మాట్లాడుతూ న్యాల్కల్ మండలంలోని 2003

ఎకరాలలో ఫార్మా కంపెనీ ఏర్పాటు చేయడానికి ప్రభుత్వం నిర్ణయం తీసుకోవడంతో ఆ మండలంలోని మూడు గ్రామాల ప్రజలకు నష్టం వాటిల్లుతుందని పేర్కొన్నారు. రైతులకు వ్యవ సాయం తప్ప మరో జీవనోపాధి తెలవదని, ఉన్న ఊరును తమ తల్లి లాంటి భూమిని వదులుకోలేక పోలేమని గ్రామ స్తులు వాపోతున్నారని తెలిపారు. ఫార్మా కంపెనీని ఏర్పాటు చేయడం వల్ల అక్కడ భూ కాలుష్యం వాతావరణ కాలుష్యం నీటి కాలుష్యం ఏర్పడతాయని వెల్లడించారు. భవిష్యత్తులో ఈ ప్రాంతాలలో సాగునీటికి తాగునీటికి కష్టాలు ఏర్పడతాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికే కాలుష్యం వల్ల బోర్లు వేసిన నీళ్ళు స్వచ్ఛంగా రావడం లేదని, ఇప్పుడు ఈ ఫార్మాసిటీ కంపెనీని ఏర్పాటు చేయడం వల్ల రైతులకు కోలుకోలేని దెబ్బ పడుతుందని తెలిపారు. కాబట్టి ఈ ఫార్మాసిటీని నిలిపి వేయాలని డీమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు రవీందర్, మాజీ సర్పంచ్ లు రవి, మారుతి, మాజీ ఎంపీటీసీ శ్రీపతి, పెద్ద ఎత్తున ఆయా గ్రామాల రైతులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

మోకుదెబ్బ రాష్ట్ర, జిల్లా నాయకులను నియమించి సన్మానించిన జాతీయ కమిటీ

గౌడ జన హక్కుల పోరాట సమితి మోకు దెబ్బ కమిటీ ఖమ్మం జిల్లా సోషల్ మీడియా అధ్యక్షులుగా గడ్డం వెంకటేశ్ గౌడ్

ముదిగొండ నీలగిరి వార్త సెప్టెంబర్ 9
సోమవారం ఖమ్మం జిల్లా కేంద్రంలో గౌడజన హక్కుల పోరాట సమితి "మోకుదెబ్బ" జిల్లా అధ్యక్షులు బండి నాగేశ్వ రావు గౌడ్ అధ్యక్షతన సమావేశం జరిగింది.ఈ సమావే శంలో ముఖ్య అతిథులుగా జాతీయ అధ్యక్షులు తెలంగాణ గౌడ సంఘాల జేఏసీ రాష్ట్ర చైర్మన్ అమరవేణి నర్సాగౌడ్ జాతీయ సెక్రెటరీ జనరల్ రాగుల సిద్ధిరాములు గౌడ్, తెలంగాణ గౌడ సంఘాల జేఏసీ రాష్ట్ర వైస్ చైర్మన్ అమర గాని వెంకన్న గౌడ్, జాతీయ ఉపాధ్యక్షులు ముత్యం నర్సిం లు గౌడ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాగుల కిరణ్ కుమార్ గౌడ్ లు పాల్గొన్నారు. ఈ సమావేశంలో చర్చించి రాష్ట్ర జిల్లా కమిటీలలో నూతనంగా నియమించడం జరిగింది.ఖమ్మం జిల్లా రఘునాధపాలెం మండలం వి. వెంకటాయపాలెం గ్రామానికి చెందిన తొడుపునూరి దానయ్య గౌడ్ ని గౌడజన హక్కుల పోరాట సమితి మోకుదెబ్బ రాష్ట్ర కార్యదర్శిగా, మరియు ఖమ్మం జిల్లా ముదిగొండ మండలం లక్ష్మీపురం గ్రామానికి చెందిన గడ్డం వెంకటేష్ గౌడ్ ని మోకుదెబ్బ



ఖమ్మం జిల్లా సోషల్ మీడియా కన్వీనర్ గా నియమించడం జరిగింది. ఈ నియామకం మళ్ళీ రాష్ట్ర, జిల్లా మహాసభలు నిర్వహించేవరకు కొనసాగడం జరుగుతుంది అన్నారు. పై నాయకులు మాట్లాడుతూ నూతనంగా నియమించబడిన నాయకులు గౌడ కులస్తుల, గీత కార్మికుల హక్కుల సాధన కోసం కృషి చేస్తూ గౌడ కులస్తులకు అన్ని రంగాలలో కుల ధమాషా ప్రకారం వాటా కోసం పార్టీలకు అతీతంగా పోరాడాలని, గౌడ సామాజిక వర్గాన్ని ఐక్యం చేయాలని కోరుతూ మీకు రాష్ట్ర జాతీయ కమిటీలు పూర్తి అండదండగ ఉంటుంది అన్నారు.అనంతరం నూతనంగా ఎన్నికైన వారిని రాష్ట్ర.. జాతీయ కమిటీల ఆధ్వర్యంలో పూల మాలలతో శాలువాలతో ఆత్మీయ సన్మానం చేయడం జరిగింది.

వరద బాధితులకు ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ నిత్యావసర సరుకులు పంపిణీ

నష్టపోయిన జర్నలిస్టులకు చేయూత చైర్మన్ శ్రీనివాస రెడ్డి

ఖమ్మం, నీలగిరి వార్త ప్రతినిధి, సెప్టెంబర్9:
నగరంలో వరద ముంపుకు గురైన రాజీవ్ గృహకల్ప ప్రాం తంలో ఎస్ ఆర్ ఆర్ ఫౌండేషన్ చైర్మన్ పి.శ్రీనివాసరెడ్డి ఆధ్వ ర్యంలో ఎడతెరపి లేకుండా కురుస్తున్న వర్షాలకు సర్వం కోల్పోయి నిరాశ్రయులైన బాధితులకు అండగా వుండి రాజీవ్ గృహకల్పలో 32 బ్లాక్ లకు 13 రకాల నిత్యావసర సరుకులు సుమారు 350 మందికి అందించి దాతృత్వం చాటుకున్నారు. ఎస్ ఆర్ ఆర్ చైర్మన్ శ్రీనివాస రెడ్డి మాట్లా డుతూ సమాజంలో నాల్గవ స్థంబంలా నిలబడి ప్రజలకు ప్రభుత్వానికి వారధిలా వ్యవహరించే జర్నలిస్టులు వరదల వలన నష్టపోయారని వారికి కూడా మా వంతు చేయూతను అందిస్తున్నామని తెలిపారు. అలాగే బాధితుల సమస్యలు తెలుసుకుని తప్పకుండా మీకు తోడుగా ఉంటామని తెలియ జేశారు. ఫౌండేషన్ సభ్యులు మాట్లాడుతూ..ప్రకృతి విపత్తు సమయాలలో ఎల్లప్పుడూ ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ అందుబా

టులో వుంటుందని, అలాగే సామాజిక సేవ కార్యక్రమాల్లో ముందు వరసలో వుండి పనిచేస్తామని తెలిపారు. ఈ సందర్భంగా ఫౌండేషన్ చైర్మన్ అలాగే సభ్యులకు హ్యూమన్ రైట్స్ ప్రొటెక్షన్ జిల్లా చైర్మన్, సీనియర్ జర్నలిస్ట్ పప్పుల వేణు గోపాల్ కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఫౌం డేషన్ సభ్యులు సురేష్,కల్యాణి,బుల్లెట్ శ్రీను,కొండలు, ఆకాష్, లారెన్స్ తదితరులు పాల్గొన్నారు.

వరద బాధితులకు పార్టీలకు అతీతంగా ప్రభుత్వానికి ఆర్థిక సాయం చేద్దాం

తెలంగాణ అంబేద్కర్ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చెప్యాల ప్రకాష్

భీమదేవరపల్లి నీలగిరి వార్త న్యూస్ సెప్టెంబర్ 9:

హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం ముల్కనూర్లో సోమవారం రోజున మీడియా ప్రతినిధులతో చెప్పాల ప్రకాష్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా గత కొన్ని రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు ప్రజల మధ్యస సంబంధాలకురాకపోకలకు బంధు అయిన కారణాల వలన మరియు భారీ వరదల వలన ఇండ్లలోకి నీరు వచ్చి వందల కుటుంబాలు వరదల్లో చిక్కుకుపోయి కొంతమంది చనిపోవడం జరిగింది .వర్షాల కారణంగా ఇండ్లు నీటిలో మునిగాయి ప్రజలు తినడానికి ఆహారం, తాగడానికి నీళ్లు లేక ఇబ్బందులకు గురి అవుతున్నారు మానవ సమాజం దృష్టిలో పెట్టుకొని తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న కుల సంఘాలు, ప్రజా సంఘాలు, స్వచ్ఛంద సంస్థలు పార్టీలకు అతీతంగా అందరు కలిసి ప్రజలు ప్రభుత్వానికి సహాయం చేయాలని విజ్ఞప్తి చేశారు. రైతు లు వేసిన పంట నీట మునిగి కొన్ని లక్షల ఎకరాలు, ఎడ్లు ,ఆవులు బర్లు మేకలు తిన టానికి తిండి లేక మూగజీవాలు ఇబ్బంది పడుతూ చాలావరకు వరద కారణంగా చని పోవడం జరిగినది ప్రభుత్వానికి ప్రజలు సహకారం అందించాలి నాకు ఎందుకులే అన కుండా మన వంతుగా సహాయ సహకారాలు అందించి నిత్యవసర సరుకులు బియ్యం ,దుప్పట్లు,చిన్నపిల్లలకు సంబంధించిన బట్టలు ఇవ్వడంలో మన వంతుగా వారికి తోడుగా ఉండాలని కోరుతున్నాం. రాష్ట్రవ్యాప్తంగా వరద బాధితులకు కలిసికట్టుగా పార్టీలకతీతంగా తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ప్రజల కోసం అనునిత్యం పాటుపడుతున్న ప్రజా ప్రజల సమస్యల గురించి ప్రతినిత్యం పోరాడుతున్న ప్రజా సంఘాలు దళిత బహుజన సంఘాలు జేఏసీ కుల సంఘాలు స్వచ్ఛంద సంస్థలు ఉద్యోగ సంఘాలు కవులు కళాకారులు తమ వంతుగా వారికి తోడుగా ఉండాలని కోరుతున్నాం. రాష్ట్రవ్యాప్తంగా వరద బాధితులకు కలిసికట్టుగా పార్టీలకతీతంగా రాజకీయ నాయకులు చేయూతనివ్వాలని తెలంగాణ అంబేద్కర్ సంఘం నాయకులు విజ్ఞప్తి చేశారు.

చలో కరీంనగర్ వేలాదిగా తరలి రండి

ఎల్కతుర్తి మండలం నీలగిరి వార్త ప్రతినిధి (కొలిపాక శ్రీనివాస్)
ఉమ్మడి జిల్లా మాదిగల ఐక్యవేదిక చలో కరీంనగర్ వేలాదిగా తరలిరండి తేదీ 10 9 2024 మంగళవారం రోజు న మధ్యాహ్నం 12 గంటలకు స్థలము ఇందిరా గార్డెన్ ఫంక్షన్ హాల్ పద్మా నగర్ కరీంనగర్ టౌన్ జరుగు సభను విజయవంతం చేయగలరు. షెడ్యూల్ కులాల ఏబిసిడి వర్గీకరణ పై సదస్సును జయప్రదం చేద్దాం. ముఖ్య అతిథులు గౌరవ దామోదర రాజనర్సింహ గారు వైద్య ఆరోగ్య శాఖ మంత్రివర్యులు. గౌరవ డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ గారు శాసనసభ్యులు మానకొండూరు %ఢ%. జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు. గౌరవ అట్లూరి లక్ష్మణ్ కుమార్ ప్రభుత్వ విప్ %ఢ% శాసన సభ్యులు ధర్మపురి .. గౌరవ ఆరెపల్లి మోహన్ గారు మాజి ప్రభుత్వ విప్ . మాజి శాసన సభ్యులు మానకొండూరు మాజీ కాంగ్రెస్ ఎస్సీ సెల్ రాష్ట్ర అధ్యక్షులు.. గౌరవ గజ్జల కాంతం . టిపిఎస్ జాక్ రాష్ట్ర చైర్మన్ కరీంనగర్ ఉమ్మడి జిల్లా మాదిగల ఐక్యవేదిక కరీంనగర్ జిల్లా ఆధ్వర్యంలో సభను జయప్రదం చేయగలరని ఎల్కతుర్తి మండలం లోని జిల్లా కాంగ్రెస్ ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి శనిగరపు వెంకటేష్ జిల్లా మహిళా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి శనిగరపు పిలుపునిచ్చారు.

రవీందర్ కుటుంబానికి 5 లక్షల ఆర్థిక సహాయం

జహీరాబాద్ నీలగిరి వార్త 09:
న్యాల్కల్ మండల్ అమ్రాబాద్ గ్రామానికి చెందిన బేగరి రవీందర్ సౌట వాగు రావడం తో వాగు దాటే సమయంలో కొట్టుకోపోయి మృతి చెందడం జరిగింది విషయం తెలుసుకున్న జహీరాబాద్ ఎంపీ సురేష్ కుమార్ షేట్కార్ జిల్లా కలెక్టర్ తో మాట్లాడి తక్షణమే మృతుడి కుటుంబానికి 5 లక్షల ఆర్థిక సహాయం అందించాలి అన్ని కోరారు. సానుకూలంగా స్పందించి తక్షణ సహాయం క్రింద 5 లక్షల రూపాయల చెక్కను ఎమ్మార్వో భూపాల్ మృతుడి కుటుంబానికి అందజేశారు.ఈ సందర్భంగా మృతుడి కుటుంబానికి చరవాణి లో ఎంపీ సురేష్ కుమార్ షేట్కార్ మాట్లాడుతూ ప్రభుత్వం పరంగా అని విధా లుగా అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఆర్ ఐ శ్యామ్ రావు, నారాయణఖేడ్ నియోజకవర్గం ఎస్సీ సెల్ అధ్యక్షులు సాయిలు తదితరులు పాల్గొన్నారు.

సాయి సిద్ధార్థ పాఠశాలలో ఘనంగా తెలంగాణ భాషా దినోత్సవం

నీలగిరి వార్త, కొండమల్లేపల్లి:
స్థానిక కొండమల్లేపల్లి పట్టణంలోని సాయి సిద్ధార్థ పాఠశాల నందు పలుకుబడుల భాషకు పట్టం కట్టాలని నినదించిన ప్రజాకవి, ప్రజల్లో చైతన్య దీప్తిని వెలిగించి జీవితాంతం వారి గొంతుకగా బతికిన కాళోజీ చిరస్మరణీయులు. కాళోజి నారాయణ రావు గారి జయంతి సందర్భంగా వారరిని స్మరిస్తూ నివాళులు అర్పించారు. తెలుగు భాష దినోత్సవం సందర్భంగా పాఠశాలలో తెలుగు బోధించే ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు. అదేవిధంగా విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించి దానిలో ప్రతిభ చూపిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ సి హెచ్. ప్రభాకర్ రెడ్డి, యాజమాన్యం శ్రీనివాస్ రెడ్డి, రాజశేఖర్ రావు, తెలుగు ఉపాధ్యాయులు రాజు, కవిత, రాధ, లక్ష్మి, ఉపాధ్యాయులు దుర్గా ప్రసాద్, రమేష్, ప్రసాద్ తదిరులు పాల్గొన్నారు.

జర్నలిస్ట్ సమ్మయ్య సేవలు మరువలేనివి

సమ్మయ్య కుటుంబానికి టిజెఎఫ్12 వేల ఆర్థికసాయం

జిల్లా అధ్యక్షులు ఆకుతోట

ఖమ్మం, నీలగిరి వార్త ప్రతినిధి, సెప్టెంబర్ 9:
సీనియర్ జర్నలిస్ట్, వార్త ఖమ్మం కార్పొరేషన్ రిపోర్టర్ అబ్బగోని సమ్మయ్య (48) సేవలు మరువలేనివని, ఆయన మరణం జర్నలిస్టు లోకానికి తీరనిలోటని తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ జిల్లా అధ్యక్షులు ఆకుతోట ఆదినారాయణ, ప్రధాన కార్యదర్శి చిర్రా రవిలు పేర్కొన్నారు. అనారోగ్య సమస్యతో సమ్మయ్య అకాల మరణం బాధాకరమన్నారు. యూనియన్ జిల్లా అధ్యక్షులు ఆకుతోట ఆదినారాయణ ఆధ్వర్యంలో ముస్తఫా నగర్ లోని సమ్మయ్య నివాస గృహానికి వెళ్లి ఆయన భౌతికకాయంపై పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా సమ్మయ్య కుటుంబ సభ్యులకు తక్షణసాయంగా 12 వేల రూపాయల ఆర్థికసాయం అందజేశారు. వారు మాట్లాడుతూ సీనియర్ జర్నలిస్టుగా సమ్మయ్య అందరికీ సుపరిచితులని, అందరితో కలివిడిగా ఉంటూ మంచి పేరు సంపాదించిన ఆయన మృతి చెందడం బాధాకరమని అన్నారు. యూనియన్ రాష్ట్ర అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు అల్లం నారాయణ, మారుతి సాగర్ లు స్పందించి అకాల మరణం పొందిన సమ్మయ్య కుటుంబానికి అండగా ఉండాలని, ప్రభుత్వం పరంగా అందాల్సిన సాయాన్ని సకాలంలో అందించే విధంగా కృషి చేయాలని జిల్లా నాయకత్వాన్ని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం ప్రెస్ క్లబ్ అధ్యక్షులు గుద్దేటి రమేష్ బాబు, ప్రధాన కార్యదర్శి కొరకొప్పుల రాంబాబు, కోశాధికారి బిక్కీ గోపి, ఉపాధ్యక్షులు ముత్యాల కోటేశ్వరరావు, సహాయ కార్యదర్శి మూల జీవన్ రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు టిఎస్ చక్రవర్తి, పిన్ని సత్యనారాయణ, ఎలక్ట్రానిక్ మీడియా నగర అధ్యక్షులు యలమందల జగదీష్, నాయకులు వెంకటకృష్ణ, సాయి, రవీందర్, లక్ష్మణ్, డెస్క్ జర్నలిస్టులు ప్రసాద్, శివ, కిషోర్, పాల్గొన్నారు.

మతసామరస్యానికి ప్రతీక వినాయక చవితి

అన్నదానం ప్రారంభోత్సవం చేసిన హుజుర్ నగర్ సర్కిల్ ఇన్స్పెక్టర్

చరమంద రాజు

నీలగిరి వార్త, హుజూర్ నగర్
సూర్యాపేట జిల్లా హుజూర్ నగర్ పట్టణ లారీ అసోసియేషన్ ఆధ్వర్యంలో సోమవారం వినాయక చవితి ఉత్సవాల్లో భాగంగా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ అన్నదాన కార్యక్రమాన్ని స్థానిక సర్కిల్ ఇన్స్పెక్టర్ చరమంద రాజు,ఎస్సై ముత్తయ్య,లారీ అసోసియేషన్ అధ్యక్షుడు మున్సిపల్ వైస్ చైర్మన్ కోతి సంపత్ రెడ్డి లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశంలో మతసామరస్యానికి వినాయక చవితి పండగ ప్రతీక అని,హిందూ,ముస్లిం, క్రిస్టియన్ అందరూ కలిసి మెలిసి చేసుకునే వినాయక చవితి ఉత్సవాలను ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా జరుపుకోవాలని కోరారు. నిమజ్జనం కార్యక్రమంలో ఎటువంటి ప్రమాదాలు జరగకుండా,ఘర్షణలు లేకుండా విజయవంతంగా చేయాలని తెలియజేశారు. హుజూర్ నగర్‌లో జరిగే అతిపెద్ద పండగ ముత్యాలమ్మ పండగను నిర్వాహకులు 15,16వ, తేదీలలో పండగ నిర్వహిస్తున్నట్లు ప్రకటించారని,వినాయక విగ్రహాలను ఐదో రోజు నుండి పూర్తి స్థాయిలో హుజూర్ నగర్ పట్టణంలో నిమజ్జనం చేయాలని వినాయక చవితి ఉత్సవ కమిటీ సభ్యులకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో లారీ ఓనర్స్ అసోసియేషన్ సెక్రెటరీ ఇంద్రారెడ్డి, ఉపాధ్యక్షుడు శ్రీనివాస్,కోశాధికారి శ్రీనివాస్ రాజు,గౌరవ అధ్యక్షుడు సంజీవ రెడ్డి,గౌరవ సలహాదారులు శంకర్ రావు, సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

యాదాద్రి థర్మల్ పవర్ ప్లాంట్‌లో భద్రతా చర్యలు బలంగా ఉండాలి: ఎమ్మెల్యే బిఎల్ ఆర్

నీలగిరి వార్త/ సెప్టెంబర్ 9 నల్గొండ జిల్లా ప్రతినిధి: శంకర్

దామరచర్ల మండలం యాదాద్రి థర్మల్ పవర్ ప్లాంట్ లో ఉన్నత అధికారులతో ఏర్పాటు చేసిన సమావేశంలో మిర్యాలగూడ శాసన సభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి, మిర్యాలగూడ డి.ఎస్.పి లిరాజశేఖర్ రాజు పాల్గొన్నారు.. ఈ సందర్భం గా అధికారులతో ఎమ్మెల్యే మాట్లాడుతూ పవర్ ప్లాంట్ లో చోరీ జరగడం ఇది రెండవ సారి భద్రత కల్పించడంలో అధికారులు విఫలం అయ్యారు.. దీనికి కారణం అయిన ప్రతిఒక్కరిపై కఠినమైన చర్యలు తీసుకుంటాము .. అలాగే మరోసారి ఇలాంటి సంఘటనలు జరగకుండా భద్రతా చర్యలు బలంగా ఉండాలి అని అధికారులకు సూచించారు.. ఇది ప్రభుత్వం ఖజానా అంటే ప్రజలది ప్రజల ధనాన్ని దొచ్చుకోకుండా కాపాడాల్సిన బాధ్యత అధికారులది అంటే మనదే.. గత పాలనలో జరిగిన పొరపాట్లను జరగకుండా. ప్రతిఒక్కరూ బాధ్యతగా ఉండాలని అన్నారు.. మరో సారి ఇలాంటి ఘటనలు జరిగితే ప్రతిఒక్కరిపై తీవ్రమైన చర్యలు తీసుకుంటామని అన్నారు.. ఈ కార్యక్రమంలో పవర్ ప్లాంట్ ఎస్సీ ఇతర ఉన్నత అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

నవ సమాజ నిర్మాతలుగా ఎదగాలి: జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్

ఖమ్మం, నీలగిరి వార్త ప్రతినిధి సెప్టెంబర్ 9:
చదువుతోనే సమాజంలో గౌరవం, గుర్తింపు లభిస్తాయని, విద్యార్థులు చక్కగా చదువుకొని నవ సమాజ నిర్మాతలుగా ఎదగాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ ఆకాంక్షించారు. సోమవారం వైరా పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలను కలెక్టర్ సందర్శించారు. కళాశాల తరగతి గదులు, నిరుపయోగంగా ఉన్న రూమ్ లు, బెస్మెంట్ దశలో ఉన్న నిర్మాణాలు, గ్రౌండ్, పరిసరాలను పరిశీలించారు. నిర్మాణంలో ఉన్న పనులను వెంటనే పూర్తి చేయాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. విద్యార్థులకు అదనంగా వేర్వేరు టాయిలెట్ బ్లాకుల నిర్మాణానికి నిధులు మంజూరు చేయనున్నట్లు, నిర్మాణానికి అంచనా ప్రతిపాదనలు వెంటనే సమర్పించాలని ఆదేశించారు. అనంతరం కలెక్టర్ తరగతి గదిలో విద్యా బోధనను గమనించారు. విద్యార్థుల విద్యా ప్రమాణాలను పరిశీలించారు. విద్యా పట్ల తనకువున్న అభిరూచిని విద్యార్థులతో పంచుకుంటూ, నేను జిల్లా కలెక్టరు ముజమ్మిల్ ఖాన్ అంటూ వారితో

సంభాషణ ప్రారంభించారు. విద్యార్థులు పట్టుదలతో చదవాలని, కష్టంగా కాకుండా, ఇష్టంగా చదివి నిర్దేశించుకున్న లక్ష్యాలను చేరుకోవాలని సూచించారు. విద్యతోనే ప్రతిఒక్కరికి సమాజంలో గౌరవం లభిస్తుందని, విద్య మనని సమాజంలో ఉన్నత స్థానంలో నిలబెడుతుందన్నారు. చదువు అనే నిచ్చెన తో ఎంత ఎత్తుకైనా ఎదగవచ్చని తెలిపారు. లక్ష్యం పెట్టుకొని, అట్టి లక్ష్యాన్ని నోట్ బుక్ లో వ్రాసుకొని ప్రతిరోజు చూసుకొని, ఆ దిశగా దృఢనిశ్చయంతో అడుగులు వేయాలని, లక్ష్య సాధన వరకు విశ్రమించవద్దని వివరించారు. విద్యార్థులు ఆరోగ్యంగా ఉన్ననాడే చక్కగా చదువుకోగల్గుతారని తెలిపారు. ప్రాణాలకు ప్రమాదకరంగా మారిన డ్రగ్స్, మాదక ద్రవ్యాలను విద్యార్థులు, యువత వాడవద్దని కలెక్టర్ సూచించారు. తెలువనితనం, ఫ్యాషన్ మోజులలో పడి సమాజంలో డ్రగ్స్, మాదక ద్రవ్యాల వాడకం రోజురోజుకి పెరిగిపోతున్నాయని వాటిని ఆరికట్టేందుకు అధికారులు, ప్రభుత్వం కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. డ్రగ్స్, సిగరేట్ త్రాగడం ద్వారా జరిగే ప్రమాదాల వలన మనమే కాకుండా మన కుటుంబం కూడా చాలా నష్టపోతుందని కలెక్టర్ హితబోధన చేశారు. ఈ సందర్భంగా వైరా మునిసిపల్ కమీషనర్ వేణు, కళాశాల అధ్యాపకులు, తదితరులు ఉన్నారు.

అన్నదానంతో మానవత్వం చాటుకున్న ఉన్నం రాజశేఖర్

బ్రహ్మ కుమారి సంస్థ ఆధ్వర్యంలో నిత్యావసరాల పంపిణీ

తిరుమలాయపాలెం/సెప్టెంబర్ 09/నీలగిరి వార్త:
ఆకేరు వరద ఉధృతికి సర్వం కోల్పోయి దిక్కుతోచని స్థితిలో ఉన్న ప్రజలకి మండల కాంగ్రెస్ నాయకులు ఉన్నం రాజశేఖర్ అండగా నిలిచారు. ఎడతెరిపిలేకుండా కురుస్తున్న భారీ వర్షాలకు తిరుమలాయపాలెం మండలంలోని రాకాసితండా పూర్తిగా కొట్టుకునిపోవడంతో ప్రజలు నిరాశ్రయులయ్యారు. జల్లేపల్లె గ్రామంలోని పునరావాస కేంద్రాల్లో ఉన్న వరద బాధితులకు సుమారుగా మూడు వందల మందికి సొంత ఖర్చులతో సోమ

వారం అన్నదానం ఏర్పాటు చేసి మానవత్వం చాటుకున్నారు. భవిష్యత్ లోనూ తనవంతు సాయం అందిస్తానని భరోసా కల్పించారు. ఈ సందర్భంగా బాధితులు హర్షం వ్యక్తం చేశారు.

బ్రహ్మకుమారి సంస్థ ఆధ్వర్యంలో నిత్యావసతాల పంపిణీ

ఆకేరు వరద భీభత్సానికి దెబ్బతిన్న రాకాసితండా ప్రజలుకు బ్రహ్మ కుమారి సంస్థ సభ్యులు నిత్యావసర వస్తువులు, చీరెలు పంపిణీ చేశారు. సంస్థ సభ్యులు రాకాసి తండాలో స్వయంగా పర్యటించి బాధితుల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ పీవీ రామకృష్ణ,ఎంపీడీవో షేక్ సిలార్ సాహెబ్,ఎంపీఓ సూర్యనారాయణ పంచాయతీ కార్యదర్శిలు అనూష,రమేష్,బ్రహ్మకుమారి సంస్థ ప్రతినిధులు బికే.అరుణ,శైలజ,బికే.గీత,అంగన్వాడి టీచర్లు మల్సూరమ్మ, పద్మ,నాయకులు పత్తి నాగేశ్వరరావు మాజీ ఎంపీటీసీ పాపా నాయక్,షకీల్,యువజన నాయకుడు మోహన్ పాల్గొన్నారు.

నా ఖమ్మం కోసం నేను..

ఖమ్మం, నీలగిరి వార్త ప్రతినిధి, సెప్టెంబర్ 9:
ముంపు ప్రాంతాల్లో భారీ వర్షాలు, వరదల వల్ల సర్టిఫికెట్లు, విలువైన డాక్యుమెంట్లు పోగొట్టుకున్న వారికి "నా ఖమ్మం కోసం నేను" కార్యక్రమంలో భాగంగా సర్టిఫికెట్ల జారీకి చర్యలు చేపట్టినట్లు జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ తెలిపారు. సోమవారం నగరపాలక సంస్థ కాన్ఫరెన్స్ హాల్లో అధికారులతో సర్టిఫికెట్ల జారీకి చేపట్టాల్సిన చర్యలపై కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఇటీవలి భారీ వర్షాలు, వరదలతో సామాగ్రితో పాటు, సర్టిఫికెట్లు, పత్రాలు పోగొట్టుకున్న ముంపు ప్రాంతాల వారికి సర్టిఫికెట్ల, పత్రాల జారీకి పకడ్బందీ కార్యాచరణ చేపట్టనున్నట్లు అన్నారు. ఇట్టి ప్రక్రియ నిమిత్తం ఖమ్మం నగర పాలక సంస్థ పరిధి మినహాయించి, గ్రామీణ ప్రాంతాలు, సత్తుపల్లి, వైరా, మధిర పట్టణ ప్రాంతాల్లో 72 బృందాలను ఏర్పాటుచేశామన్నారు. ఇట్టి బృందాలు ముంపు ప్రాంతాల్లో పర్యటించి దరఖాస్తులు స్వీకరిస్తాయన్నారు. ఇంటి యజమాని నుండి దరఖాస్తుల స్వీకరణ భాగంగా, తమకు, తన పిల్లలకు సంబంధించిన సర్టిఫికెట్ల వివరాలు దరఖాస్తులో పొందుపర్చాలని ఆయన తెలిపారు. దరఖాస్తులో పొందుపరిచిన సర్టిఫికెట్ల వివరాల ఆధారంగా సంబంధిత శాఖల అధికారులతో సర్టిఫికెట్ల జారీకి చర్యలు చేపట్టనున్నట్లు ఆయన అన్నారు. దరఖాస్తుల స్వీకరణ 10 రోజులపాటు చేపట్టనున్నట్లు ఆయన అన్నారు. ఏరోజుకారోజు సాయంత్రం శాఖల వారిగా క్రోడీకరించి, రిజిష్టర్ లో నమోదులు చేయాలన్నారు. సర్వేలో మిస్సయిన దరఖాస్తుదారులకు సర్వే ప్రక్రియ ముగిశాక ప్రత్యేక శిబిరాలు ఏర్పాటుచేసి దరఖాస్తులు స్వీకరిస్తామన్నారు. రెండో వారంలో సర్టిఫికెట్ల జారీకి చర్యలు చేపట్టబడునని, ఒక దరఖాస్తుదారునికి సంబంధించిన అన్ని సర్టిఫికెట్లను పొందిన మీదట, లామినేషన్ చేపట్టి, ఒక ఫోల్డర్ లో దరఖాస్తుదారునికి తిరిగి ఇంటివద్దనే అందజేయనున్నట్లు ఆయన అన్నారు. సర్టిఫికెట్ల జారీకి మీ సేవ, ధరణి, ఇతరత్రా

రుసుము, లామినేషన్ ఖర్చు అంతయు ప్రభుత్వమే చెల్లిస్తుందని, దరఖాస్తుదారునికి ఉచితంగా సర్టిఫికెట్లు అందజేస్తామని కలెక్టర్ అన్నారు. విదేశాల్లో అడ్మిషన్లు, ఉపాధి తదితర అత్యవసర అవసరాల ఉన్నవారు తమ హాట్ లైన్ నెంబర్ తెలియజేస్తూ, టోల్ ఫ్రీ నెం. 1077 కి సంప్రదించాలని, 9063211298 నెంబర్ కి వాట్సాప్ ద్వారా అత్యవసరానికి సంబంధించి రుజువులు సమర్పించాలన్నారు. ఇట్టి వారికి ప్రోవిజనల్ సర్టిఫికెట్లు వారంలో అందజేసేలా చర్యలు చేపట్టనున్నట్లు కలెక్టర్ అన్నారు. అత్యవసరమైన వారు, అత్యవసరానికి ఆధారాలు తప్పక సమర్పించాల్సి ఉంటుందన్నారు. పై సర్టిఫికెట్ల జారీ కేవలం ఇటీవలి భారీ వర్షాలు, వరదల వల్ల సర్టిఫికెట్లు, విలువైన డాక్యుమెంట్లు కోల్పోయిన ముంపు ప్రాంతాల వారికి మాత్రమే నని కలెక్టర్ స్పష్టం చేశారు. ఈ సమీక్షలో ఖమ్మం నగరపాలక సంస్థ కమీషనర్ అభిషేక్ అగస్త్య, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ, శిక్షణ సహాయ కలెక్టర్ మ్రిణాల్ శ్రేష్ఠ, అదనపు కలెక్టర్ డి. మధుసూదన్ నాయక్, జిల్లా విద్యాధికారి సోమశేఖరశర్మ, జిల్లా ఇంటర్మీడియట్ అధికారి రవి బాబు, ఎల్డీఎం శ్రీనివాస రెడ్డి, ఈడీఎం దుర్గాప్రసాద్, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

విజ్ఞాలు తొలగించి మంచిని పంచె దేవుడు వినాయకుడు

మున్సిపల్ కమీషనర్ శ్రీనివాస్

నీలగిరి వార్త, సూర్యాపేట టౌన్:-
వినాయకుని పూజించుట వలన విజ్ఞాలు తొలగి మంచి జరుగుతుందని, అట్టి వినాయకుణ్ణి భక్తి శ్రద్ధలతోలతో పూజించాలని మున్సిపల్ కమీషనర్ బి.శ్రీనివాస్ అన్నారు. శనివారం నాడు మున్సిపల్ కార్యాలయంలో సిబ్బంది ,అధికారులు కలసి ఏర్పాటు చేసిన వినాయక విగ్రహం వద్ద ఆయన ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఇ.ఇ. యం .కిరణ్ , డి.ఇ. సత్యారావు,జూనియర్ అసిస్టెంట్ లు ఎండీ. గౌసుద్దీన్, ఎస్.ఎస్ .ఆర్ .ప్రసాద్, ఇంద్ల మనోజ్, సీనియర్ అసిస్టెంట్ ఎస్ . మాధవి, పార్వతమ్మ ,రేణుక , సిఏచ్ .పద్మ ,చెరుకు వేణు, నర్సింగ్ హరీష్, నాగరాజు,శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

ఘోర రోడ్డు ప్రమాదం.. ఇద్దరు మృతి, మరో ఇద్దరికి గాయాలు

నీలగిరి వార్త/ సెప్టెంబర్ 9 నల్గొండ జిల్లా ప్రతినిధి: శంకర్
నల్గొండ జిల్లాలో సోమవారం ఘోర రోడ్డు ప్రమాదం సంబంధించింది. ఈ సంఘటనలో ఇద్దరు మృతి చెందగా మరో ఇద్దరికి తీవ్ర గాయాలు అయ్యాయి. పోలీసులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. నల్గొండ జిల్లా మిర్యాలగూడ నియోజకవర్గంలో దామరచర్ల మండలం బోత్తలపాలెం వద్ద ఆగి ఉన్న బొలెరో వాహనాన్నిడీసీఎం లారీ ఢీ కొట్టింది. ఈ సంఘటనలో ఇద్దరు మృతి చెందగా మరో ఇద్దరికి తీవ్ర గాయాలు అయ్యాయి. క్షతగాత్రులను మిర్యాలగూడ ఏరియా ఆసుపత్రికి తరలించారు. మృతులు ఇద్దరు దేవరకొండ పట్టణానికి చెందిన యాది, రిజ్వాన్ గా పోలీసులు గుర్తించారు కేబుల్ పనిచేస్తుండగా ఈ ప్రమాదం సంభవించిందని తెలుస్తుంది. వాడపల్లి పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

గణేష్ నవరాత్రి ఉత్సవాల శాంతి సంఘ సమావేశం

ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరిగిన చట్టపరమైన చర్యలు తప్పవు సీఐ శ్రీను

భక్తిశ్రద్ధలతో గణేష్ నవరాత్రి ఉత్సవాలు జరుపుకోవాలి ఎస్సై వీరన్న

డీజేలకు బాణాసంచాలకు అనుమతి లేదు సుప్రీం కోర్టు నిబంధనల ప్రకారమే ఉత్సవాలను జరుపుకోవాలి

మద్దిరాల నీలగిరి వార్త సెప్టెంబర్ 10
సూర్యాపేట జిల్లా తుంగతుర్తి నియోజకవర్గం మద్దిరాల మండలంలో గణేష్ నవరాత్రి ఉత్సవాల శాంతి సంఘ సమావేశం నిర్వహించడం జరిగింది మండల కేంద్రం మద్దిరాలలో సూర్యాపేట డిఎస్పి రవికుమార్ ఆదేశాల మేరకు స్థానిక పోలీసుల ఆధ్వర్యంలో పోలీస్ స్టేషన్ ఆవరణలో సోమవారం గణేష్ నవరాత్రి ఉత్సవాల శాంతి సంఘ సమావేశం నిర్వహించారు ఇట్టి సమావేశానికి ముఖ్యఅతిథిగా తుంగతుర్తి సిఐ శ్రీను హాజరై మాట్లాడుతూ గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు మరియు మద్దిరాల మండల ప్రజా ప్రతినిధులు యువకులు క్రిస్టియన్ మరియు ముస్లిం పెద్దలు ఇట్టి కార్యక్రమానికి హాజరు అయినారు గణేష్ నవరాత్రి ఉత్సవాలలో తీసుకోవలసిన జాగ్రత్తలు మరియు పాటించవలసిన నియమాలను వివరించడం జరిగింది ముఖ్యంగా గణేష్ ఉత్సవ

నిర్వాహకులు ఇతరులకు ఇబ్బంది కలగకుండా ఉదయం 05:30 నుంచి రాత్రి 10 గంటల వరకు మాత్రమే భక్తి పాటలతో సౌండ్ పెట్టుకోవలసి ఉంటుంది అలాగే గణేష్ మండపాల వద్ద ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా అగ్నిప్రమాదాలు జరగకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించడం జరిగింది మరియు నిమజ్జనం రోజు అందరూ కూడా వారి యొక్క లోకల్ చెరువులనే నిమజ్జనం చేసే విధంగా సూచనలు చేయడం జరిగింది మద్యపానానికి దూరంగా ఉంటూ భక్తిశ్రద్ధలతో గణేష్ నవరాత్రులను జరుపుకోవాలని ఇతరులకు ఇబ్బంది కలిగే విధంగా ప్రవర్తించరాదని అందరూ కూడా సామరస్యంగా ఉత్సవాలు జరుపుకోవాలని అలాగే నిమజ్జనం రోజు డి జే లు వాడకుండా చిన్నచిన్న సౌండ్ బాక్సును వాడుకుని నిమజ్జన శోభాయాత్రలు జరుపుకోవాలని తగుచూచనలు చేయడం జరిగింది అందరూ కూడా శాంతిభద్రతలకు విగాథం కలగకుండా గణేష్ నవరాత్రి ఉత్సవాలను శాంతియుతంగా జరుపుకోవాలని మండల ప్రజలకు తెలియజేయునైనది ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

పేదలకు అండగా ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి

గట్టుప్పల్ , నీలగిరి వార్త ప్రతినిధి సెప్టెంబర్ 9:
అనారోగ్యంతో బాధపడుతున్న పేదలకు ఆపదలో అండగా నిలిచి ఆదుకునేది ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి అని కాంగ్రెస్ పార్టీ నాయకులు అన్నారు. గట్టుప్పల్ మండలం తెరటు పల్లిలో నిరుపేద కుటుంబానికి చెందిన గోరిగె మల్లయ్య కుమార్తె అనూష అనారోగ్యంతో బాధపడుతుండగా వైద్య ఖర్చులు నిమిత్తం ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డినీ కలవడంతో పేదలకు అండగా కాంగ్రెస్ ప్రభుత్వం ఆదుకుంటుందని ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి 2లక్షల, ఎల్వోసి చెక్కును పంపించారు. సోమవారం పార్టీ ఆధ్వర్యంలో ఎల్ఓసి చెక్కును అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షులు పగిల వీరయ్య, గిరి సత్తయ్య, మాజీ సర్పంచ్ వీరమల్ల శ్రీశైలం, బూత్ కమిటి అధ్యక్షులు గిరి శంకర్, బండారి

ఆంజనేయులు,చనమల్ల వెంకటరమణారెడ్డి, చన్నమల్ల ఇంద్రారెడ్డి, పగిళ్ల నర్సిహ్మా పార్టీ శ్రేణులు ఉన్నారు.

రేషన్ కార్డు లేని రైతుల వివరాలను నమోదు చేయించుకోవాలి

నాంపల్లి నీలగిరి వార్త సెప్టెంబర్ ,09:
రుణమాఫి పథకానికి అర్హత ఉండి రేషన్ కార్డు లేని రైతులు మండల వ్యవసాయ అధికారి దగ్గర ధరఖాస్తు చేసుకోవాలని మునుగోడు సహాయ వ్యవసాయ సంచాలకులు బి.వేణుగోపాల్ ఒక ప్రకటనలో తెలిపారు. మండలంలోని రైతు వేదికలో రేషన్ కార్డు లేని రైతుల వివరాల నమోదుని గమనించి అధికారులకు తగు సూచనలు చేయటం జరిగింది. అలాగే మండల వ్యాప్తంగా కురిసిన అధిక వర్షాలకు దెబ్బ తిన్న ప్రత్తి పంటలను పరిశీలించి పంట చేనులో నిల్వ ఉన్న నీరు నీ తొలగించాలని , పంటలో రసం పీల్చు పురుగులను అధిక సంఖ్యలో గమనించిన యెడల ఎసిఫేట్ పురుగు మందు ని లీటరు నీటికి 2 గ్రాముల చొప్పున పంటకు పిచికారి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వారి వెంట వ్యవసాయ అధికారి మల్లేష్, రైతులు నాగరాజు పాల్గొన్నారు.

ఆపదలో అండగా

నీలగిరి వార్త ఘట్టుప్పల

నల్గొండ జిల్లా, ఘట్టుప్పల మండలంలోని తెరట్పల్లి గ్రామానికి చెందిన గొరిగె మల్లయ్య కూతురు గొరిగె అనూష అనారోగ్యంతో బాధపడుతున్న విషయాన్ని తెలుసుకున్న మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ముఖ్యమంత్రి సహాయ నిధి లో భాగంగా ముందస్తు చికిత్స కోసం 2,00,000 రూపాయలు ఎల్ ఓ సి లెటర్ ని పంపించారు ఈ లెటర్ ని గ్రామ కాంగ్రెస్ కార్యకర్తలు అనారోగ్యంతో బాధపడుతున్న గొరిగ అనూష తండ్రి గొరిగె మల్లయ్య కి అందించి ధైర్యం చెప్పారు. పేదలకు మన ఎమ్మెల్యే ఎప్పుడు అండగా ఉంటారని తెరట్పల్లి కాంగ్రెస్ కార్యకర్తలు కొనియాడారు. ముఖ్యమంత్రి సహాయనిది ఆపదలో ఉన్నవారికి ఎంతో ఉపయోగ పడుతుందని అని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షులు పగిల్ల వీరయ్య మాజీ అధ్యక్షులు గిరి సత్తయ్య, మాజీ సర్పంచ్ వీరమల్ల శ్రీశైలం, బూత్ కమిటి అధ్యక్షులు గిరి శంకర్, బండారి ఆంజనేయులు, సీనియర్ నాయకులు చనమల్ల వెంకటరమణారెడ్డి, చన్నమల్ల ఇంద్రారెడ్డి, పగిళ్ల నర్సిహ్మా సాపిడి ఉపేందర్, బండారు రాములు, బెదరకోట శ్రీనివాసులు, గిరి నర్సిహ్మా,గిరి చిన్న సత్తయ్య,పోలగోని యాదయ్య,బరిగెల లక్ష్మయ్య, బరిగెల ధర్మయ్య, అబ్బయ్య,పుల్లయ్య,బరిగెల కృష్ణయ్య గ్రామ కాంగ్రెస్ యూత్ అధ్యక్షులు పగిళ్ల రమేష్,పగిల్ల కోటి,బండారి వెంకన్న, గిరి శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు.

సంగారెడ్డి జిల్లా జనప్రియ హోటల్ నందు వర్కింగ్ జర్నలిస్టుల మీడియా కౌన్సిల్ ఆత్మీయ సమ్మేళనం

ముఖ్యఅతిథిగా స్టేట్ ప్రెసిడెంట్ అబ్దుల్ కరీం, వర్కింగ్ ప్రెసిడెంట్ డాక్టర్ సురేష్ కుమార్, తెలంగాణ రాష్ట్ర ఇంచార్జ్ షేక్ మహబూబ్

నీలగిరి వార్త/ సెప్టెంబర్ 9 నల్గొండ జిల్లా ప్రతినిధి :శంకర్

సంగారెడ్డి జిల్లా జనప్రియ హోటల్ నందు వర్కింగ్ జర్నలిస్ట్ మీడియా కౌన్సిల్ ఆత్మీయ సమ్మేళనం ముఖ్య అతిథిగా స్టేట్ ప్రెసిడెంట్ అబ్దుల్ కరీం స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ డాక్టర్ సురేష్ కుమార్హాజరయ్యారు. తెలంగాణ రాష్ట్ర ఇంచార్జ్ షేక్ మహబూబ్ ఎగ్జిక్యూటివ్ నెంబర్ ఎల్. మమత ,ఎగ్జిక్యూటివ్ మెంబర్ ఈశ్వర్ , సంగారెడ్డి జిల్లా ప్రెసిడెంట్ లక్ష్మణ్ , వైస్ ప్రెసిడెంట్ శేఖర్ శ్రీనివాస్ నాయక్, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ జగత్ కృష్ణ ఆధ్వర్యంలో ఆత్మీయ సమ్మేళనం నిర్వహించడం జరిగింది. ఆత్మీయ సమ్మేళనానికి విచ్చేసిన పెద్దలు రాష్ట్ర యువజన సంఘాల నాయకులు కున వేణు, వెంకట హరి హరి కృష్ణ జిల్లా అధ్యక్షులు తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ సురేష్ కుమార్ , హాజరయ్యారు వర్కింగ్ జర్నలిస్ట్ మీడియా కౌన్సిల్ యూనియన్ ని తెలంగాణ రాష్ట్రంలో బలోపేతం చేసి ముందుకు వెళ్లాలని అందరూ కలిసికట్టుగా పనిచేసి ఐకమత్యంగా ఉండి అన్ని విధాలుగా పోరాడి ముందుకు తీసుకెళ్లాలి అని తెలియజేశారు. స్టేట్ ప్రెసిడెంట్ అబ్దుల్ కరీం అలాగే కొత్త మెంబర్స్ కి ఐడి కార్డు లు పంపిణీ చేశారు సహారా హాస్పిటల్ డైరెక్టర్ డాక్టర్ శంకర్, బోర్గి సంజీవులు, మేడ్చల్ జిల్లా ప్రెసిడెంట్ రమేష్ , ప్రధాన కార్యదర్శి ఉదయశ్రీ , వికారాబాద్ ప్రెసిడెంట్ మహమ్మద్ ముక్తార్, రంగారెడ్డి జిల్లా ప్రెసిడెంట్ గిరి బాబు , జి.శ్రీనివాస్ , సిద్దిపేట్ ప్రెసిడెంట్ మహమ్మద్ ఖలీమ్, ఈ యూనియన్ లో 80 మంది వరకు చేరడం జరిగింది. అలాగే మండలాల నుంచి ప్రెసిడెంట్లు , వైస్ ప్రెసిడెంట్లు హాజరు కావడం జరిగింది.

గణపతికి ఘనంగా పూజలు

మూడవరోజు పూజలు అందుకున్న గణపతి

గణనాథునికి పూజలు నిర్వహించి భగవంతుని కృపకు పాత్రులు కావాలి

దేవరకొండ నీలగిరి వార్త

దేవరకొండ పట్టణంలోని కొండలరావు నగర్ లో ప్రతిష్టించినటువంటి విఘ్నేశ్వరుని వద్ద సోమవారం మూడవ రోజు భూష రాజు అలివేలు వెంకటయ్య, భూష రాజు ముత్యాలమ్మ ఈశ్వరయ్య, దంపతులు, విఘ్నేశ్వరునికి మండప పురోహితుడు గంప శశి కుమార్ శర్మ ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా కమిటీ చైర్మన్ కార్యవర్గ సభ్యులు మాట్లాడుతూ. ప్రజలందరికీ ఆయురారోగ్యాలు అష్టైశ్వర్యాలు ధనధాన్యాలు విద్యా ప్రాప్తిరస్తు కలిగించాలని భగవంతున్ని కోరుకున్నట్లు తెలిపారు. గణపతి పూజ చేసిన ప్రతి ఒక్కరికి అన్ని రకాలుగా శుభాలు జరుగుతాయని తెలిపారు.భక్తులకు ప్రజలకు అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో చైర్మన్ కేతావత్ హనుమ నాయక్, వాంకునవత్ లిమ్యా నాయక్, కేతావత్ వనిపాల్ ,రాధాకృష్ణ, కేతవత్ మున్నా, వాంకునావత్ తౌర్య, నూతనగంటి రామలింగం, సముద్రాల శ్రీనివాస్, వెంకటయ్య ,ఈశ్వరయ్య, హరిలాల్ ,సుభాష్ ,మకట్లాల్, ,తదితరులు పాల్గొన్నారు.

ఉత్తమ ఉపాధ్యాయులను సన్మానించిన ఎమ్మెల్యే బాలు నాయక్

ఘనంగా జరిగిన ఉపాధ్యాయుల సన్మాన కార్యక్రమం

నియోజకవర్గ వ్యాప్తంగా ఉపాధ్యాయులకు ప్రతి సంవత్సరం ఘన సన్మానం నిర్వహిస్తాం

సమాజ మార్గ నిర్దేశకులు ఉపాధ్యాయులు

ఉపాధ్యాయులు సమస్యల పరిష్కారమే కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్య ఉద్దేశం

రాష్ట్రవ్యాప్తంగా 50 వేల ఉద్యోగ బదిలీలు 30 వేల పదోన్నతులు

గతమెన్నడు ఎరుగని ఉపాధ్యాయ బదిలీలు పదోన్నతులు

రెండు కోట్ల రూపాయలు నియోజకవర్గ వ్యాప్తంగా విద్యా వ్యాప్తికి ఖర్చు

అమ్మ ఆదర్శ పాఠశాల ద్వారా పాఠశాలల మైనర్ రిపేర్లకు బలోపేతం

తన గెలుపులో ఉపాధ్యాయుల కృషి తన జీవితాంతం మర్చిపోలేను

కాంగ్రెస్ ప్రభుత్వం ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించింది

జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించిన ఎమ్మెల్యే బాలు నాయక్,ఎంఈఓ మాతృనాయక్

ఎమ్మెల్యే బాలును ఘనంగా సన్మానించిన ఉపాధ్యాయులు

దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్

దేవరకొండ నీలగిరి వార్త

విద్యా వ్యాప్తి కోసం ఉపాధ్యాయుల కృషి వెలకట్టలేనిదని దేవరకొండ ఎమ్మెల్యే బాలు నాయక్ అన్నారు. సోమవారం ఉపాధ్యాయ దినోత్సవం పురస్కరించుకొని కొండమల్లేపల్లి దేవరకొండ మండలాలకు చెందిన ఉత్తమ 41 మంది ఉపాధ్యాయిని ఉపాధ్యాయులను దేవరకొండ విద్యాశాఖ ఆధ్వర్యంలో సోమవారం పి.పి.ఆర్ ఫంక్షన్ హాల్ లో ఏర్పాటుచేసిన సన్మాన కార్యక్రమంలో పాల్గొని ఎంఈఓ మాతృనాయక్ ఉపాధ్యాయ సంఘం నాయకులు ఉపాధ్యాయులతో కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి ఉపాధ్యాయులను ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులకు పూలమాలలు వేసి శాలువాతో సత్కరించి ప్రశంసా పత్రం జ్ఞాపికను అందించి ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే బాలు నాయక్ మాట్లాడుతూ ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకొని తనను ఆహ్వానించే కార్యక్రమానికి విచ్చేసిన ఎంఈఓ మాతృనాయక్ వివిధ ఉపాధ్యాయ సంఘం నాయకులు కలిసి వచ్చి తనను ఆహ్వానించారని మండల వారీగా ఉత్తమ ఉపాధ్యాయులను సన్మానించే కార్యక్రమాన్ని ఏర్పాటు చేయాలని తెలిపానని తెలిపారు. సెప్టెంబర్ 5న వివిధ కార్యక్రమాల లో నిమగ్నమై చేయలేకపోయామని ఆయన పేర్కొన్నారు. ఈ రోజున జరిగే కార్యక్రమం తనకు ఎంతో సంతోషాన్ని ఇచ్చిందని తెలిపారు. ఈ సందర్భంగా ఎంఈఓ మాతృనాయక్ మాట్లాడుతూ గత ఏడు సంవత్సరాలుగా ఈ ప్రాంతంలో ఉపాధ్యాయులను సంస్కరించి సన్మానించే కార్యక్రమాలు జరగలేదని బాలు నాయక్ ఎమ్మెల్యేగా గెలిచిన మొదటి ఉపాధ్యాయ దినోత్సవం అని పేర్కొన్నారు. రెండు మండలాల కు చెందిన 41 మంది ఉత్తమ ఉపాధ్యాయులను సన్మానించడం గొప్ప విషయం అని తెలిపారు. ఉపాధ్యాయుల పట్ల ఎమ్మెల్యే కున్న ఆసక్తి అభివృద్ధి మాటల్లో చెప్పలేమని తెలిపారు. జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో స్టావెంజర్స్ లేకపోవడంతో ఇబ్బందులు ఎదుర్కొంటున్న బాలికలకు జూన్ రెండున తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ కార్యక్రమానికి పాఠశాలకు విచ్చేసి తమ కోరిక మేరకు స్టావెంజర్స్ ని ఏర్పాటు చేసుకోవడానికి మూడు నెలలకు సరిపోను తను హార్దిక సహాయం అందించారని ఆయన తెలిపారు. ప్రభుత్వం నుండి అమ్మ ఆదర్శ పాఠశాలలో నిధులు మంజూరు కావడంతో తిరిగి స్టావెంజర్ నిధులను ఎమ్మెల్యేకు ఇవ్వడానికి వెళ్లడం జరిగిందని తెలిపారు. స్కావెంజర్ నిధులను తాను తిరిగి తీసుకోనని ఉపాధ్యాయులను సన్మానించే సెప్టెంబర్ ఐదు పురస్కరించుకొని ఉత్తమ ఉపాధ్యాయులను సన్మానించాలని కోరారు అని తెలిపారు. ఆయన యొక్క గొప్ప మనస్వత్వానికి ఉపాధ్యాయ లోకమంతా కృతజ్ఞతలు తెలియజేస్తుందని తెలిపారు. తాను ఎమ్మెల్యేగా కొనసాగినంత కాలం ఈ ప్రాంత ఉపాధ్యాయులు ప్రభుత్వ పాఠశాల బలోపేతానికి విద్యార్థుల యొక్క ఉన్నత స్థితికి కృషి చేస్తున్నారని అన్నారు. ఉపాధ్యాయులుగా అంతా ఒకే తాటిపై ఉండాలని యూనియన్లుగా వ్యక్తిగత విషయాల పట్ల తాను స్పందించనని దేవరకొండ నియోజకవర్గం లో ప్రతి పాఠశాలలను పోటీ తత్వంతో ముందుకు తీసుకెళుతున్నందుకు సంతోషంగా ఉందని అందుకు ఉపాధ్యాయులకు కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్లు తెలిపారు. ప్రారంభానికి కార్యక్రమంలో దేవరకొండ ఎంఈఓ మాతృనాయక్ దేవరకొండ మునిసిపల్ చైర్మన్ ఆలంపల్లి నరసింహ, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ ముక్కామల వెంకటయ్య గౌడ్, యువజన కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోర్ర రామ్ సింగ్ నాయక్, దేవరకొండ పిఆర్టియు మండల అధ్యక్షులు కోర్ర లోక్య నాయక్ కొండమల్లేపల్లి మండల అధ్యక్షులు ఏరుకొండ అంజయ్య, టీఎస్ టిఎఫ్ దేవరకొండ మండల హబీద్ అలీ, కొండమల్లేపల్లి మండల అధ్యక్షుడు ఆనందరావు,టి పి యు ఎస్ దేవరకొండ మండల అధ్యక్షులు శ్రీనివాస్ ,కొండ మల్లెపల్లి మండల అధ్యక్షులు సైదులు, యుటిఎఫ్ దేవరకొండ మండల అధ్యక్షులుసతీష్, కొండమల్లేపల్లి మండల అధ్యక్షులు సంజీవ్ కుమార్, రెండు మండలాల గెజిటెడ్ హెడ్మాస్టర్లు ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ అస్తిత్వాన్ని చాటి చెప్పిన ప్రజా కవి పద్మభూషణ్ కాళోజి నారాయణరావు

నీలగిరి వార్త, సూర్యాపేట టౌన్:-

తెలంగాణ అస్తిత్వాన్ని, తెలుగు భాషను, యాసను ఎలుగెత్తి తాటిచెప్పిన ప్రజా కవి, పద్మభూషణ్ కాళోజి నారాయణరావని శ్రీ శ్రీ కళావేదిక జిల్లా అధ్యక్షులు డాక్టర్ పోతుగంటి వీరాచారి అన్నారు. కాళోజి నారాయణరావు 110వ జయంతిని పురస్కరించుకొని సోమవారం నాడు శ్రీ శ్రీ కళావేదిక సూర్యాపేట జిల్లా శాఖ పక్షాన తెలంగాణ భాషా దినోత్సవ వేడుకలను తెలంగాణ తల్లి విగ్రహం దగ్గర ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కాళోజి చిత్రపటానికి పూల మాలవేసి, నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కాళోజి జయంతిని ఉద్దేశించి డాక్టర్ వీరాచారి మాట్లాడుతూ బ్రతుకంతా తెలంగాణ కోసమే అర్పించిన అక్షర తపస్వి కాళోజి అని కీర్తించారు. తెలంగాణ ఉద్యమంలో కాళోజి స్ఫూర్తి ఇమిడి ఉందని పేర్కొన్నారు. ప్రధాన కార్యదర్శి గుండెపురి ఉపేంద్ర చారి మాట్లాడుతూ నిజాం దమన నీతికి, అరాచక పాలనకు వ్యతిరేకంగా తన కలాన్ని ఎక్కుపెట్టారని, పుట్టుక నీది చావు నీది బతుకంతా సమాజానిదేనని, ఒక సిరాచుక్క లక్ష మెదళ్లకు కదలిక అన్న కాళోజి మాటలని గుర్తు చేశారు. కన్వీనర్ హమీద్ ఖాన్ మాట్లాడుతూ సాహిత్యం ప్రజలను చైతన్యం చేస్తుందని అలాంటి మంచి సాహిత్యాన్ని సమాజానికి అందించిన గొప్ప కవి కాళోజీ అని నేడు తెలంగాణ యాసకు గౌరవం దక్కడానికి కారకులే కాళోజీ యని, బడి పలుకుల భాష కాదు పలుకు బడుల భాష రావాలని కాళోజి ఆశించేవారని గుర్తు చేశారు. కాళోజి రాసిన నా గొడవ మనందరి గొడవగా స్మరించుకునే చక్కని అవకాశం దొరకడం అభినందనీయమన్నారు. శ్రీశ్రీ కళావేదిక- సూర్యాపేట జిల్లా శాఖ పక్షాన అధ్యక్షులు డా.పోతుగంటి వీరాచారి అధ్యక్షతన నిర్వహించబడిన ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి గుండెపురి ఉపేంద్ర చారి, జిల్లా కన్వీనర్ ఎస్.డి హమీద్ ఖాన్, జనగామ వీరాచారి, పూసొజు పద్మ , పిల్లి వెంకటేష్, పెరుమళ్ళ రాములు పాల్గొన్నారు.

భారత కమ్యూనిస్టు పార్టీ విస్తృత కౌన్సిల్ సమావేశం

నీలగిరి వార్త, హుజూర్ నగర్

భారత కమ్యూనిస్టు పార్టీ హుజూర్ నగర్ పట్టణ సమితి విస్తృత కౌన్సిల్ సమావేశం మామిడి వెంకయ్య అధ్యక్షతన సోమవారం స్థానిక హనుమాన్ లింగయ్య భవన్లో జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా సిపిఐ సూర్యాపేట జిల్లా కార్యదర్శి బెజవాడ వెంకటేశ్వర్లు పాల్గొని మాట్లాడుతూ తెలంగాణ సాయుధ పోరాట వారోత్సవాలను జిల్లా వ్యాప్తంగా ఘనంగా జరుపుతున్నట్లు అన్నారు. సూర్యాపేట జిల్లాకు తెలంగాణ సాయుధ పోరాటంలో ఒక ప్రత్యేక స్థానం ఉందని, ఈ ప్రాంతంలో జరుగుతున్న అరాచకాలకు వ్యతిరేకంగా ఎంతోమంది మహనీయులు దేవులపల్లి వెంకటేశ్వర రావు, భీమిరెడ్డి నరసింహారెడ్డి,దొడ్డ నర్సయ్య అనేక మంది మహనీయులను కన్న గడ్డని అభివర్ణించారు. హుజూర్ నగర్ ప్రాంతంలో చింతలమ్మ గూడెం దగ్గర తొలి అమరులు దొంతి రెడ్డి షంబిరెడ్డి,మిర్ల్టీ గోపయ్య, దాసరి లింగన్న అని తెలియజేశారు.

మొదటి రోజు చింతలపాలెం అమరవీరుల స్తూపం దగ్గర నుంచి బయలుదేరి హుజూర్ నగర్ చింతలపూడి రాములు స్థూపం వద్ద ముగుస్తుందని వారు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు కంబాల శ్రీనివాస్, హుజూర్ నగర్ సిపిఐ పట్టణ కార్యదర్శి గుండు వెంకటేశ్వర్లు,ఎ ఐ టి యు సి జిల్లా అధ్యక్షుడు జడ శ్రీనివాస్, ప్రజానాట్య మండలి జిల్లా అధ్యక్షుడు దొంతగాని సత్యనారాయణ,జిల్లా సమితి సభ్యులు యల్లావుల రమేష్,మఠంపల్లి మండల కార్యదర్శి అమరారపు పున్నయ్య, కౌలు రైతుల రాష్ట్ర కార్యదర్శి కొప్పోలు సూర్యనారాయణ,సిపిఐ మండల నాయకులు గుండా రమేష్, హుజూర్ నగర్ పట్టణ కార్యవర్గ సభ్యులు జక్కుల రమేష్,సోమగాని కృష్ణ,జెడ వెంకన్న, చెన్న గాని సైదులు,వెంకటేశ్వర్లు,యల్లావుల ఉమా, చక్రాల స్టాలిన్,సురేందర్, పాల్గొన్నారు.

శ్రీ కన్యకా పరమేశ్వరి దేవాలయంలో గణపతి పూజలు

దేవరకొండ నీలగిరి వార్త

దేవరకొండ పట్టణంలోని శ్రీ కన్యకా పరమేశ్వరి దేవాలయంలో మూడవరోజు విగ్నేశ్వరునికి దంపతులు భక్తులు పూజలు నిర్వహించారు. పంగునూరి శ్రీనివాసు లక్ష్మి, పందిరి శ్రీనివాస్ శ్రీదేవి, రవి శైలజల దంపతులు పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు చీదెళ్ళ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ 40 సంవత్సరాలుగా దేవాలయం ప్రతిష్టించి దైవ దీపమానంగా అమ్మవారిని కొలుస్తూ పూజలు నిర్వహిస్తూ కోరిన కోరికలు తీర్చే దేవాలయంగా ప్రసిద్ధికెక్కిందని తెలిపారు. ప్రతి సం వత్సరం వినాయక చవితి నవరాత్రులు స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి వివిధ కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలిపారు. వేలాదిగా భక్తులు సందర్శించి అమ్మవారి కృపకు పాత్రులు అవుతున్నారని ఆయన తెలిపారు .ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు పానుగంటి మల్లయ్య, ప్రధాన కార్యదర్శి సముద్రాల ప్రభాకర్, కోశాధికారి కొత్త సుబ్బారావు ,కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

విఘ్నేశ్వరునికి అభిషేకం

హనుమాన్ నగర్ ఎక్స్ రోడ్ లో ప్రతిష్టించిన 14వ గణేష్ ఉత్సవాలు

అంగరంగ వైభవంగా పంచామృతాలతో ఉత్సవ గణేష్ కు అభిషేకం

పెద్ద ఎత్తున హాజరైన మహిళా భక్తులు

వేద పండితులచే అభిషేకం

తీర్థ ప్రసాదాలు అందజేసిన కమిటీ

అలరించిన వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు

దేవరకొండ నీలగిరి వార్త

దేవరకొండ పట్టణంలోని తాటి కోల్ ఎక్స్ రోడ్ విడియాల నరసింహ ఇంటి వద్ద ఏర్పాటుచేసిన విగ్నేశ్వరునికి సోమవారం ఉత్సవ గణేష్ విగ్రహానికి సామూహిక అభిషేకాలు నిర్వహించారు. ఈ సందర్భంగా కమిటీ సభ్యులు మాట్లాడుతూ 14 సంవత్సరాలుగా గణేష్ విగ్రహ ప్రతిష్ట జరుపుతున్నామని వారు తెలిపారు. మొదటి రోజు విగ్రహ ప్రతిష్ట కలశం పూజ,రెండవ రోజు గరిక పూజ ,మూడవరోజు గణేష్ ఉత్సవ విగ్రహానికి అభిషేకాలు నిర్వహించామని గణనాథుని యొక్క కృపాకటాక్షాలు ప్రజలందరిపై ఉండాలని కోరారు.ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలను అందించారు.

మిషన్ పరివర్తన కార్యక్రమం

నాంపల్లి నీలగిరి వార్త సెప్టెంబర్,09:

మండల కేంద్రంలోని స్థానిక కస్తూరిబా గాంధీ పాఠశాలలో ఎస్సై మొగుళ్ళ శోభన్ బాబు సమక్షంలో సోమవారం నల్లగొండ జిల్లా జాగృతి పోలీస్ కళాబృందంతో కలిసి మిషన్ పరివర్తన్ అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా విద్యార్థులకు మాదకద్రవ్యాల పైన, సెల్ఫోన్ వాడకం పైన వచ్చే దుష్ప్రభావాలను కళాబృందం పాటల రూపంలో ప్రదర్శించారు. అనంతరం నాంపల్లి ఎస్సై విద్యార్థులను ద్దేశించి ప్రసంగించారు. విద్యార్థులు మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలన్నారు. నేటి సమాజంలో ఆడపిల్లలపై జరుగుతున్న ఆకృత్యాల నుండి కాపాడుకోవడం ఎలాగో వివరించారు. విద్యార్థులకు ఎలాంటి సమస్యలు వచ్చినా పరిష్కరిస్తామని చెప్పారు.ఈ కార్యక్రమంలో భాగంగా ప్రజా కవి కాళోజి జయంతిని, తెలుగు భాషా దినోత్సవం ఘనంగా నిర్వహించారు. నల్లగొండ జాగృతి పోలీస్ కళాబృందం, నాంపల్లి పోలీస్ స్టేషన్ పరిధి పీజీ సిఆర్టీలు మల్లీశ్వరి, మమతా మరియు సిఆర్టి లు లలితవాణి, జానీ బేగం, రేవతి , ఏఎన్ఎం స్రవంతి, పిఈటి విద్యావతి, క్రాప్ టీచర్ ఆరుద్ర తదితరులు పాల్గొన్నారు.

గణనాధుడికి ప్రత్యేక పూజలు నిర్వహించిన కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్

శేరిలింగంపల్లి నీలగిరి వార్త

వినాయక చవితి పండుగను పురస్కరించుకుని శేరిలింగంపల్లి డివిజన్ లోగల శ్రీరాంనగర్ సీ బ్లాక్ లో ఏర్పాటు చేసిన గణపతి మండపం వద్ద శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా కమిటీ సభ్యులు కార్పొరేటర్ ని ఘనంగా సన్మానించి ప్రసాదం అందజేశారు. అనంతరం అన్నదాన కార్యక్రమంలో పాల్గొని భక్తులకు స్వయంగా వడ్డించారు. ఈ కార్యక్రమంలో కొయ్యాడ లక్ష్మణ్ యాదవ్, గోపాల్ యాదవ్, ఆర్గనైజర్స్ రవి కిరణ్, రంజిత్ సాగర్, ప్రకాష్, సుధాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

జీహెచ్ఎంసీ స్వచ్ఛ అటో టిప్పర్స్ యూనియన్ కార్యాలయంలో అన్నదానం

శేరిలింగంపల్లి నీలగిరి వార్త

వినాయక చవితి నవరాత్రి ఉత్సవాల్లో మూడవ రోజైన సోమవారం నాడు జీహెచ్ఎంసీ స్వచ్ఛ అటో టిప్పర్స్ రిక్షా డ్రైవర్స్ యూనియన్ కార్యాలయం వద్ద పెద్ద ఎత్తున అన్నదాన కార్యక్రమాలు జరిగాయి. తెలంగాణ రాష్ట్ర స్వచ్ఛ అటో టిప్పర్స్ రిక్షా డ్రైవర్స్ యూనియన్ జాయింట్ యాక్షన్ కమిటీ చైర్మన్ ఎత్తరి గోపి ఆధ్వర్యంలో శేరిలింగంపల్లి నియోజకవర్గం పరిధిలోని జగద్గిరిగుట్టలోని వెంకటేశ్వర కాలనీలో గల ఈ కార్యక్రమంలో ఈ అన్నదాన కార్యక్రమాలు ఘనంగా జరిగాయి.కార్యక్రమంలో ఏర్పాటు చేసిన గణనాథుడుకి పూజలు చేసిన అనంతరం వచ్చిన భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేసి ఈ కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రైవేటు డ్రైవర్స్ యూనియన్ అధ్యక్షుడు చెవిటి వెంకన్న, బాలానగర్ కన్వీనర్ బి.కుమార్, అడ్డుకట్ట అధ్యక్షుడు కుమార్,ఎ.శ్రీను,ఎ.కృష్ణ,ఎ.రాజు ,లోకేష్, చిరంజీవి తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు . వెంకటేశ్వర కాలనీలో భక్తులే కాకుండా పరిసర ప్రాంతాల కాలనీ వాసులు ఈ కార్యక్రమంలో పాల్గొని అన్న ప్రసాదాలు స్వీకరించారు.

ముఖ్య మంత్రి సహాయ నిధి ద్వారా మంజూరైన బాధితులకు అందించిన ఎమ్మెల్యే గాంధీ, పాల్గొన్న కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్

శేరిలింగంపల్లి నీలగిరి వార్త

శేరిలింగంపల్లి డివిజన్ లోగల పాపిరెడ్డి కాలనీలోని దయాకర్ భార్య యాదమ్మకు వైద్య ఖర్చుల నిమిత్తం ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా రెండులక్షల యాభై వేల రూపాయలను మంజూరు చేయించి, వారి కుటుంబీకులకు శేరిలింగంపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ , శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ స్వయంగా బాధిత కుటుంబీకులకు అందించారు. ఈ సందర్భంగా బాధితులు సంతోషాన్ని వ్యక్తపరుస్తూ ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ కి శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్‌కి కృతజ్ఞతా భావంతో హృదయపూర్వ కంగా ధన్యవాదాలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే, కార్పొరేటర్ మాట్లాడుతూ..ముఖ్యమంత్రి సహాయనిధి ప్రతి ఒక్కరికి అండగా ఉంటుందని తెలియజేస్తూ ముఖ్యమంత్రి సహాయనిధి పథకాన్ని అర్హులైన వారు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

ఘనంగా 3వ రోజు గణనాధుని నిమ్మర్జనం చేసిన రాగం అనిరుధ్ యాదవ్

శేరిలింగంపల్లి నీలగిరి వార్త



శేరిలింగంపల్లి లో గల నల్లగండ్ల లక్ష్మి విహార్ ఫేస్ 2 రాగం వారి స్వ గృహం నుండి శేరి లింగంపల్లి కార్పొరే టర్ రాగం నాగేం దర్ యాదవ్ ఆధ్వర్యంలో నల్లగం డ్ల చెరువు లో గణేసుడిని నిమ్మ ర్జనం చేసిన రాష్ట్ర యువజన నాయ కులు రాగం అనిరుధ్ యాదవ్ వారితో పాటుగా రాగం అభిషేక్ యాదవ్, కొయ్యాడ లక్ష్మణ్ యాదవ్, గోపాల్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

కూకట్పల్లి ప్రభుత్వ పాఠశాలలో వందమంది ఉపాధ్యాయులను సన్మానించిన కూకట్పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్

శేరిలింగంపల్లి నీలగిరి వార్త

చదువుతూనే సమాజంలో మార్పు సాధ్యమని తల్లిదండ్రుల తర్వాత గురువే స్థానమని అలాగే గురువులను గౌరవించు కోవడం మన సంప్రదాయం బండి రమేష్ అన్నారు. టీచర్స్ సందర్భంగా పురస్కరించుకొని సోమవారం కూకట్పల్లిలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో కూకట్పల్లి మండల పరిధిలోని 100 ఉపాధ్యాయులను ఎప్పుడు శ్రీకాంత్ పటేల్ ఆధ్వర్యంలో బండి రమేష్ ఘనంగా సత్కరించారు ఈ సందర్భంగా బండి రమేష్ మాట్లాడుతూ మన ప్రియతమ నాయకుడు ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం విద్యకు వైద్యానికి అత్యధిక ప్రాధాన్యతను ఇస్తుందన్నారు. ఇటీవల తెలంగాణ ప్రభుత్వం కేటాయించినా 10 కోట్ల నిధుల్లో రెండు కోట్ల 30 లక్షల రూపాయలు పాఠశాల సౌకర్యాలకు ఏర్పట్ల కోసం కేటాయిం చడం జరిగింది అన్నారు. కూకట్పల్లి మండల పరిధిలోని పలు స్కూళ్లలో సౌకర్యాలు అన్నిటిని ఈ సందర్భంగా ఉపా ధ్యాయులు రమేష్ దృష్టికి తీసుకువచ్చారు తక్షణమే స్పందిం చి ఆయన ప్రత్యేక నిధులు కేటాయిస్తామని తెలియజేశారు అనంతరం కేక్ కట్ చేసి అందరికీ పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో పుష్పా రెడ్డి, గొట్టుముక్కల వెంకటేశ్వరరావు, లక్ష్మయ్య ,మేకల రమేష్, శివ చౌదరి ,బచ్చు మల్లీ, అరుణ్ ,జ్యోతి ,కృష్ణవేణి, తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా కాళోజీ జయంతి వేడుకలను నిర్వహించారు

మల్కాజ్గిరి నీలగిరి వార్త ప్రతినిధి

ప్రభుత్వ డిగ్రీ కళాశాల మల్కాజిగిరిలో నేడు కాళోజీ జయంతి వేడుకలను తెలుగు విభాగం ఆధ్వర్యములో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య వక్తగా వ్యహరిం చిన సంగిశెట్టి శ్రీనివాస్ తెలంగాణ ప్రత్యేక ఉద్యమంలో, ముల్కీ ఉద్యమంలో ఆయన జీవితకాలంలో జరిగిన అన్ని ప్రజా ఉద్యమాలలో పాల్గొని, తెలంగాణ ఆత్మ గౌరవం మన భాష అని. నీళ్ళు, నిధులు, నియామకాలతో పాటు తెలంగాణ భాషకు కూడా ప్రాధాన్యత నిచ్చారని, జీవనోపాధి కొరకు అన్య భాషలు నేర్చుకోక తప్పదని, మన భాషను మాత్రం మరచి పోవద్దని కాళోజీ అన్యభాషలు నేర్చి ఆంధ్రంబు రాదంచు సకిలించు ఆంధ్రుడా చావవెందుకురా అని ఘాటుగా విమ ర్శించారని ఒకే ఊపిరి తిత్తు ఉన్నప్పటికీ 87 సం వయసు లోకూడా పౌర హక్కుల కోసం ప్రజా ఉద్యమాన్ని చేసిన ఆయన నిరాడంబర జీవన శైలి,తెలంగాణ ప్రజలకే అం కితమైన జీవితం అందరూ ఆదర్శంగా తీసుకోవాలని, తెలంగాణ భాషా ఔన్నత్యాన్ని కాపాడిన ఆయన జీవితం అం దరికీ స్ఫూర్తి దాయకమని విద్యార్థులకు సందేశాన్నం దించారు.పుట్టుక, చావు తప్ప నడిమి జీవితాన్నంతా ప్రజా ఉద్యమాలకే అంకితం చేసిన కాళోజీ భావి తరాలకు ఆదర్శమని, ఒక్క సిరా చుక్క లక్ష మెదళ్ల కదలిక అంటూ రచనా వ్యాసంగాన్ని మొదలుపెట్టి ప్రజల గోడును తన గొడవగా వెల్లడించాడని, అన్యాయాన్ని ఎదిరించి వాడే నాకారాధ్యుడు అంటూ అందరికీ ఆదర్శప్రాయంగా నిలిచాడు కాళోజీ అని తెలుగు విభాగాధిపతి పప్పుల శైలజ అన్నారు. ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన కళాశాల ఇంఛార్జి ప్రిన్సిపల్ డా అడవి రాజుగారు తెలంగాణా భాషా దినోత్సవం సందర్భంగా ఆంధ్ర పాలకుల నిర్లక్యానికి గురైన మన భాషను, మన సంస్కృతిని కాపాడుకోవాలని విద్యార్థులకు సం దేశాన్నందించారు. కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డా జగన్ మాట్లాడుతూ కాళోజీ అటు నిజాంను, రాష్ట్రం ఏర్పడిన తరువాత మన దేశనాయకులను వ్యతిరేకించాడని అన్యాయం ఎవరు చేసినా సహించలేదని విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు బి శోభన్ బాబు డా రాజేశ్ కుమార్, డా అహల్య, డా.వెంకట రెడ్డి, డా. ప్రదీప్, డా.హరిత, డా లలిత, స్వాతి ఇతర అధ్యాపక బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

గణేష్ నిమజ్జనం ఏర్పాటులను పరిశీలించిన రాచకొండ పోలీసు కమీషనర్ సుధీర్ బాబు

ఎల్బీనగర్ నీలగిరి వార్త (సెప్టెంబరు 9):

గణేష్ నిమజ్జనం ఏర్పాట్ల పరిశీలనలో భాగంగా రాచకొండ సీపీ సుధీర్ బాబు ఐపిఎస్ సోమవారం సరూర్ నగర్ చెరువును సందర్శించారు. అనంతరం అధికారులతో మాట్లాడి వారికి దిశానిర్దేశం చేశారు. మీడియాతో మాట్లాడుతూ ప్రతి సంవత్సరంలాగే ఈ సంవత్సరం కూడా రాచకొండ పరిధిలో గణేష్ నవరాత్రి ఉత్సవాలు సజావుగా సాగేలా అన్ని రకాల చర్యలు తీసుకుంటున్నామని కమీషనర్ పేర్కొన్నారు. సరూర్ నగర్ లో నిమజ్జనం కోసం 8 క్రేన్లు ఏర్పాటు చేస్తామని, జిహెచ్ఎంసి సహకారంతో బారికేడ్లు, మంచినీటి వసతి, గజ ఈతగాళ్లు, లైటింగ్ వంటి సౌకర్యాలు కల్పిస్తున్నామన్నారు. నిమజ్జనం రోజున ఎలాంటి అవాంఛిత సంఘటనలు జరగకుండా 55 సీసీటీవీలను ఏర్పాటు చేశామని, అన్ని ప్రభుత్వ శాఖల అధికారులతో సమన్వయ సమావేశం నిర్వహించామని ఈసారి మరింత కట్టుదిట్టమైన భద్రత చర్యలతో నిమజ్జనం ప్రశాంతంగా నిర్వహిస్తామని కమిషనర్ తెలిపారు. కమిషనర్ వెంట డిసిపి ప్రవీణ్ కుమార్ ఐపిఎస్ మరియు ఇతర అధికారులు ఉన్నారు.

జీనియ్స్ బుక్ ఆఫ్ రికార్డ్ అందుకున్న వికలాంగుడు నరేష్

వికలాంగుడు ఓదెల నరేష్ చేసినటువంటి సేవ కార్యక్రమలను గుర్తించి జీనియ్స్ బుక్ ఆఫ్ రికార్డ్ అందుకున్నారు

నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి

కరీంనగర్ జిల్లా గంగాధర మండలం గర్శకుర్తి గ్రామానికి చెందిన ఒక నిరుపేద కుటుంబనికి చెందిన ఒక మధ్య తరగతి కుటుంబనికి చెందిన వికలాంగుడు ఓదెల నరేష్ వికలాంగుడు నరేష్ డిగ్రీ ఐటిఐ వరకు చదువు కున్నాడు ఉద్యోగం కోసం నానా ఇబ్బందులు నానా అవస్థలు పడుతున్నాడు 2011 నుండి అనేక రకాల పోటీ పరీక్షలు రాసిన కానీ ఏనాడు విజయం దక్కలేదని కన్నీరు మున్నీరయ్యాడు రాజన్న సన్నిధిలో చిన్న చిన్న పనులు చేస్తూ జీవిస్తున్నాడు 2016 నుండి అనేక రాకల సేవ కార్యక్రమలు చేస్తున్నాడు కళ్ళు లేని వాళ్లకు చేతులు లేని వాళ్లకు గుడ్డి వాళ్లకు మూగ వాళ్లకు చెవిటి వాళ్లకు మతి స్థిమితం లేని వాళ్లకు ఇలా రకరకాల సేవా కార్యక్రమాలు చేస్తున్నాడు వారి తల్లిదండ్రులు పనిచేయని స్థితిలో ఉన్నా గాని తను కూలి పని చేసుకుంటూ వచ్చిన కొంత డబ్బుతో ఇలా సేవా కార్యక్రమాలు చేస్తున్నాడు ఈ సేవ కార్యక్రమాలను గుర్తించి కళ సుబ్బారావు కళావేదిక శ్రీ త్యాగరాజ గాన సభ చిక్కడపల్లి హైదరాబాద్ లో గిన్నిస్ బుక్ ఆఫ్ రికార్డు ఇంటర్నేషనల్ సర్టిఫికెట్ అందుకున్నారు వికలాంగుడు ఓదెల నరేష్ ఇంకా మంచి అవార్డులు మారెన్నో పొందాలని ఇంకా అందరితో మంచి సేవలు చేస్తూ పేరు తెచ్చుకోవాలని కోరుతున్నాము అని తెలిపారు.

కాళోజీ జయంతి మరియు తెలంగాణ భాషా దినోత్సవ వేడుకలు

నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి

వేములవాడ పట్టణంలో మైనార్టీ కళాశాల పాఠశాల మరియు ఐఎస్ఓ గుర్తింపు పొందిన అంతర్జాతీయ సాహితీ సంస్థ శ్రీశ్రీ కళావేదిక సంయుక్త ఆధ్వర్యంలో టీజిఏంఆర్ఎస్ ప్రిన్సిపల్ లక్ష్మీనారాయణ సహకారం తో ఇన్చార్జి ప్రిన్సిపాల్ ప్రసాద్ పిజిటి అధ్యక్షతన నేడు తెలంగాణ మైనార్టీ రెసిడెన్షియల్ స్కూల్ కాలేజీ వేములవాడ బాయ్స్ లో కాళోజీ జయంతి వేడు కలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం జరిగినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో శ్రీశ్రీ కళావేదిక సంస్థ జాతీయ యువజన ఉపాధ్యక్షులు కవి ప్రముఖసూక్ష్మ కళాకారుడు సైకత శిల్పి ఆర్ట్ టీచర్ ఆచార్య గాలిపెల్లి చోళేశ్వర్ చారి మాట్లాడుతూ తెలంగాణలో వ్యాస మరియు భాషా ప్రవీణ్యాన్ని వెలుగులోకి తీసుకొచ్చినటువంటి వ్యక్తి అని నిజాం ఆకృ త్యాలకు ధిక్కరించి తన సాహిత్యంతో ప్రజల్ని చైతన్యపరిచిన ప్రజాకవిగా మరియు సాహితీరంగంలో అనేక విప్లవాత్మక మార్పులు తీసుకొచ్చినటువంటి వ్యక్తిగా శ్రీశ్రీ లాంటి కవులు కూడా ఇతనే ఫ్రెంచ్ పోరాట రచయితలతో పోల్చినటువంటి సందర్భాల్లో ఎన్నో ఉన్నాయి. కాళోజి తెలంగాణ యొక్క స్వరం కాళోజీ తెలంగాణ యొక్క భాష కాళోజి తెలంగాణ యొక్క జీవనాడి అని చారి తెలిపారు ఈ సందర్భంగా ఉపా ధ్యాయులు మాట్లాడుతూ తెలంగాణ అస్తిత్వ పోరాటంలో తొలిదశలో విముక్తి పోరాటంలో పాల్గొన్నటువంటి వ్యక్తి స్వతంత్ర సమరయోధులు అని కొనియాడారు ఇన్చార్జి ప్రిన్సి పాల్ ప్రసాద్ మాట్లాడుతూ తెలంగాణ భాషా పట్ల కవులు సాహిత్యం పట్ల విద్యార్థులు మక్కువ పెంచుకోవాలని విద్యార్థులు స్ఫూర్తి దాయకంగా కాళోజీని తీసుకోవాలని తెలిపారు విద్యార్థులు కాళోజీ యొక్క జీవిత చరిత్రని మరియు వ్యాసం రూపంలో తెలిపి ఘనంగా నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు కాళోజీ యొక్క గొప్పతనం గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో కళాశాల పాఠశాల ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు ప్రవీణ్ ప్రవీణ భార్గవి ఉస్మాన్ రెహనా ఎల్ఎస్ భరత్ రమేష్ చారి మరియు భోజనేతర సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఇంతటి మహత్తర అవకాశాన్ని కల్పించిన శ్రీశ్రీ కళావేదిక అంతర్జాతీయ చైర్మన్ డాక్టర్ కత్తిమండ ప్రతాప్ అంతర్జాతీయ కన్వీనర్ కొల్లి రమావతి మరియు శ్రీశ్రీ కళావేదిక కి కృతజ్ఞతలు తెలిపారు.

కాంగ్రెస్ పార్టీలో వెనుకబడిన తరగతులు సముచిత స్థానం ఉంటుంది

కూకట్పల్లి ఇంచార్జ్ బండి రమేష్

శేరిలింగంపల్లి నీలగిరి వార్త

పార్టీ కష్టకాల సమయంలో ఉన్నప్పుడు పార్టీ కోసం పని చేసిన వారికి తగిన గుర్తింపు ఉంటుందని పేర్కొన్నారు తెలం గాణ బిసి కమిషన్ చైర్మన్ గా నియమితులైన గోపిశెట్టి నిరం జన్ ని సోమవారం ఖైరతాబాద్ లోని అయిన కార్యాలయంలో కలిసి పూల బుక్కే ఇచ్చి అభినందనలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో కూకట్పల్లి నాయకులు గొట్టేముక్కల వెం కటేశ్వరరావు , పుష్ప రెడ్డి ,శ్రీకాంత్ పటేల్ , లక్ష్మయ్య , గంధం రాజు, శివ చౌదరి, బచ్చు మల్లీ , నయీమ్ జ్యోతి కృష్ణవేణి జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్‌ని కలిసిన నల్లగండ్ల వెజిటేబుల్ మార్కెట్ కమిటీ సభ్యులు

శేరిలింగంపల్లి నీలగిరి వార్త

శేరిలింగంపల్లి డివిజన్ లోగల నల్లగండ్ల వెజిటేబుల్ మార్కెట్ చైర్మెన్ సభ్యులు శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేం దర్ యాదవ్‌ని వారి స్వగృహంలో మర్యాదపూర్వకంగా కలిసి మార్కెట్ అభివృద్ధికి చేపట్టవలసిన పలు పనులను కార్పొరేటర్ కి వివరించగా వారు సానుకూలంగా స్పందించి మార్కెట్ అభివృద్ధికి సాయి శక్తుల కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ ప్రెసిడెంట్ వీరేశం గౌడ్, వైస్ ప్రెసిడెంట్ ఖాజా పాషా, ట్రెజరర్ శ్రీనివాస్, పాండు, సాయి, మొయిస్, సల్మాన్, మల్లేష్, సాయి, లాల, చిన్న, షరీఫ్ తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా విఘ్నేశ్వరుని వేడుకలు

హయత్ నగర్ నీలగిరి వార్త (సెప్టెంబరు 8):

గణేష్ నవరాత్రి ఉత్సవాలలో భాగంగా రంగారెడ్డి జిల్లా పెద్ద అంబర్పేట పురపాలక సంఘం 4వ, వార్డు లోని సాయి నగర్ కాలనీ ఫేస్-2, సాయి నగర కాలనీ ఫేస్-3, యాదాద్రి నగర్, శాంతి నగర్ కాలనీల లోని పలు గణేష్ మండపాల కమిటీ సభ్యుల ఆహ్వానం మేరకు స్థానిక కౌన్సిలర్ వడ్డేపల్లి విద్యా విజేందర్ రెడ్డి గణనాథుడిని కుటుంబ సమేతంగా దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించి ఆశీస్సులు అందుకున్నారు.

వైదేహి నగర్‌లోని గణణాథుని పూజలో పాల్గొన్న ఎమ్మెల్సీ గోరెటి వెంకన్న

హయత్ నగర్ నీలగిరి వార్త (సెప్టెంబరు9):

గణేష్ నవరాత్రి ఉత్సవాలలో భాగంగా వనస్థలి పురం వైదేహి నగర్ లోని మండపాల కమిటీ సభ్యుల ఆహ్వానం మేరకు శాసనమండలి సభ్యులు గోరెటి వెంకన్న గణనాథుడిని దర్శిం చుకుని ప్రత్యేక పూజలు నిర్వహించి, గణణాథుని ఆశీస్సులు అందుకున్నారు. ఈ కార్యక్రమంలో సామాజిక కార్యకర్త చేవూరి శంకర్,రాజేష్, రామకృష్ణ, రామచంద్రం గౌడ్, చంద్రమౌళి గౌడ్, గోవర్ధన్ రెడ్డి, వెంకటేష్ గౌడ్, అనిల్ ,చైతన్య తదితరులు పాల్గొన్నారు.

బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో గణనాధుని వద్ద అన్నదాన కార్యక్రమం

అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న చల్మెడ లక్ష్మీనరసింహారావు

నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి

వేములవాడ పట్టణంలోని తెలంగాణ చౌక్‌లో బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన గణ నాధుని వద్ద అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న నియో జకవర్గ ఇన్చార్జి చల్మెడ లక్ష్మీనరసింహరావు వేముల మున్సిపల్ చైర్పర్సన్ రామతీర్థపు మాధవి రాజు కౌన్సిలర్లు బిఆర్ఎస్ ప్రజాప్రతినిధులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొని అన్నదాన కార్యక్రమం విజయ వంతం చేశారు.

బీబీపేట శ్రీ భక్త మార్కండేయ పద్మశాలి సంఘ ఎన్నికలు

కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:

శ్రీ భక్త మార్కండేయ పద్మశాలి సంఘం బీబీపేట , అధ్యక్ష కార్యవర్గ ఎన్నికలు జరిగాయి. అధ్యక్షుడు తుమ్మ రాజేందర్, ఉపాధ్యక్షుడు దుడుగు రమేష్, ప్రధాన కార్యదర్శి చందుపట్ల పురుషోత్తం , కోశాధికారి గడ్డం నరేష్ మరియు, కార్యదర్శి తుమ్మ మహేందర్ సలహాదారులు చందుపట్ల శ్రీహరి, బత్తిని జనార్దన్, సిరిగాద నాగరాజు మరియు బోడ ఆనందం కార్యవర్గ సభ్యులు చందుపట్ల సందీప్, చింతకింది వేణు, దుడుగు గణేష్, క్యాదరి రాజు, మామిడాల రమేష్ మరియు మచ్చ రాజు లు ఏకగ్రీవంగా ఎన్నిక అయ్యారు. కార్యక్రమంలో కామారెడ్డి జిల్లా పద్మశాలి సంఘం డివిజన్ అధ్యక్షులు తుమ్మ మచ్చేందర్ వారికి సన్మానం చేసి అభినందించారు. కార్యక్రమంలో చందుపట్ల విఠల్, అంకాలం నరేందర్, తుమ్మ రవీందర్,కొలమద్ది వెంకటేశం మరియు సబ్యులు అధిగ సంఖ్యలో పాల్గొన్నారు.

మున్సిపల్ కార్యాలయంలో శ్రీ కాళోజీ నారాయణరావు జయంతి వేడుకలు

కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:

కామారెడ్డి పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలో సోమవారం శ్రీ కాళోజి నారాయణరావు జయంతి సందర్భంగా చైర్పర్సన్ మాట్లాడుతూ.తెలంగాణ యాస భాష ఆస్తిత్వం తన జీవితాన్ని అంకితం చేసిన ప్రజా కవి తెలంగాణ సాంస్కృతిక సారథి శ్రీ కాళోజి నారాయణరావు జయంతి సందర్భంగా, పట్టణ కౌన్సిలర్లతో మరియు మున్సిపల్ సిబ్బందితో కలిసి పూలమాల వేసిన మున్సిపల్ చైర్పర్సన్ గడ్డం ఇందుప్రియ చంద్రశేఖర్ రెడ్డి.

కాళోజీ నారాయణరావు సేవలు మరువలేనివి

- కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్
- ఘనంగా జయంతి వేడుకలు

కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:

కవి కాళోజీ నారాయణరావు సేవలు మరువలేనివని కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అన్నారు. కాళోజీ నారాయణరావు జయంతి వేడుకల సందర్భంగా జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో జిల్లా యువజన క్రీడల శాఖ, ఆధ్వర్యంలో సోమవారం ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కలెక్టర్‌హాజరయ్యారు. ముందుగా జ్యోతి ప్రజ్వలన చేశారు. అనంతరం కాళోజీ చిత్ర పటానికి కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్, అదనపు కలెక్టర్ శ్రీనివాస్ రెడ్డి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సిపిఓ రాజారాం, డీవైఎస్ఓ జగన్నాథం, ఆయా శాఖల ఉన్నతాధికారులు తదితరులు పాల్గొన్నారు.

అన్నదానంతో పాటు వస్త్రదానం

అన్నపూర్ణే సదాపూర్ణే శంకరప్రాణవల్లభే ఎ
జ్ఞానవైరాగ్య సిద్ధ్యర్థం భిక్షాందేహి చ పార్వతి!
మై వేములవాడ చారిటబుల్ ట్రస్ట్

నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి

వేములవాడ రాజన్న పరిధిలో దాతల సహకారంతో ట్రస్ట్ ఆధ్వర్యంలో 1233 రోజులుగా నిర్వహిస్తున్న అన్నదాన కార్యక్రమంలో భాగంగా సోమవారం రోజున లక్ష్మీగణపతి కాంప్లెక్స్ రాజన్న భీమేశ్వర ఆలయాల వద్ద ఉన్న పేదలకు మరియూ అన్నార్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగిందని నేటి అన్నదాతలుగా సోమినేని బాలు రమ నక్క తిరుపతి తంగేళ్ల విజయ్ కవిత వెంకటరావుపల్లి వాస్తవ్యులు నక్క శ్రీకాంత్ సంతోష సిరిపురం వెంకవ్వ కుమారులు కొడళ్లు సత్యం నిర్మల గణేష్ స్వరూప రమేష్ అఖిల మనుమలు మనుమరాళ్లు శాశ్వత దాత లుగా జువ్వాడి స్నేహలత వెంకటేశ్వర రావు ప్రతాప స్వప్న సంపత్ నగుబోతు రవీందర్ జ్యోతి గణాచారి మఠం శైలజ సాంబశివుడు దేవరాజు ఉమ బాలచందర్ రాజు రామడుగు శ్రీలత కుమారులు కోడళ్లు రామడుగు ప్రజ్ఞ శరత్ చంద్ర రామడుగు శిరీష సాయిచంద్ర రామ డుగు శర్వాణి రవిచంద్ర దంపతులు ఉన్నారని అన్న దానానికి శాశ్వత సభ్యత్వం పొందే వారు ట్రస్టు సభ్య లను సంప్రదించాలని ట్రస్టు నిర్వాహకులు మహేష్ కోరారు. నేటి అన్నదాన కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు మధు మహేష్ చల్లా సత్తయ్య ప్రతాప నటరాజు గుమ్మడి కుమార్ పాల్గొన్నారు.

షబ్బీర్ అలీ ఫౌండేషన్‌కి తలసేమియా సికిల్ సెల్ పురస్కారం అందజేత

తలసేమియా చిన్నారుల కోసం 609 యూనిట్ల రక్తాన్ని అందజేసిన షబ్బీర్ అలీ ఫౌండేషన్

కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:

తలసేమియా చిన్నారుల కోసం షబ్బీర్ అలీ జన్మదినం సందర్భంగా 2023,2024 సంవత్సరాలలో మెగా రక్తదాన శిబిరాలను తలసేమియా వ్యాధితో బాధపడు తున్న చిన్నారుల ప్రాణాలను కాపాడడం కోసం నిర్వ హించి 609 యూనిట్ల రక్తాన్ని అందజేసినందుకు గాను తలసేమియా సికిల్ సెల్ సొసైటీ హైదరాబాద్ వారు అందజేసిన పురస్కారాన్ని షబ్బీర్ అలీ ఫౌండేషన్ నిర్వా హకులు, యువజన కాంగ్రెస్ పార్టీ కామారెడ్డి జిల్లా అధ్యక్షుడు మహమ్మద్ ఇలియాస్‌కు అందజేయడం జరిగిందని ఐవిఎఫ్ సేవాదళ్ రాష్ట్ర చైర్మన్ రెడ్ క్రాస్ జిల్లా సమన్వయకర్త డాక్టర్ బాలు తెలియజేశారు.
ఈ సందర్భంగా డాక్టర్ బాలు మాట్లాడుతూ తలసే మియా వ్యాధితో బాధపడే చిన్నారులకు ప్రతి 15 రోజులకు యూనిట్ రక్తం అవసరం ఉంటుందని అలాంటి చిన్నారుల ప్రాణాలను కాపాడడం కోసం షబ్బీర్ అలీ జన్మదినం సందర్భంగా మెగా రక్తదాన శిబిరాలను ఏర్పాటు చేయడం అభినందనీయమని షబ్బీర్ అలీ ఫౌండేషన్‌కి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియ జేశారు.ప్రతి సంవత్సరం ఇలాంటి మెగా రక్తదాన శిబిరాలను ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు.
ఈ కార్యక్రమంలో కామారెడ్డి రక్తదాతల సమూహ ప్రధాన కార్యదర్శి గంప ప్రసాద్,ఉపాధ్యక్షులు జమీల్, సలహాదారులు వెంకటరమణ లు పాల్గొనడం జరిగింది.

పూలే విగ్రహానికి వినతి పత్రం

- నీల నాగరాజు
- బీసీ విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షులు

కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:

జిల్లా కేంద్రంలోని మున్సిపల్ ఆఫీస్ దగ్గర ఉన్న మ హాత్మా జ్యోతి బాపూలే విగ్రహానికి వినతి పత్రం సమ ర్పించిన బీసీ సంఘం నాయకులు.ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు నీల నాగరాజ్ మాట్లాడుతూ స్థానిక సం స్థల ఎన్నికల్లో బీసీ లకు 42 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలని అన్నారు.గత ప్రభుత్వం బీసీ రిజర్వేషన్లను 34 శాతం నుండి 22 శాతానికి తగ్గించి బీసీలకు తీరని అన్యాయం చేసిందని అన్నారు.ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ కామారెడ్డి డిక్లరేషన్ లో హామీలు ఇచ్చిన విధంగా సమగ్ర కులగణన సర్వే వెంటనే చేపట్టి బీసీ రిజర్వేషన్లను 42 శాతానికి పెంచిన తర్వాతే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని లేని పక్షంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చ రించారు.రిజర్వేషన్లు పెంచని పక్షంలో ఉద్యమాన్ని ఉధృతం చేసి ప్రభుత్వాన్ని గద్దె దింపే వరకు పోరాటాన్ని ఉధృతం చేస్తామని అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్.దయాకర్, సుమేర్,రాహుల్, రవి, విజయ్ తదితరులు పాల్గొన్నారు.

వాగులో పడి వ్యక్తి మృతి..

మానవత్వానికి ప్రతీక మందమర్రి పోలీస్

నీలగిరి వార్త ప్రతినిధి ఆదిలాబాద్ అనిల్ భగత్ :

మందమర్రి పట్టణంలోని కోల్ బెల్ట్ మార్గంలో ప్రమా దకరమైన మలుపు వద్ద వాగులో పడి వ్యక్తి మృతి చెం దిన ఘటన ఆలస్యంగా వెలుగుచూసింది. ప్రాణహిత కాలనీలో నివాసం ఉంటూ కూలి పనులు చేస్తూ జీవనం సాగిస్తుండేవారు గాదె శ్రీనివాస్. ఆదివారం మధ్యాహ్నం ఇంటి నుంచి వెళ్లిన శ్రీనివాస్ తిరిగి రాకపోవడంతో శ్రీనివాస్ పని చేస్తూ నిత్యం ఉండే మూల మలుపు మైసమ్మ తల్లి ఆలయం వద్దకు మృతుడి భార్య రమాదేవి వెళ్లి వెతికారు. శ్రీనివాస్ మృతదేహం వాగులో కనిపిం చడంతో కూలి నాలి చేసి పొట్ట పోసుకునే కుటుంబం అంటూ మైసమ్మ తల్లి సాక్షిగా రమాదేవి రోదనలు మిన్నంటాయి. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకున్నారు. శ్రీనివాస్ మృతదేహాన్ని నీటిలో నుండి వెలికితీసేందుకు అక్కడ ఉన్న వారు ముందుకు రాకపోవడంతో ఘటన స్థలానికి చేరుకున్న ఎస్సై రాజశేఖర్ రంగంలోకి దిగారు. వాగులోకి దిగి మృతదేహాన్ని స్ట్రెచ్చర్ పై మోస్తూ రోడ్డు పైకి ఎస్సై రాజశేఖర్ మరో ఏ ఎస్సై మాజిద్ ఖాన్ స్వయంగా తీసుకరవడం చూసిన వాహనదారులు మానవత్వానికి నిలువుటద్దం మందమర్రి పోలీస్ అంటూ చెప్పుకొ చ్చారు. పోస్ట్ మార్టం నిమిత్తం మృతదేహాన్ని జిల్లా ఆసుపత్రికి తరలిస్తు అన్ని కోణాల్లో కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై రాజశేఖర్ తెలిపారు. ఎస్సై వెంట సిబ్బంది సురేందర్, శ్రవణ్ తదితరులు ఉన్నారు.

డిపిఆర్ఓగా ఎన్. భీమ్ కుమార్ బాధ్యతలు స్వీకరణ

కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:

కామారెడ్డి డిపిఆర్ఓగా ఎన్.భీమ్ కుమార్ సోమవారం బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ ఇంత వరకు సిద్దిపేట డిపిఆర్ఓ రవికుమార్ ఇన్చార్జి బాధ్యతలు నిర్వర్తించేవారు. డిపిఆర్ఓ భీమ్ కుమార్ హైదరాబాద్ ఐఎంపిఆర్ స్పెషల్ కమిషనర్ కార్యాలయంలో పనిచేసే బదిలీపై ఇక్కడికి వచ్చారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ ను మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందజేశారు.

రాజన్నను దర్శించుకున్న ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్

నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి

వేములవాడ రాజన్న సన్నిధిలో ధర్మపురి శాసనసభ్యులు మరియు ప్రభుత్వం విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ రాజన్న కోడె ముక్కు చెల్లించుకున్న అనంతరం స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు స్వామివారి కల్యాణ మండపంలో ఆలయ అర్చకులు వేదోక్త ఆశీర్వచనం చేసినారు ఆలయ పర్యవేక్షకులు తిరుపతిరావు శాలువాతో సత్కరించి లడ్డు ప్రసాదం అందజేశారు వీరి వెంట స్థానిక మున్సిపల్ వైస్ చైర్మన్ బింగి మహేష్ కనికరపు రాకేష్ శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

మన ఎమ్మెల్యే మదన్మోహన్ ఆదేశాల మేరకునాగిరెడ్డి గ్రామంలో హెల్త్ క్యాంప్ నిర్వహించడం జరిగింది నాగిరెడ్డిపేట గ్రామ ప్రజలు అందరు వచ్చి హెల్త్ చెకప్ చేసుకున్నారు టెస్టులు అన్ని రకాల మందులు పంపిణీ చేయడం జరిగింది నాగిరెడ్డిపేటకాంగ్రెస్ పార్టీ మండల ఉపాధ్యక్షులు లక్ష్మణ్ ఠాకూర్ క్యాంపు లో పాల్గొనడం జరిగింది మరియు విలేజ్ కమిటీ కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

మన ఎమ్మెల్యే మదన్మోహన్ ఆదేశాల మేరకునాగిరెడ్డి గ్రామంలో హెల్త్ క్యాంప్ నిర్వహించడం జరిగింది నాగిరెడ్డిపేట గ్రామ ప్రజలు అందరు వచ్చి హెల్త్ చెకప్ చేసుకున్నారు టెస్టులు అన్ని రకాల మందులు పంపిణీ చేయడం జరిగింది నాగిరెడ్డిపేటకాంగ్రెస్ పార్టీ మండల ఉపాధ్యక్షులు లక్ష్మణ్ ఠాకూర్ క్యాంపు లో పాల్గొనడం జరిగింది మరియు విలేజ్ కమిటీ కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

మాజీ ఎంపిటిసిని పరామర్శించిన మాజీ మున్సిపల్ చైర్మన్

నీలగిరి వార్త ఎల్లారెడ్డి:

కామారెడ్డి జిల్లా ఎల్లారెడ్డి మండలంలోని దాల్ మల్కా పల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ సీనియర్ నాయకులు మాజీ ఎంపీటీసీ పట్టేం రామచందర్ గారి మాతృమూర్తి ఇటీవల మృతి చెందారు. సోమవారం ఎల్లారెడ్డి మాజీ మున్సిపల్ చైర్మన్ కుడుముల సత్యనారాయణ పట్టేం రామచందర్ ఇంటికి వెళ్లి వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు.మాజీ మున్సిపల్ చైర్మన్ కుడుముల సత్యనారాయణ తో పాటు కాంగ్రెస్ నాయకులు,ఎల్లారెడ్డి మాజీ ఎంపీటీసీ షాకవత్ అలీ, గఫర్ తదితరులు ఉన్నారు.

భగలాముఖి మాత పీఠంలో ఘనంగా వినాయక నవరాత్రి ఉత్సవాలు

నీలగిరి వార్త ఎల్లారెడ్డి:

కామారెడ్డి జిల్లా ఎల్లారెడ్డి పట్టణంలోని ప్రముఖ జ్యోతిష్యులు, భగలాముఖి మాత పీఠ వ్యవస్థాపకులు, బగలాముఖి మాత ఉపా సకులు క్రాంతి పటేల్ ఆధ్వ ర్యంలో పీఠంలో నవరాత్రి ఉత్సవాలలో భాగంగా కొలువై ఉన్న చింతామణి గణపతి విశేష పూజలు అందుకుం టున్నడు. ఈ సందర్భంగా క్రాంతి పటేల్ మాట్లాడుతూ చింతామణి గణపతి స్వామి ఎంత శక్తివంతమైన గణనాథు డని భక్తులు వచ్చి దర్శించు కోవాలని తెలియజేయడం జరిగింది.